



నిత్యజీవిత సత్యాలకు నవరసభరితమైన రూపకల్పన
డి.వి.యస్.ప్రొడక్షన్స్ వారి
జీవితనౌక
ఈస్ట్‌మన్ కలర్
GOLI MALLAIAH
Agent:- Andhra Jyothi, Hindu,
CHIRALA - PERALA
దర్శకత్వం
కె.విశ్వనాథ్ B.Sc.,
నిర్మాత
డి.వి.యస్.రాజు



కొత్తగా మెరుగు పర్చబడిన డెట్ బిళ్ళ, బజార్లో దొరికే
డిటర్జెంట్ ఉతికే బిళ్ళల కంటే ఎంతో మేలైనది.
మరకిని వదిల్చే శక్తికీ, నురుగ నివ్వడంలోనూ సువాసనలు
చిందించడంలోనూ దీనికి మరేదీ సాటికా లేదు.

వాడి చూడండి! తేడా ఏమిటో మీరే తెలుసుకోండి!
నిజమే, సుప్రీమ్ డెట్ బిళ్ళే
[illegible] లుపు ఇస్తే

దివ్యమైన తెలుపు,
డెట్ యొక్క తెలుపు

lol-DM 7A/76 Tel

జూన్ 1977

సంపుటి: 15
సంచిక: 5

సచిత్ర మాసపత్రిక

సంస్థాపకులు:
కీ. శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్:
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

సహకార సంపాదకుడు: వేమూరి సత్యనారాయణ

విషయసూచిక

ముఖచిత్రం : "జీవన తీరాలు"లో జయసుధ.

జ్యోతి, 5, III క్రాస్ స్ట్రీట్, ట్రస్ట్‌పురం, మద్రాస్ 600 024
ఫోన్: 423123. సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో) రు. 42/-.



దాసరి నారాయణరావు
కన్యా-కుమారి

తొలిమాట

19 నవంబర్, 1977 నాటి రాత్రి వచ్చిన రాకాసి ఉప్పెన ఆంధ్రదేశానికి చేసిన హాని గురించి ఇంకా మేము చెప్పదలుచుకోలేదు. ఆ ఉప్పెన మిగిల్చిన కన్నీటి ఉప్పెన గురించి ఇంకా ఇంకా దిగులు చెందుతూ కూర్చోమని అసలే చెప్పలేము. నిజమే . ఆ కాళరాత్రి కొన్ని వేల కుటుంబాలను దెబ్బతీసి, వేల సంఖ్యలో జనులను పొట్టన పెట్టుకొని . ఏడ్చేందుకు కూడా ఓపికలేని వారుగా మిగిల్చిపోయింది కృష్ణా జిల్లా దివిసీమలో 'మిగిలిన' ప్రజలందరినీ. అయితే చీకట్లు కమ్మినప్పుడు, విషాదం ముంచు కొచ్చినప్పుడు మనిషి చీకట్లను తిట్టుకొంటూ, దైవాన్ని వేడుకొంటూనే కూర్చో కూడదు. సత్తువ తెచ్చుకోవాలి. లేచి నిలబడాలి. అందుకు అన్నివిధాలా మిగతా మానవాళి చేయూతనందించాలి.

ఈ నెల ముఖచిత్రం—జరిగిన దారుణానికి చిహ్నంగా, జరగవలసినదానికి సూచనగా ప్రత్యేకంగా ఎంపికచేసి ప్రచురించాము. ముఖచిత్రంలో అధికభాగం చీకటిని సూచించే నలుపు రంగు .. అది తుఫాను భీభత్సం మిగిల్చిన విషాద చిహ్నం . . అయితే అంత చీకటిని పారద్రోలేందుకు ఎవరికి సాధ్యమయినంత మేరకు వారు ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించగలిగితే . అంత చీకటీ నమసిపోదూ? నిస్తేజులై నిలిచిన తుఫాను బాధితుల కళ్ళలోకి తిరిగి వెలుగు రాదూ! . అందరూ 'నియాన్ లైట్లు' వెలిగించగలిగే వారు కాకపోవచ్చు . చిన్నది 'గోరంత దీపం' వెలిగించే ప్రయత్నం ప్రతీ వ్యక్తి చేయాలి . అలుముకొన్న విషాదపు చీకట్లను తరిమి తరిమికొట్టాలి.

జ్యోతి పాఠకులందరినీ . తమ శక్తి మేరకు ఈ తుఫాను బాధితుల సహాయ కార్యక్రమాలకు సాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

మా పరంగా — 'జ్యోతి' సంస్థ తరపున ముఖ్యమంత్రి సహాయనిధికి రు. 500/- పంపిస్తున్నాము.

జ్యోతి కార్యాలయంలోని ఉద్యోగులందరూ కలిసి రు 150/- పంపిస్తున్నారు.

*　　　*　　　*

కారణాంతరాలవల్ల కొన్ని శీర్షికలు యీ సంచికలో ప్రచురించలేకపోయాము. గమనించగలరు.

వె. రాఘవయ్య


KayGeeLene
FABRICS
FOR
LIVE LONG
STYLES!
LOOK LONG
FASHIONS!!
BANKIMCHANDRA & CO
BOMBAY-400 002
Bachi
SAMATA

ఉత్తరాలు

'ఉదయాగమం' నవల 'బాగుంది!' అంటే చాలనుకుంటాను. 'చాలాబాగుంది' 'మాస్టర్ పీస్', అని అనాలన్పించడం లేదు. కారణం—నవల ఆసాంతం చదివిన తర్వాత, ఇంతవరకూ నాకు తెలియని అపూర్వమైన జీవిత సత్యమేదో తెలిపిందన్న థ్రిల్, మరి యే రచయితా చెప్పని, లేదా చెప్పలేని అనుభవాన్ని, అనుభూతిని యీ నవల అందించలేక పోవటమే. చాలాచోట్ల ఈనవలలో, పైనపేర్కొన్న తరగతికి చెందిన రచయితలు తొంగి చూడడంతో—ఒక యువకుడు, క్రొత్త పంథా సృష్టించవలసిన (పాఠకుల డిమాండిది సుందరంగారూ!) ఓ క్రొత్తరచయిత, అంతక్రితం వరకూ వచ్చిన రచనలన్నిటినీ ఒకసారి రివైజ్ చేసి పారేసి, 'ఇదో కొత్తనవలోయ్' అంటూ మా 'మోహన' పారేస్తే—అదే 'మహాప్రసాదం'గా భావించలేక బాధపడ్తూ వ్రాస్తున్న వుత్తరం ఇది. బీనాదేవి, రాచకొండ . శైలిలోను. పిచ్చిదాని పురిటినొప్పుల్లో... వి. రాజారామమోహనరావు, పూజారిగారి పేదరికపు అప్యాయంలో డైరెక్టర్ విశ్వనాధ్—వీళ్ళంతా కన్పిస్తుంటే, ఈ యువ రచయితకొక చిన్నసలహాలాంటి సూచన నివ్వాలన్పించి చేస్తున్న ప్రయత్నమిది—అయ్యా సుందరంగారూ! .. సాహిత్య వంశానికి కేవలం 'వారసుడి'గానే కాక, ఓ క్రొత్త మార్గాన్ని, మీదైన స్వంతమార్గాన్ని అనుసరిస్తే—పాఠకులనుంచి ఆశీస్సులు, (యువకులు కనుక) ఆపైన అభినందనలు (ఇంకా 'అచ్చమైన అభిమానసంఘాలు') మీవి కాగలవ్! ...ఇక మీ ఇష్టం.

—వేలూరి ఉషశ్రీ,
సికింద్రాబాదు.

ఒక తుఫాను తాడితలేఖ.

(మొన్నటి తుఫాను పోస్టులోవచ్చే ఉత్తరాలనుకూడా తాకింది. మా కార్యాలయానికి వచ్చిన వాటిలో కొన్ని తడిసి అక్షరాలు మాసిపోయికూడా వచ్చాయి. ఒక ఉత్తరంలో తడిసి వివరం తెలియని అక్షరాలుపోగా మిగిలిన ఉత్తరాన్ని దిగువ ప్రచురిస్తున్నాము.)

జ్యోతి డిసె సం . లో . .రించిన
ధల . శ్రుస .. కధ మెరు పక్షు
. లు న్నాయి.

... .

వర్ణ . తాదు .క్కువై ... దయా ... ం
.వల అ... తం .. ఉం.... లలో పోటీ
...మతి ...దిన... ల .. సం . .ఆ.... క్తి
... రు చూ .. టాము.

ఉత్తరాలు

మే నెల జ్యోతిలో బీనాదేవిగారి రచన "ఆడదాన్ని ఉద్ధరించాలా! ఎలా? ఎందుకు" చాలా బాగుంది నేటి సంఘములో స్త్రీజాతికి జరిగే యదార్థ అన్యాయమును ఆమె చాలా చక్కగా వర్ణించారు వారు. ఇలాంటి రచనలు ఎక్కువగా కొనసాగించి సంఘ సంస్కరణకు తోడ్పడతారని ఆశిస్తూ వారికి నా అభినందనలు ఏప్రిల్ నెల జ్యోతిలో కె. రామలక్ష్మి వ్రాసిన విధముగా మీ మహిళా జ్యోతిని నేటి మహిళా లోకానికి మీ శీర్షిక వెలుగు ప్రతినిధి కానివ్వండి.

—వెన్నెల అప్పలనాయుడు,
వెన్నెలపాలెం.

ఈనెల జ్యోతిలో వేణుగోపాలరావు గారు తమ సీరియల్‌లో క్రికెట్‌ను గూర్చి రాసి మాలాంటి క్రికెట్ అభిమానులకు ఆనందాన్ని కలిగించారు. అయితే కొమ్మూరిగారు తమ క్రికెట్ జ్ఞానాన్ని లక్షలాది పాఠకులముందు ఉంచినప్పుడు తను రాస్తున్నది పూర్తిగా కరక్టు అని నిశ్చయించుకొని రాసి ఉండవలసింది. గవస్కార్ వేలికి దెబ్బతగిలినందువల్ల మొదటి 4 టెస్టులు ఆడలేకపోయాడు అని రాసారు. కాని బెంగుళూరు టెస్టులో ఆడాక వెస్టజోన్ రంజీలో ఆడుతున్నప్పుడు వేలికి దెబ్బతగిలి కలకత్తా, మద్రాస్, ఢిల్లీ టెస్టులో ఆడలేదు విశ్వనాథ్ 7, 8 పరుగులలో సెంచరీ చేయవలసిన అవకాశం పార్టనర్స్ లేకపోవడం వలన పోగొట్టుకున్నాడని రాశారు. కాని విశ్వనాథ్ 97 నాట్ అవుట్ అన్న విషయం వేణుగోపాలరావుగారు గమనించాలి ఇవితప్పితే పాఠకులను విశేషముగా ఆకర్షింపజేయు విధంగా రాస్తున్నందుకు వారికి నా అభినందనలు.

— కె. ఎన్. ఆచార్యులు, కటక్.

జ్యోతి మాస పత్రికలో 'మహిళా జ్యోతి'పై చక్కని అభిప్రాయం తెలిపిన రామలక్ష్మిగారిని అభినందిస్తూ నా ఈ చిన్న సలహానుకూడ అంగీకరిస్తారనే ఆశిస్తున్నాను. మహిళలని అన్నివిధాలా ప్రోత్సహిస్తూ అవకాశాలను కల్పిస్తున్నందు నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు

—గో ల రెడ్డి, న ట.

నవంబరు జ్యోతి సచిత్ర మాసపత్రిక లో మొదటి బహుమతి పొందిన నవల "ఉదయాగమం" చాలా బావుంది. రచయితకి అభినందనలు. కానీ సీతామహాలక్ష్మికి పెళ్ళయిన తరువాత శిశువు పుట్టినట్టు పెళ్ళయిన పది సంవత్సరాలకి భర్త పోయి తిరిగివచ్చిన సీతామహాలక్ష్మికి శివుడు 16 ఏళ్ళవాడుగా ఉండడము సమంజసముగాలేదు.

—కె. సాయి, రమాదేవి.
కాకినాడ

జ్యోతి మాసపత్రికనందు నెలనెలా వస్తున్న మూడు సీరియల్స్ ఎంతో బాగుంటున్నాయి. ఈనెల రెండువేలరూపాయలు ప్రథమ బహుమతి పొందిన తల్లావఝ్ఝుల సుందరం వ్రాసిన నవల 'ఉదయాగమం'లో పల్లెవాసుల కష్టాలను రచయిత కళ్ళకు కట్టినట్టు వ్రాసారు సత్యంబాబు వంటి భూస్వాములున్నంత కాలం పల్లెలు బాగుపడవు. అలాంటి భూస్వాములు నశించి తీరాలి ధనికొండ హనుమంత రావుగారి ప్రశ్నల శీర్షిక విజ్ఞాన దాయకంగా వుంది. జయదేవ్ జోక్స్ ఎంత గానో నవ్విస్తున్నాయి కథలలో స్వామి చిత్రానందగారి 'నామాచే నెగ్గింది', వసుంధరగారి 'వస్త్ర సన్యాసిని' బాగున్నాయి

—యమ్. సుధాకరగుప్త.
తిరుపతి.

జ్యోతి డిశంబరు సంచికలో మీరు ప్రచురించిన నవల "ఉదయాగమం" మాకుబాగా నచ్చింది. రచయితకు ధన్యవాదాలు. కాని వర్ణనలు అతిగా వున్నట్లు అనిపించింది. ఇలాంటి రచనలద్వారా నయినా ప్రజల్లో చైతన్యం రాగలిగితే ఈనాటి రచయితలు ధన్యులే!

—కె. ఎస్. రత్న. యు. ప్రభావతి.
హైదరాబాద్.

జ్యోతి నవలల పోటీలో మొదటి బహుమతి పొందిన నవల అదే ఆ ఉదయానికి ముందు జరిగింది ఏమిటో చెప్పిన నవల ఉదయాగమం చాల బాగుంది. మొదటి బహుమతి పొందడానికి అన్ని విధాల అర్హతలున్నాయి శైలి అందంగాను, అర్థం అయేదిగాను వుండటం బహుమతి పొందటానికి ఓముఖ్యకారణం.

కథకు ఎన్నుకున్న ప్లాటు గొప్పగా వుంది రచనా విధానంలో క్రొత్తపుంతలు తొక్కింది అయితే చదివే పాఠకుడు స్పీడుగా ముందుకుపోలేడు ఎందుకంటే వర్ణన మోతాదుకాసింత ఎక్కువ అవటం వలనయేమో (అలా అనొచ్చు!) అందు మూలంగా వర్ణించిన పరిసరాలను అర్థం చేసుకుంటూ ఊహా ప్రపంచం నుండి. బాహ్య ప్రపంచంలోకి వచ్చి ఆపై కథలో ఫాలో అవ్వాలిగదా మరి

అడుగడుగున ఎదురయ్యే మల్లెవాసనలను ఆస్వాదించకుండా ముందుకు పోలేం కదా! అయితే ఒక్కటి. ఈ నవలల పోటీల పుణ్యమా అని మరలా చాలా రోజుల తరువాత నవలానుబంధం ద్వారా ఓమంచి నవల చదువగలిగాం అనే తృప్తి మాత్రం మిగిలింది

—కొంగర ఉమామహేశ్వరరావు.
తెనాలి.

జ్యోతి కథల పోటీ

బహుమతులు :

ప్రథమ బహుమతి : రు. **1000/-**
ద్వితీయ బహుమతి: రు. **600/-**
తృతీయ బహుమతి : రు. **300/-**

ఇంకా ...ప్రశంసార్హమైన మరో ఆరు కథలకు ఒక్కొక్క దానికీ రూ. 100/- చొప్పున ప్రత్యేక బహుమతులు.

రచనలు పంపుటకు ఆఖరుతేదీ 1, మార్చి, 1978.

1. కథలు 16 పేజీలు మించకుండా (ముద్రణలో) ఉండాలి. (సుమారు పేజీకి 30 లైన్లతో 16 పేజీల పుల్‌స్కేపు పేజీలు మించకుండా) పేజీల సంఖ్యకు కనిష్ఠ పరిమితిలేదు
2 అనువాదాలు, అనుసరణలూ అంగీకరింపబడవు రచనలు తమ స్వంతమే నని హామీ పత్రాన్ని విధిగా జతచేయాలి హామీపత్రం కథాంతంలోగానీ, చివరి పేజికి వెనుకవైపునగాని రాసిపంపాలి
3. ముఖ్యగమనిక రచయితలు తమ చిరునామాను కథవున్న పేజీలలోగాని, ఆ పేజీల వెనుకగానీ కాకుండా, మరో కాగితంపై వ్రాసి జతచేయాలి
4 రచయితలు కలంపేరుతో రచనలు పంపినా తమ అసలు పేరును విధిగా తెలియచేయాలి
5 బహుమతుల ప్రకటన, మొదటి మూడు బహుమతులు పొందిన కథలూ జ్యోతి జూన్ 1978 సంచికలో ప్రచురించబడుతాయి
6 ప్రచురణార్హముగాని పక్షంలో కథలు తిప్పిపంపగోరువారు కథలతోపాటు తగినన్ని తపాలా బిళ్ళలంటించిన స్వంత చిరునామాగల కవరు జతచేసి పంపాలి
7. పోటీకి పంపే రచనలు పంపే కవర్లపై 'జ్యోతి కథల పోటీ'కి అని విధిగా రాయాలి
8 పోటీలో బహుమతి పొందని కథలలో ప్రచురణార్హమైనవాటిని ప్రచురించుకొనే హక్కు మాకుంటుంది
9 పోటీ విషయంగా జ్యోతి సంపాదకులదే తుది నిర్ణయంగా ఉంటుంది

—ఎడిటర్

భ క్తి భో గ ం

గబ్బిలాలూ, కొబ్బరి కాయలూ
గాలీ, వెలుతురు, విశాల ధరణీ
తానేచేస్తే ఇలాంటివన్నీ
గుళ్ళో ఖైదుకు దేవుడు మొగ్గడు
భక్తుడు అయితే గుళ్ళో కెళ్ళడు!

ఏదీ ఏనుగు, ఇదిగో దారపుపోగు!

'గ్రంథాలు చదవడం, అర్థాలు వెదకడం,
ఎందుకీ తతంగం?' అనుకుంది సుందరం
చదివి పారేస్తోంది నిత్యం సహస్రనామం
చస్తుందా తెరుచుకోక, చచ్చేక స్వర్గద్వారం!

అధర్మ దర్శనం

రెండోసారి పెళ్లాడాడని ఎల్డీసీ నమ్మాళ్వారు,
చేస్తున్న ఉద్యోగానికి ఎగనామం పెట్టించేశారు
సదరు సర్కారువారు పూజించే దేవుళ్ళకి మాత్రం
సాధారణంగా ఇద్దరేసి పెళ్లాలు, అదేగదా చిత్రం!


అరుపులూ చరుపులూ భక్తికి పట్టు పరుపులు!

పేరంటం సరదావే, బ్లౌజుపీసు మామూలో?
సినిమాకా? మహబాగే! టిక్కెట్లకి చే చమురో?
సంఘసేవ సెహభాషే! కాళ్ళపీకు, అపనిందో?
అందుకనే అంతమోజు అందరికీ భజనంటే!

మంగలుంటే అయనెందుకు?

'పూర్వాశ్రమంలో బుర్రలు గొరిగే బొగ్గులవీధి రాజమన్నారు
ప్రస్తుతం బలవాన్ నిత్య హాయీబాబా' అంటారు కొందరు.
దానికేంగాని పిల్లలులేక ఆశ్రమం చేరిన పున్నమ్మగారు
అయన అఖండ భజన మరిగి మరిరాను పొమ్మన్నారు!

శ్రీశ్రీ నిర్వహించు పదబంధ ప్రహేళిక



ఆధారాలు జనవరి '78

అడ్డం

1 మప్పితం, మర్యాద
4 దంపతుల కోరిక
7 దీనితో రోమన్ హిస్టరీ ప్రారంభం కాలేదు.
9 మందూ, ఇదీ!
11 ఋణం విప్పుకాదు, నీరు
12 ఈ ప్రాడ్యూసరుకి తల్లిలేదు
14 నేటివీడు రేపటిరేడు కావచ్చు.
15 విధి ఇదంటారు
16 తాళం లేని తాళం
17 మాసకానితిధి
19 పూజారి మాత్రం ఇవ్వడు
22 పిల్లికూన వెయ్యి రూపాయలు
23 సంఘటనలు
25 ఆహా
26 నిజం మొదలు నీలుగు

నిలువు

2 ఒకటైతే స్త్రీ, రెండైతే పృచ్ఛ!

3 నామాట, అదే అందరినోటా

4 పలాయన వాదుల వినాదం

5 అదుక్కోవడం అభినయించడానికా

6 "కన్యాశుల్కం"లో ఒక ఇంటిపేరు

8 సెలవియ్యండి, ఇలాంటి మాటలు

10 నామవాచకం పదిలో రెండు

11 ఇందులో విభక్తి లోపంలేదు

13 అష్టపది (ఛందస్సుకాదు)

16 భీముడు, ఆంజనేయుడు

18 మంత్రీ! లయంతో నీ ఆఫీసు

20 గోరువంక

21 దొరకడానికి పోతేకద? అక్కడే ఉంది స్వర్గం

23 ఇలాగా అల్లడం జడ

24 వెలితి 11 నిలువులో ఉంది.

డిసెంబరు పదబంధ ప్రహేళికకు సమాధానం:—

అడ్డం 1 జనత, 4 ఆకలి, 7 నలజారమ్మ, 9 నస, 11 మాపు, 12 సమరం, 14 శర్కర, 15 రారారా, 16 ఏమండోయ్, 17 చేయును, 19 గాత్రి, 22 డుడు, 23 కవితాసతి, 25 గరిడీ, 26 ఉలాయం,

నిలువు 2 నన, 3 తలలు, 4 ఆరభి, 5 కమ్మ, 6 పనస 8 త్రిపుర; 10 సమయమంత్రి, 11 మార్కండేయుడు, 13 ఐరాస, 16 ఏగాణి, 18 నుడువు, 20 దేవిడీ, 21 అసలు, 23 కరి, 24 తిలా,

---

నిబంధనలు గమనించండి!


పదబంధ ప్రహేళిక కొట్టివేతలు, దిద్దుబాట్లూ లేకుండా పూర్తిచేసి జనవరి 1 తేదీలోపు మాకు చేరునట్లు పంపండి తెల్లకాగితం మీద గళ్ళుగీసి పూర్తిచేసి పంపిన ఎంట్రీలు చెల్లవు. ఎంట్రీలు పంపువారు వారి పూర్తి చిరునామా ఎంట్రీపైనే రాసి పంపాలి ఆల్ కరెక్ట్ ఎంట్రీకి రు 50/- బహుమతి. ఒకటికి మించి ఆల్ కరెక్ట్ ఎంట్రీ వొచ్చినప్పుడు బహుమతి సొమ్ము విజేతలకు సమానంగా పంచబడుతుంది ఆల్ కరెక్ట్ ఎంట్రీ ఒకటీ రాకపోతే బహుమతి సొమ్ము పైనెల బహుమతి సొమ్ముకు కలిపి అందజేయబడుతుంది.

డిసెంబరు పదబంధ ప్రహేళిక విజేతలు

టి. ఉమాదేవి, హైదరాబాదు, టి ఎస్. జగన్మోహన్, హైదరాబాదు, బి బి. ఆర్ కృష్ణమూర్తి, శ్రీకాకుళం, అంగర వెంకటసుబ్రహ్మణ్యం, విశాఖపట్నం, ఆర్ లలిత, హైదరాబాదు, టి. తాతారావు, హైదరాబాదు, అంగర వెంకట గిరిజాకుమార్, శ్రీకాకుళం, కె వెంకటరావు, విశాఖపట్టణం, ఎ. హనుమంతరావు, హైదరాబాద్, టి. లక్ష్మీదేవి, హైదరాబాదు. (ఈ పదిమందికీ జాక్‌పాట్ బహుమతి మొత్తం పంచి ఒక్కొక్కరికీ రు 15/- పంపిస్తున్నాము)

[గమనిక 26 అడ్డానికి ఉలాయం, ఉలాపం రెండు పదాలూ, 16 అడ్డం ఏమండోయ్, ఏమండీ రెండుపదాలూ సరైన సమాధానాలుగానే పరిగణించబడ్డాయి].

సీరియల్



భూమి గుండ్రంగా వుంది

బీనాదేవి సీరియల్

జరిగిన కథ

జగన్నాథం జానకి ముచ్చటగా సంసారం చేసుకుంటున్న దంపతులు. జగన్నాథం పిల్లల సంగతి పట్టించుకోనందుకు భార్య నొచ్చుకుంటే, ఈయన నచ్చ జెప్పే ముచ్చట్లే ఎక్కువ వారిమధ్య. పొరుగింటి భ్రమరాంబమాటం మధ్యలో జగన్నాధానికి ఊళ్ళో ఇల్లుందని చెప్పేసరికి జానక్కి మరీ కోప మెచ్చింది భర్తమీద ఊళ్ళో ఇంటి విషయం లాభసాటిగా పరిష్కరించేందుకు బలవంతానే అయినా భర్తను వప్పించి బయల్దేరతీసింది జానకి. బయల్దేరి బస్సుప్రయాణపు 'సుఖా'న్నను భవించి, బ్రతికే వున్నామన్న నమ్మకంతోనే మొత్తానికి ఊరికి చేరుకొన్నారు దంపతులు. అక్కడి మిత్రుడు డా॥ రాజేశ్వరరావు, 'చిన్నప్పుడు స్కూలు దగ్గర బజ్జీ లమ్ముకొనే సుబ్బులు వెధవ, పాకహోటల్ పెట్టేసి, పక్కవీధి మిలియనీర్ ముండని పట్టేసి ఐ. పి. నుంచీ వి. ఐ. పి ఎలా అయ్యాడో' వివరించాడు. జగన్నాధం ఇంట్లోవుండి 'ఇల్లు, కాపాడుతున్న ప్రకాశరావు, జగన్నాధం రాకవిని మరో ఊరు చెక్కేశాడు 'అతనెళ్ళాక నాక్కబురు పెట్ట మని' పెళ్ళాంతో చెప్పి, 'అతను లేడుగా ఏం చేస్తాం' అన్న జగన్నాధాన్ని కోప్పడి అతని ఇంటివైపు బయల్దేర తీశాడు రాజేశ్వరరావు. గోడలపై మొక్కలు మొలిచీ, కిటికీలూ, దర్వాజాలూ చెదలు తినీ జీర్ణమైవున్న ఇంటిని చూపి కృంగిపోయారు దంపతులు.

10

మధ్యాహ్నం పన్నెండు దాటి పావుగంటైంది.

పెరట్లోవున్న గోలెంలో నీళ్ళలో ఓ కాకి సాన్నం చేస్తోంది. మధ్యమధ్య గట్టుమీదకొచ్చి ఒళ్ళంతా తడిసిందో లేదోనని చూసుకొని మళ్ళీ నీళ్ళలోకి దిగుతోంది.

కరివేపాకు మొక్క పాళెంలో వున్న నీళ్ళు తాగుతోంది ఎండకి తడారిపోయిన పిచ్చిక. అదే నీళ్ళలో తన అందం చూసుకొని తనే మురిసిపోతోంది ఒక వయసు పిచ్చిక.

"ఏ చావువార్త వింటామో సుమీ" అన్నాడు జగన్నాధం జనాంతికంగా. అప్పటికతను పావుగంట నుంచి ఆ కాకి స్నానం చూస్తున్నాడు డ్రాయింగు రూము కిటికీలోంచి.

"డోన్ట్ బి సిల్లీ" అన్నాడు రాజేశ్వర్రావు.

ఏదో పుస్తకం తిరగేస్తున్న జానకి ఓ సారి తలెత్తి జగన్నాధంకేసి చూసి మళ్ళీ పేజీలు తిరగేస్తోంది.

చూపులకి బెదిరే ఘటంకాడు జగన్నాధం.

"కాకులు స్నానంచెయ్యడం కంటపడితే ఏదో చావువార్త వింటాం అంటారు. చచ్చేక కాకులకే పిండం పెడతారు. మరంచేత కాకులకీ, మన చావుకీ ఏదో కనెక్షన్ వుండాలి. మొత్తానికి రిసెర్చి చెయ్యాల్సిన టాపిక్" అన్నాడు జగన్నాధవే మళ్ళీ.

"డోన్ట్ బి యిడియాటిక్" అన్నాడు రాజేశ్వర్రావు.

ఇంక యీ కాకుల టాపిక్ ఆపకపోతే ఆ రిసెర్చి యిప్పుడే చేస్తానంటాడో ఏవిఁటో అనుకుంది జానకి.

"ముందా అరణ్యం బాగుచేయిస్తే కానీ లాభంలేదు. రేపోనలుగురు కులీలని పిలిపించండి. ఆ తోవనే కాస్త నమ్మకమైన మేస్త్రీని ఎవరైనా రమ్మనండి. సిమెంటు వగైరాలెంత కావాలో కనుక్కొని ఎల్లుండైనా పని ప్రారంభించాలి" రాజేశ్వర్రావుతో అంది చేతిలో పుస్తకం పక్కనపెట్టి.

"నువ్వు అసలు ఇల్లు బాగుచేయించడానికొచ్చేవా? పెరడు సాగుచేయించడానికొచ్చేవా?" చికాకు పడ్డాడు జగన్నాధం.

"నా పేషెంట్లలో కొందరు కూలాళ్ళు ఉండాలి. సాయంత్రం కబురుచేస్తాను. యిఫ్ యు డోన్ట్ మైండ్ నాకు మరోసారి జ్ఞాపకం చెయ్యండి." అని జానక్కి సమాధానం చెప్పి, "ఎందుకురా అలా విసుక్కుంటావు, శుభ్రంగా కాకుల్ని చూస్తూ కూర్చోక ...అవునుగాని నువ్వు యిల్లు అమ్ముతానన్నావా?" జగన్నాధాన్ని ప్రశ్నించేడు రాజేశ్వర్రావు.


"ఇల్లెందుకు అమ్ముతాను?" జగన్నాధం ఆశ్చర్యం.

"ఒకవేళ అన్నా ఆశ్చర్యపోనక్కర్లేదులెండి" అంది జగన్నాధం కామన్ సెన్స్‌మీద ఏ మాత్రం సదభిప్రాయంలేని జానకి.

"కధలోయ్ కధలు. నువ్వు ఊళ్ళో పాదం మోపి పదిగంటలైందో లేదో అప్పుడే నీ రాక గురించి కధలు పుట్టేస్తున్నాయి. ఎంతైనా మనూరి వాళ్ళకి కవిత్వం పాలు కాస్త జాస్తే. శ్రీనాధుడు, పోతన, మనూరివాళ్ళే, పక్కవూరివాళ్ళే అయుంటారు. రేపు నువ్వు డిస్‌మిస్ అయిపోయేవని పుకారు పుట్టినా ఆశ్చర్యపోకు."

పలు రంగాలలో ఆంధ్రప్రముఖులు

ఆధునాతన పారిశ్రామిక జీవనమూ, అతి ప్రాచీనమైన సాంప్రదాయ జీవనమూ సంగమించి విలిచాయి, శ్రీ బి.వి.ఎస్.ఎస్. మణిలో. 1927 లో జన్మించిన శ్రీమణి తూర్పుగోదావరి జిల్లాలోని గంగలకుర్రుకి చెందినవారు. శ్రీ మణి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లమాతోపాటు, డిప్లమా ఇన్ కామర్స్ కూడాపొందారు. చేసుకొంది. 'అధునాతన అనుసరించవలసిన ఆవశ్యకతతో పాటు, అందుకోసంసంప్రదాయాన్ని వదులుకో నవసరం లేద'ని నమ్మే శ్రీమణి ఆ నమ్మకానికి నిర్వచనంగా తన జీవితాన్నే చూపించగలరు. ఇండియన్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కంపెనీ (ప్రయివేట్) లిమిటెడ్‌కి మేనేజింగ్ డైరెక్టర్‌గా టీహైవ్ ఫౌండ్రీ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్, కొత్తా స్టీల్ ప్రోడక్ట్స్ వంటి పెద్ద సంస్థల నిర్వహణ చేస్తున్నారు



శ్రీమణి. అంత పారిశ్రామిక వేత్తా నుదుట కుంకుమబొట్టూ, పైకి కనిపించేలా లేకపోయినా ఆచారంగా వస్తున్న పిలక కూడా వుంచుకొన్న శ్రీమణి తాను నమ్మిన హిందూధర్మాన్ని ఆచరిస్తూ, అలా అని కర్మసిద్ధాంతం నీడన ఏమీ చేయని సోమరిగా నిలబడక ఇప్పటి పరిస్థితుల కనుగుణంగా పారిశ్రామిక రంగంలో కృషి సలుపుతున్నారు. శ్రీమణి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న కంపెనీలు దాదాపు వెయ్యి కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నాయి. యువకులను నైతిక పరంగా మంచివైపు నడిపించేందుకూ, వారి వ్యక్తిత్వానికి చక్కని రూపు కల్పించేందుకూ విద్యాలయాలలో 'నీతిశాస్త్ర బోధన' జరపాలని ఉద్దేశ్యపడతారీయన. ఎంతోమందికి సహాయసహకారాల నందజేసే "స్వధర్మ స్వరాజ్య సంఘ" ట్రస్ట్ శ్రీమణి నిర్వహణలో నడుస్తోంది. ఈయన మాతామహుడు శ్రీకొత్తా సూర్యనారాయణ రావు తన ఆస్థిలో 70% ఇచ్చి స్థాపించిన ఈసంస్థకు శ్రీమణినిర్వహి స్తున్నవ్యాపార సంస్థలోని లాభాలలో కొంత భాగం అందించబడుతోంది. యువకులకుసందేశం ఏమిటన్నప్పుడు "సందేశంకాదు....వారిని విజ్ఞానవంతుల్ని చేయాలి....కేవలం చదవడం, రాయడం, డిగ్రీలు సంపాదించుకోవడమే కాకుండా—విజ్ఞాన సముపార్జన అన్నది నిరంతరం జీవితాంతం జరగవలసిన కార్యమని వారికి నచ్చచెప్పాలి" అన్నారాయన.

—పి. సరళాసూర్యారావు

"సంగతి చెప్పకుండా ఉపోద్ఘాతంతో చంపుతున్నావేఁటిఁ?" జగన్నాథానికి చికాగ్గావుంది ఇంతవరకు స్నానం చేస్తున్న కాకి సర్రున ఎగిరిపోయింది. మడిగా పిండం తినడానికేమో!

"ఏంలేదు. ఇందాక ఒకతను—పేరెందుకులే—మనిద్దరం ఫ్రెండ్సువిఁకాబట్టి ఇల్లు కొంచెం చవగ్గా బేరం కుదర్చమన్నాడు. ఒరే జగన్! ఒక్క సంగతి జ్ఞాపకం వుంచుకో. నీ జీవితంలో యింక యిల్లుమాట దేవుఁడెరుగు పందిరికూడా కట్టలేవు. అద్దె వచ్చినా మానినా దాని ఖరీదు దానికుంటుంది. మరంచేత ఆ ఆలోచనే రానివ్వకు" హితబోధ చేసేడు రాజేశ్వర్రావు.

"నేనామాటే అన్లేదు మొర్రో అంటే ఈ గొడవంతా ఏఁవిఁటి?"

"అసలింతకీ యింట్లో వాళ్ళేవంటున్నారు?"

జగన్నాధం జానకివేపో కోరచూపు విసిరి ఊరుకున్నాడు.

"ఆ సంగతి అడక్కండి బాబూ. గుండె గోదావరై పోతుంది" జవాబు జానకి చెప్పింది.

"ఏం? ఖాళీ చెయ్యనన్నారా?"

"అలాగన్నా బావుఁణ్ను. నెత్తిన చెంగేసుకొని పోదుం."

"నువ్వు చెప్పి చావకూడదురా? అలా కప్పని మింగిన పావుఁలా కూర్చోక పోతే-" నన్ను ముట్టుకోకు నా మాలకాకి అన్న జగన్నాధం వరస రాజేశ్వర్రావుకేం నచ్చలేదు. అంచేత గట్టిగానే విసుక్కున్నాడు.

"కప్పని మింగిన పాము పడుక్కోదా?"

"మొగ్గలేస్తుంది. దానిష్టం. అసలు సంగతి చెప్పి ఏడు. అసలే నేను కోపం వస్తే మనిషిని కాను."

"కోపం రానప్పుడు మనిషివేనా?"

"కాను. కుక్కని నక్కని. నీ పిండాకూడుని. మీరైనా చెప్పండి జానకిగారూ. వీడికంతా జోక్‌గా వుంది "

"అసలు జీవితమే ఓ పేద్ద జోక్‌రా బ్రదర్."

"అయితే ఓ వెర్రి వేదాంతపు నవ్వు నవ్వేసి నోట్లో వేలు పెట్టుకుని బజ్జో నువ్వు చెప్పవు ఆవిడ్ని చెప్పనివ్వవు "

ఇంక రాజేశ్వర్రావు ఓర్పుని పరీక్షించడం అపకపోతే లాభం లేదని గ్రహించిన జానకి తనే కలుగచేసుకుంది

"నేను చెప్తానుండండి. పొద్దున మేము యిల్లు చూడ్డానికి వెళ్ళేవాఁ

ఆమెని పూర్తిచేయనివ్వలేదు జగన్నాధం.

"ఆ వాక్యం అంతా అనవసరమే. మనం ఎక్కడికి వెళ్ళేమో వాడికి తెలుసు ఎకానమీ ఆఫ్ వర్డ్స్ నేర్చుకోవే అమ్మీ అని ఎన్నిసార్లు చెప్పినా వినవుకదా. ఆడవాళ్లు అన్నీ దూబరాలే" అతనికి లెక్చర్ మూడ్ వచ్చేసింది.

"ఆఁ యింక మనం ఎకానమీ చెయ్యాల్సింది మాటల దగ్గరేమరి. నువ్వు నోరు మూసుకుంటే ఆవిడ చెప్తారు "

"దాని మొహం చెపుతుంది. ఏద్దైనా చెప్పాలంటే కొంత కవి హృదయం ఉండాలి మేము వెళ్ళేవాఁ అప్పుడేమైందే అమ్మడూ?"

"అబ్బా. ఏం బాధపెడుతున్నావురా నాయనా! చిత్రవధ అన్నమాట పుస్తకాలలో చదివేను కాని యిప్పుడే అనుభవిస్తున్నాను. నువ్వేం చెప్పొద్దు కాని పోయి రెస్టు తీసుకో " అంటూ లేస్తున్న రాజేశ్వర్రావుని చెయ్యిపట్టుకొని కూర్చోబెట్టాడు జగన్నాధం.

"ఇంత ఓర్పులేనివాడివి నువ్వేం డాక్టరువిరా వైద్యుడికీ, వేశ్యకీ సహనం ఉండాలి. లేకపోతే జెల్లతినేస్తారు. నాకు స్టార్టింగ్ ట్రబులేకాని, అందుకున్నానంటే చూడుమరి విశాఖపట్నం చచ్చుడి దాని తిట్లలాగ, అనకాపల్లి గవఁరదాని బూతుల్లాగా ఝామ్మని వెళిపోతాను అప్పుడేవైందో చెప్పమంటే అలా చెడుపుపెడుతున్నదానిలా చూస్తావేఁవిఁటి? "

జరిగినదంతా చెప్పింది జానకి మధ్యమధ్య జగన్నాధం వ్యాఖ్యానాలతో.

అంతావిన్న రాజేశ్వర్రావుకి జగన్నాధాన్ని తన్నాలనిపించింది. కనీసం నోరారా తిడితేనైనా కొంతకోపం దిగొచ్చు. "అదిరా జగన్నాధా! ఇందాక నువ్వుప్రపంచవేఁ పెద్ద జోక్ అన్నావుచూడు. అదికాదు ఇదీపెద్ద జోక్. నీ ఇంటిని సంవత్సరాలతరబడి అర్ధరూపాయి అద్దెకట్టకుండా అనుభవించడవేఁ కాకుండా, కొంతవాటా అద్దెకిచ్చుకుని ఆ అద్దెకూడా అనుభవిస్తున్నాడే ప్రకాశరావో, పరాభిరావో, ఎవడో. అదీ జోకుల్లో కల్లా కింగ్‌జోకు. ఎండ్ యువార్ ఏ బిగ్‌ఫూల్. ఛీ! ఛీ!! "

"బావుంది. ఏదో కష్టాల్లో వున్నాడు. పిల్లల్తోవున్నాడు, పైగా ఫ్రెండు అనుకున్నాను కాని యిలా ఔతుందని కలగన్నానా ఏఁవిటి? ఏదో ముందుకు రావలసిన వాడు కాస్త ఉపకారం చేద్దావఁనుకున్నాను గాని "

"ముందుకే వచ్చేడోయ్. కాని నువ్వు ఏమయ్యేవూఁ అని పోనీ ఇదే సంగతని ఎప్పుడయినా రావడంగాని, ఎవరికయినా రాయడంగాని చేశావా? ఇంకోరెండేళ్ళ ఆగలేక పోయావా. అప్పుడు ఇల్లువాడిదై పోతుంది. ఏం మనిషివిరా?"

"అక్కడికీ నేను తరచు చెప్తూనే వున్నాను? వింటేనా? స్నేహితుడు, మొహమాటం అంటాను " జానకిక్కి విసుగొస్తోంది.

జగన్నాధం రాజేశ్వరరావు ఎన్ని అన్నా సహిస్తాడు గాని, జానకి దెప్పులేమాత్రం భరించలేడు.

"చూడమ్మా జానకీదేవీ. నీసంగతి తెలీదుగాని నేను మాత్రం మీ ఇద్దరిచేతా చీవాట్లు తినడానికి రాలేదు. నా శలవింక మూడ్రోజులు మాత్రమేవుంది. నాలుగోనాడు "జాయ్ బంగ్లా" అంటూ జెండాఎత్తేస్తాను. నువ్వు రిపేర్లే చేయించుకుంటావో,

రాజ్‌భవన్‌లే కట్టించుకుంటావో నీ. యిష్టం" అని ఫైనల్‌గా చెప్పేసి ధన్‌మని పక్క గదిలోకి వెళిపోయేడు జగన్నాథం.

11

మర్నాడు పొద్దున్నే కూలీలు, తాపీమేస్త్రి వచ్చారు. మేస్త్రీ ఇల్లు సర్వేచెయ్యడానికి వెళ్ళాడు. కూలీలు పెరడు చూశేరు. చూసి వాళ్ళలోవాళ్ళు ఓ పావుగంట మాట్లాడుకున్నారు. మాటలయిపోయేక అందులో ఒకడు—వాళ్ళ లీడరు—జానకి దగ్గరగావచ్చి చేతులు నులుపుకుంటూ నిల్చున్నాడు. ఏఁవిటన్నట్టు చూసింది జానకి.

"నానోమాట సెప్తాగాని ఏఁవనుకోకండి. ఇదేటండి? పెరడా? అడివా? యీ ఇంట్లో ఎవరుంటున్నారో గానీండి ఆళ్ళు మడుసులు కాదండి. శ! శ్శ!! ఎకరాన్నర పెరడుయిలాగే నేటండి వుంచుతారు? సక్కగా మొక్కా, మోడూ ఏసుకుంటే ఊరంతా కూరగాయలు ఊరికే తినొచ్చు.

ఆరికంటె అద్దెకున్నోళ్ళు. తవఁరు ఇల్లుగలోరు. ఏడాదికో పాలైనా వచ్చి ఇల్లేటి? వాకిలేటి? అనుకోకపోతే ఎలాగండి? తఁవరు పెద్దోరు మాఁవుఁ సెప్పడ మేఁటండి గాని మాలాంటోళ్ళంగూడా సెట్టుకిందుంటే అదే సుబ్బరం సేసుకుంటాం గాని యింత శండాలంగా వుంచుకోం " అని ముందు జానకిని చల్లచల్లగా చీవాట్లు



క్రొత్త
for sparkling white and brilliant colour washes
Point
DETERGENT WASHING CAKE
Net Weight 135 gms.
Point

పెట్టి, తరవాత అసలు విషయానికొచ్చేడు "మావేఁదో ఏపూట కూలి ఆపూట సేసు కొని బతికేవాళ్ళం మరింక యిదిసూస్తే ఒక్కోసెట్టు అడవినాగ పెరిగిపోనాది. ఒక్కోముల్లు గునపం నాగుంది. అయేటి యినపముళ్ళండి యింక యీపనిసేస్తే మరింక మాఁవు మూడునెల్లు మంచం ఎక్క్యాల్సిందే. మావల్ల కాదండి. అసలు ఎంత డబ్బిచ్చినా యీపని ఎవ్వరూ సెయ్యనేరండి. నా మాటిని ఎగ్రికల్చరోళ్ళనడిగి యంతరం తెప్పించండి. అది సాపుగా సెక్కాస్తాది. మరింక మాకు సెలవిప్పించండి" అని ఫైనల్‌గా చెప్పేసి మిగతా కూలీలను తీసుకొని వెళ్ళిపోయేరు.

వెళ్ళిపోతున్న వాళ్ళని అగమరందావఁనికూడా తట్టలేదు జానక్కి. లాంగ్ షాట్‌లో వెళిపోతున్న కూలీలవేపూ, క్లోజప్‌లా కనిపిస్తున్న దండకారణ్యంవేపూ—వెళిపోతున్న హనుమంతుడివేపు సీత చూసినట్టు దీనంగాచూస్తూ ఒకచెట్టు కానుకొని నిల్చుంది.

జగన్నాథాన్ని వీధిలోనే ఎవరో పలకరించి మాట్లాడుతున్నారు. ఆ పలకరించి నతను జగన్నాథానికి పాతపేషెంటూ, హైస్కూలు మేటూనట.

"ఏఁవిఁటోయ్ జగన్నాథం ఊర్లోకి వచ్చి రెండ్రోజులయినా కనిపించేవేకావేం? (నువ్వే ఎందుకు కనిపించ కూడదూ అని అడక్కపోయూరా? జానకి స్వగతం) . ఇల్లురిపేరు చేస్తావని విన్నాను. యిఫ్ యు వాంట్ మై ఎడ్వయిస్ (నీ బోడి సలహా ఎవడిక్కావాలి? జానకి చికాకు) యీ రిపేర్లున్నాయే, ఇవి శుద్ధవేస్ట్ ఆనుకో. శుభ్రంగా పడగొట్టించేసి ఓ యాభై వేలో, లక్షో పెట్టి న్యూమోడల్లో ఒక బ్రహ్మాండమైన బిల్డింగ్ కట్టుకో. గృహప్రవేశం కూతురుపెళ్ళి కలిపి చెయ్యొచ్చు (పునాదులు మాత్రం ఎందుకూ! అవికూడా .పీకించేసి కొత్తవి తవ్వితే సరి! జానకి సజెషన్)

ఇలాంటివన్నీ నిదానంగా కావాలి. ఎప్పుడైనా లాంగ్ లీవుపెట్టరా. లేకపోతే మేవంతాలేవాఁ ఏఁవిఁటీ? ప్లాను, డబ్బు యిలా పారే. క్షణాల్లో లేపేస్తాం " అని జగన్నాథం ఎప్రూవల్‌కోసం అన్నట్లు ఆగేడతను.

జగన్నాథం ఔనన్లేదు, కాదన్లేదు.

"ఊఁ" కొట్టున్నాడు కాబట్టి వింటున్నాడనే అనుకోవాలి. జగన్నాథం జవాబు చెప్పకపోయీసరికి తిరిగి అతనే ప్రారంభించేడు.

"ఔనుగాని. ఏఁవిఁటి. పాపం మీ ఇంట్లో వాళ్ళని సడన్‌గా ఖాళీ చెయ్యమన్నావుట. వాళ్లు పాపం నా దగ్గర "ఊహూఁ" ఒకటే గోల. "రెండు నెలలు ముందు నోటీసైనా యిచ్చేరుకారు. యిలా నిల్చున్నపాళాన పొమ్మంటే ఎక్కడికి పోతాం" అంటూ. "జగన్నాధం ఏం అసందర్భపు మనిషి కాడు. మంచియిల్లు దొరికే వరకు వుండండి" అని నేను ఓదార్చి పంపించేను అన్నట్లు మీ ఆవిడ కూడా వచ్చిందిట. వెళిపోయేలోపల మా ఇంట్లో భోంచేసి మరీ వెళ్ళండి. మళ్ళీ కలుస్తానూ" అంటూ వెళిపోయేడతను.

37

ఆఫీసులో అడుగిడుతూనే సత్యమూర్తి నివ్వెరపోయాడు.

"ఏమిటిది? ఆఫీసంతా నా ఫైళ్ళన్నీ ఇలా కెలికివేసి వున్నాయేమిటి?"

ఎవరికివారే నివ్వెరపోతూ చూచారు స్టాఫ్ అందరూ.

అంతా సరిజూడడం అయ్యేసరికి కొన్ని ముఖ్యమైన ఫైల్సు లేకపోవడం గమనించారు.

అవి చాలా ముఖ్యమైనవి

శివరావు విదేశీ ఎగుమతుల వ్యాపారానికి ఆయువుపట్టులైన కాగితాలు!

ఎవరిపనై వుంటుంది?

పోలీస్ రిపోర్టు యివ్వాలా వద్దా?

"యివ్వాలి" అంటున్నారు స్టాఫ్ అందరూ ముక్తకంఠంతో.

సత్యమూర్తి నిదానంగా ఆలోచించాడు.

ముందు వాచ్‌మన్‌ను పిలిచాడు.

"నిన్న సరిగా డ్యూటీ చేశావా, నిదురపోయావా?" తీక్షణంగా అడిగాడు

"బాబ్బాబు, నిదురపోలేదుసార్"

"మరి? ఎవరు వచ్చారు రాత్రి యిక్కడికి? నీకు తెలియకుండా ఎలా జరిగింది?"

వాడు ఏదో చెప్పబోయి, తటపటాయించుతూ అందరి ముఖాలూ యిబ్బందిగా చూడసాగాడు.

"మీరంతా వెళ్ళి మీ పనులు చూచుకోండి." అందర్నీ పంపేశాడు సత్యమూర్తి.

"ఇప్పుడు చెప్పు" ఆజ్ఞాపించాడు వాచ్‌మన్‌ను.

"రాత్రి పది గంటలకు అమ్మగారు వచ్చారు." గుండెలు చేత్తోపట్టుకుని యించు మించు ఏడుస్తూ చెప్పాడు.

"ఏ అమ్మగారు? త్వరగా చెప్పు?" సత్యమూర్తి కంఠంలో ఆత్రత దూకుతూన్నది.

"బాబుగారూ," భోరుమంటూ వాడు సత్యమూర్తి కాళ్ళమీద పడిపోయాడు. "నేను నౌకరోడిని బాబూ, అడకత్తెరలో పోకనైపోయాను బాబూ" అంటూ కన్నీటితో యజమాని పాదాలు కడగసాగాడు.

"నీ కేం భయంలేదు. నిన్నేంచేయను. నిజం చెప్పేసేయి. ఏం జరిగింది?"

"బాబుగారూ, రాత్రి పదకొండు గంటలకు ఉమ అమ్మగారు—మీ అంతేవున్న మరో బాబుగారితో కలిసివచ్చారు. అమ్మగారే కదా అని నేనేమీ అభ్యంతర పెట్టలేదు. ఏవో కాగితాలు అర్జంటుగా చూడాలన్నారు."

అతని మాటలకి జగన్నాథానికి కోపం రాలేదు. ఆశ్చర్యంకూడా వెయ్యలేదు. అసహ్యం వేసింది.

"దరిద్రులు! ఎ సెట్ అఫ్ స్కాంప్స్. ఇల్లంతా వల్లకాడు చేసి, నా యిల్లు నాకివ్వండి మొర్రో అంటే రెండు నెలలు నోటీసు కావాలా? "లా" మాట్లాడుతున్నారోయ్. అద్దె కట్టేవాడికి నోటీసులు, ఫర్మానాలు కాని యిలాంటి అప్రాచ్యపు వెధవలని పిలకపట్టుకొని యీడ్చేడవే, పదేళ్ళ క్రితవే నోటీసు యిచ్చేం అనుకుంటే సరి! పైగా నన్నో పినీమా విలన్ని చూసినట్టు చూడ్డం. నా ఇల్లు నా మొహాన కొట్టమని ఒక్కడూ అడగడే "

ఈలోగా తాపీ మేస్త్రీని వెంటబెట్టుకొస్తున్న జానకిని చూస్తే అతనికింకా ఒళ్లు మండిపోయింది. నిక్షేపంలా యింట్లోవున్నవాడ్ని యీవిడేకదూ ఇళ్ళూ, అద్దెలూ, రిపేర్లూ అంటూ యిలా రోడ్డుమీద కీడ్చింది. ఆడదాని సలహా విని బాగుపడ్డవాడెవడూ?

"ఏం నాబంనేదండి " అంటున్నాడా మేస్త్రీ జానకితో. ఏఁవిఁటి లాభం లేదో చూపిస్తానన్నట్టు తన వెనకే రమ్మని సంజ్ఞ చేశేడు వాళ్ళకి. ముందు మేస్త్రీ, అతని వెనక ఆఫీసరు వెనకు గుమస్తాల్లాగ జానకి, జగన్నాధం నడుస్తున్నారు. ఆ మేస్త్రీ వెళ్తూ వెళ్తూ రక్కున ఆగిపోయేడు. పామో, పులో ఉంటుందనుకున్నారు. కాని కాదు.

ఆగినవాడొక్కసారి భావగర్భితంగా యిలు చూడమన్నట్లు నవ్వి, చేతిలోవున్న తాపీతో గోడమీద రక్ రక్ మని కొట్టేడు. వెంటనే బుట్టెడు బుగ్గి రాలింది. మళ్ళీ నడకసాగించేడు. అతని వెనకే వాళ్ళు అతివినయంగా నడుస్తున్నారు. ఆ ఇంటి భవిష్యత్తు వాడిచేతిలోవుంది. మళ్ళీ ఆగేడు. ఇంకోచోట మళ్ళీ టక్ టక్ మనిపించేడు, ఈ సారి బండెడు బుగ్గిరాలింది.

"కప్ప ఎక్కడుందో పాముకి తెలిసిపోయినట్లు, యీ ఇంటి వీక్ స్పాట్స్ ఎలా పసికట్టేస్తున్నాడో చూడు వెధవ" అని ఇంగ్లీషులో అనబోయి "వెధవ" అన్న మాట తప్ప తక్కినదంతా ఇంగ్లీషులోనే అన్నాడు జగన్నాధం.

"అవే స్ట్రాంగ్ స్పాట్సేమో చూడండి" అంది జానకి.

"వెధవ"కి ఇంగ్లీషులో ఏమంటారు?"

వాసన వెయ్యని 'మందు' యీ బాబుకి ఎక్కడ దొరికిందా అని ఆశ్చర్యపోయేడు మేస్త్రీ.

"విడో. ఏఁవిఁటి స్వంత ఊరొచ్చేం కదా ఇంగ్లీషులో తిడతారేఁవిటి నన్ను" ఆశ్చర్యపోయింది జానకి.

ఇల్లంతా అలా ఒకగంట సర్వేచేసాడు మేస్త్రీ. మర్డరుకేసులో జడ్జిమెంటు కోసం ఎదురుచూస్తున్న ముద్దాయిల్లా ఆత్రుతగా నిల్చున్నారు జానకి, జగన్నాధం. చివరికి జడ్జిమెంట్ చెప్పేసేడు.

"బాబూ తమరు గొప్పోరు. సదూకున్నోరు. తమకి నాన్చెప్పడవేఁటిగాని!

పిః స్పీ।। ఏటీ గోడలో? పుచ్చిపోయిన పేకేజి పెట్టెల్నాగ రాలిపోతున్నాయి. అసలీ గోడలకెప్పుడైనా గోరుతోనన్నా సున్నం ఏశేరా? నానంటున్నానని అనుకోగ్గాని తల్లీ ఆళ్ళకేటి అద్దెకున్నోళ్ళు. ఆళ్ళకి బుద్దినేదు. తవ(రైనా మూడేళ్ళకోపాలైనా వొచ్చి ఇల్లెలాగుంది? ఏటి కత? అని సూసుకోవద్దా? అసలీ యిల్లు కట్టింది మా బాబు గనక నాకు తెలుసుగాని మరోడైతే ఏటిది? యీ ఇల్లు సున్నంతో కట్టినారా? సున్ని పిండితో కట్టినారా అనడిగేవోడు. ఏటి బాబూ యినుకుంటున్నావా?" అని వాళ్ళవేపు చూశేడు.

వింటున్నాం అన్నట్టు వాళ్ళు తలలూపేరు. ఇంకా చీవాట్లు చాప్టరు వుందా అయిపోయిందా అన్నట్టు చూస్తోంది జానకి. ఇందాక ఆ కూలాళ్లు వేసిన చీవాట్లు ఇంకా అరగలేదు మళ్ళీ వీడు తగులుకున్నాడు. పోనీ తిడితే తిట్టేడుకాని వీడుకూడా వాళ్ళ లాగే మావల్లకాదు అనేసి పోడుకదా? వాడు నావల్ల కాదు అనకుండా ఉంటే" యివే శ్(త్రా నాయనా నీచేత రోజూ చీవాట్లు తింటాను. ఏదో యీ గండం గడిపి మమ్మల్ని ఊర్నించి బైట పడేశేవంటే యీ ఇంటికి నీ పేరే పెట్టుకుంటాం" మనసులోనే మేస్త్రీకి మొక్కుకుంది జానకి.

వాళ్ళు వింటున్నారన్న నమ్మకం కలిగేక మళ్ళీ అందుకున్నాడు మేస్త్రీ. ఎక్కువ చీవాట్లు పెట్టడం మంచిది కాదనుకున్నాడో ఏమో యీ సారి టాపిక్ మార్చేడు.

"తవ(రి నాన్నగోరు, అమ్మగోరు వున్నప్పుడెలాగుండేదండీ పెళ్ళోరిల్లుగ దండీ. ఆ సుట్టాలేటి? ఆ పక్కాలేటి? ఆయమ్మ దరమతల్లి, సేతికి ఎవి(కుందేదేటి? వొచ్చీజనం. పోయీజనం గచ్చపొదనాగ గలగలలాడేది ఎప్పుడూ, ఆ సందడంతా ఆళ్ళతోనే పోనాది...." అని కాస్సేపు గత వైభవం నెమరువేశేడు. ఆ తరువాత చెయ్యవలసిన కార్యక్రమం చెప్పేడు. "...నానో మాట సెప్తాను యినుకో బాబూ, నువ్వుకూడా యినుతల్లీ. ఇప్పటికెలాగో యిల్లు పడిపోకుండా నిలబెట్టేద్దాం. ఆనక నింపాదిగా సూసుకుందాం. రేపో పదిబస్తాల పిమెంటు, పదిబళ్ళ యిసక ఏయించండి ఎల్లుండికాడ్నించి పన్లోకొస్తాం. నువ్వేం బెంగపడకు తల్లీ, అదే అయిపోద్ది. ఏదీ ఉండిపోదు, ఏటుండిపోతాది? మాట ...మాటుండిపోద్ది. ఇయేల నాను పనిసేసినంటే, రేపు నానుపోయినా, నా పనుండిపోవాలి-రావణాసురుడితో రాములోరన్నట్టు—మరి నేనెల్తాను, ఓ నాలుగువేల ఇటిక కూడా తెప్పించండి. కూలీల సంగతి నాకొగ్గేయండి" అని భుజం మీద తువ్వాలు దులుపుకుంటూ లారీడు దుమ్ము వేసి వెళిపోయేడు.

జ్ఞానోపదేశం అయిన తరవాత ఏం చెయ్యాలో నిర్ణయించుకోలేదు వాళ్ళు. ఈలోగా మేఘాల వెనక ఆకాశవాణిలా ఆ దుమ్ము అవతల నుంచి ఓ పొలికేక వినిపించింది.

" ..అన్నట్టు మర్సిపోనాను మా రాజా" అంటూ ఆ దుమ్ముని రెండు చేతుల్తో చీల్చుకుంటూ మళ్ళీ ప్రత్యక్షమయ్యేడు ఆ మేస్త్రీ

"...మరండి దువ్వారాలు, తలుపులు కూడా పుచ్చిపోనాయిగదండి. ఎప్పుడైనా షరాబుకి కబురంపితే ఎంతండి రెండ్రోల్లో సేయిస్తాడు. అయికూడా పిక్సు సేసేద్దారండి. ఆ షరాబు గాటిని మాఁవిఁడి సెక్క ఎట్టకండి మారాజా. వోలి తక్కనని గుడ్డిదాన్ని మనువాఁడితే, దొంతికుండలు దొర్లించేసినాదని. సవకన్జెప్పి మాఁవిఁడి సెక్క సేయిస్తే, మళ్ళీ యీ రోజుల్నాటికి పడవల్నాగై పోతాయి తలుపులు. మరంచేత అడిమాటినకండి...." అంటూ మరో లారీడు దుమ్మురేపి పోయేడు.

ముందుగా తేరుకున్నది జగన్నాథవేఁ.

అక్కడే నిల్చుని యీ భాగవతమంతా వింటున్న నిన్నటి (పళ్ళ)పిల్లతో "ఇంట్లోవాళ్ళ నొకసారి పిలుస్తావా పాపా?" అన్నాడు యింట్లో వాళ్ళకి వినిపించేలా.

"పాపేవిఁటి? పాప! యుద్ధానికొచ్చిన్నట్టు గుండెలూ అదీ గజ్జెలగుర్రంలా వుంటే, కళ్ళు మూస్తే మూడుకొంపలూ, విప్పితే వందకొంపలూ ఆర్పేసే రకం .." గొణిగింది జానకి.

"నా పేరు పాపకాదు షీలా." అంది యుద్ధంగుండెల పిల్ల, లవ్ సీన్లో హీరోయిన్లా కళ్ళు టపటపలాడిస్తూ. అంతేగాని యింట్లోవాళ్ళని పిలుస్తాననీ, పిలవననీ చెప్పకుండా ఇంట్లోకి వెళిపోయింది.

పొద్దున్న తాగిన కప్పుకాఫీ తప్ప మళ్ళీ కడుపులో మంచినీళ్ళు కూడా పడ లేదు. ఆకలికి కడుపు మండిపోతోంది జానక్కి. నీరసంతో కళ్ళు తిరుగుతున్నాయి. అంచేత మసి అంటితే అంటిందని ఒక గోడకి ఆనుకుని నిల్చుంది. జగన్నాథానికీ కడుపు మండిపోతోంది. కాని యీ వెధవ సమస్యలతో అతని గుండె యింకా మండి పోతోంది. అర్జంటుగా ఎవరినైనా తన్నాలనివుంది అతనికి.

"ఏఁవిఁటో నాతో చెప్పమన్నారండి" గజ్జెలగుర్రం తిరిగొచ్చింది.

"ఏంలేదు, రేపు ముందు గది ఖాళీ చేస్తే రిపేరు చేయించుకుంటాం. మిగిలిన యిల్లు మూడు నాలుగు రోజుల్లో ఖాళీ చేసి మమ్మల్ని కరుణిస్తే జీవితాంతం కృతజ్ఞులం అని వాళ్ళతో చెప్పు" వాళ్ళకి వినిపించాలనే అన్నాడు జగన్నాథం.

"ఇప్పటికిప్పుడు ఇళ్ళెక్కడ దొరుకుతాయి? మాకు సరిపోయీ ఇల్లేదైనా చూపిస్తే వెళిపోతాం. ఇన్నేళ్ళొ వుంటున్నాం అన్న మాటేకాని నలుగురం విస్తరేసు కొని ఒక్కనాడూ అన్నంతిన్న పాపాన పోలేదు కదా" ఘోషా గొంతుక పలికింది సినిమాలో దెయ్యంలాగ.

"ఇళ్ళెందుకులేవు? కాకపోతే మాలాగా ఎవరూ ముఫత్‌గా యివ్వరు. అద్దె కట్టకపోతే జుత్తు పట్టుకొని చచ్చినగొడ్డు నీడ్చినట్టు వీధిలోకీడ్చేస్తారు. ఇల్లు చూపిం చాలిట! నయం. కట్టించి యివ్వద్దూ భవంతి ఒకటి? నలుగురూ విస్తరేసుకోలేదుట. ఏం పాపం! విస్తర్లులేవా? నలుగురు లేకా? పోతూపోతూ యీ అభాండం కూడానా? మా ఇల్లు మా మొహాన పారేస్తే యింక బుద్ధి గడ్డితిని జన్మలో ఎవరికీ అద్దెకివ్వం.

తాళంపెట్టుకుపోతాం. లేకపోతే బుల్‌డోజర్‌తో గుద్దించేసి కొత్తిమీరి వేసుకుంటాం" గుండెమంట తలకెక్కి, జానకి తనలో తదే గొణుక్కుంటోంది.

"అవన్నీ మాకు తెలీదు. మా ఇల్లు మాకు మూడ్రోజుల్లో కావాలి" జగన్నాధానికంత కోపం వుందని అంతవరకు తెలీదు జానక్కి.

అక్కడేవున్న గజ్జెలగుర్రం ఎవరు మాట్లాడితే వాళ్ళవేపు ట్రాఫిక్‌పోలీసు చెయ్యి తిప్పినట్టు మెడమాత్రం తిప్పుతోంది. ఇంకా అక్కడేవుండే ఏం రభస అవుతుందోనన్న భయంతో జానకి జగన్నాధాన్ని రెక్కపట్టుకొని లాక్కెళ్ళిపోయింది.

"ఇంట్లో మొగాళ్ళు లేనప్పుడు వచ్చి ఏఁవిఁటి అల్లరి. అన్న సినీమాదెయ్యం పలుకులు లీలగా గాలిలో వినిపించేయి వాళ్ళకి.

12

ఇంటికెళ్ళి భోజనంచేసి ఓ గంట కునుకు తీసిన తరవాతగాని వాళ్ళు మళ్ళీ కోలుకోలేదు. నిద్రలేచిన జానక్కి మళ్ళీ ఆలోచనలు లేచేయి. తను యిక్కడికెందుకొచ్చినట్టు? ఏం చేస్తున్నట్టు? వాళ్ళు ఖాళీ చేసే సూచనలేవీఁ కనుచూపుమేరలో కనిపించడంలేదు. ఈ లోగా కనీసం రిపేరైనా చేయిస్తే? పేపరు చదువుతున్న జగన్నాధాన్ని సతాయించింది. "కనీసం ఆ పిమెంటైనా కొని నా మొహాన పారేస్తే కొంతైనా పని అవుతుంది... వచ్చి మూడ్రోజులైంది. తిని కూర్చుంటున్నాం. .."

"తిని కూర్చోడం లేదు. నిలబడి తిట్లుకూడా తింటున్నాం" జగన్నాధం కలిపేడు.

"మధ్యలో బ్రేక్ వెయ్యకండి."

"బ్రేక్ కాదు జోక్."

"ఆఖరికి బతుకే జోక్ అయిపోయేటట్టుంది ఆ ఇళ్ళ వాళ్ళ వ్యవహారం చూస్తే."

"ఇళ్ళవాళ్ళం మనం."

జానక్కి వెర్రికోపం వచ్చి నిలువెత్తునా నాగుపాములా లేవబోయి అంతలో శాంతించింది, తనక్కావల్సింది పని జరగడం. జగన్నాధంతో వాదం కాదు.

"రాజేశ్వర్రావు ఎంత ఫ్రెండు అయితే మాత్రం యిలా ఊరికే వాళ్ళింట్లో తిని కూర్చోడం ఏం బావుంటుంది?"

"పోనీ తినడం మానేద్దామా?"

"మీరు కొంతసేపు జోక్స్ మానేస్తే "

"తిండీ మానేసి, జోక్స్ మానేసి ఎలా బతకడం దేవీ?"

"ఏదీ మానొద్దు నన్ను తినేయండి నాధా ''

"ఆహా! ఎన్నాళ్ళకు విన్నాను నీ నోట జోకు ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ యూ మై డియర్ జాన్ ''

"నా ఖర్మ. సిమెంటు యింటికొచ్చే ఏర్పాటేదైనా వుందా లేదా?"

"ఈ వేళ నీకు సిమెంటు దెయ్యం పట్టుకుందేం జానీ. ఉండు వెధవ సిమెంటు బస్తాలు ఓ లారీడు కొనిపారేస్తాను."

"లారీడెందుగ్గాని ఓ పది పారేయండి చాలు."

కాని జగన్నాధానికి సిమెంటు కొనడం అనుకున్నంత తేలిగ్గా అవలేదు. బజారు వెళ్ళి ఆస్ప్రో టాబ్లెట్లు, ఆరోమైసిన్ ఆయింట్‌మెంట్లు కొనుక్కున్నట్టు, డబ్బు పారేసి సిమెంటు కొనుక్కోవచ్చు అనుకున్నాడతను. సిమెంటు అసలు షాపుల్లో దొరకదనీ, కోటా వుంటే అమ్మరనీ కొనాలంటే పెర్మిట్ కావాలనీ విని ముందు నమ్మలేదు. తర్వాత నమ్మక తప్పలేదు.

"ఛ! యిదేవిట్రా రాజూ. డబ్బిస్తానంటే సిమెంటు లేదుట. ఎక్కడ చూసినా సిమెంటు ఫ్యాక్టరీలే. ఏం చేస్తున్నారీ సిమెంటంతా?" అడిగేడు ఆ సాయంత్రం కాఫీ తాగుతున్నప్పుడు. తాగుతున్న కాఫీకప్పు టేబిలు మీద పెట్టి రాజేశ్వర్రావు ఒక్క క్షణం జగన్నాధంవేపు చూసేడు. జగన్నాధం అజ్ఞానం రాజేశ్వర్రావుని ఆశ్చర్య పరచలేదు. కాకపోతే జానకిమీద జాలేసింది. ఇంత ఫూల్‌తో ఎలా నెగ్గుకొస్తోందో. వీడు చిన్నప్పటి నుంచి యింతే. అయితే పెద్దైన తరవాతైనా ప్రపంచజ్ఞానం రాక పోతుందా అనుకున్నాడు తను. రాలేదు. వీడికి పుస్తకజ్ఞానమే కాని ప్రపంచజ్ఞానం లేదు.

"మనిషి సుఖంగా బతకాలంటే చదవాల్సింది పుస్తకాన్ని కాదు ప్రపంచాన్ని! అందులో మనుషుల జీవితాన్ని" అని ఎంత చెప్పినా వీడి నెత్తికెక్కదు.

"నువ్వు యిచ్చే ముష్టి యిరవై రూపాయలకీ నీ కెవడిస్తాడు సిమెంటు?"

"కంట్రోలు రేటు అంతేనట కదా!"

"కంట్రోలు రేటంటే సరుకు దొరకని రేటని అర్థం" నిర్వచించేడు రాజేశ్వర్రావు.

"ఇంతకీ యీ ఊళ్ళో కోటా ఎవరికుంది?"

"వరాల్సెట్టితో సహా వందమందికుంది. కాని వాళ్ళెవరూ మనకి కంట్రోలు రేటు కివ్వరు. కోటా వచ్చేవరకూ ఆగమంటాడు. కోటా రాగానే సరుకు అయి పోయిందంటాడు. మరంచేత సిమెంటు ఆశ వదులుకోవటం మంచిది."

"ఉన్న ఊరువాడివి, డాక్టరువి, ఓ పది సిమెంటు బస్తాలు సంపాదించ లేవురా?"

"బావుంది. అంతలావున్నావు పొమ్మంత్రం రాదా అన్నాట్ట వెనకటికెవడో. నాదాకా ఎందుగ్గాని. ఇదివరకోసారి నువ్వు సుబ్బయ్యగాడి కొడుకుని అష్టకష్టాలూ పడి బతికించేవు జ్ఞాపకంవుందీ! ఇప్పుడు వాడు సిమెంటు కోటాతోనే రెండు సినీమా హాల్సు కట్టేడు——ఒరే జగన్ నా కప్పుడప్పుడు అనిపిస్తుంది. మనం అంటే డాక్టరుగాళ్ళం. ఎంతమంది దొంగ రాస్కెల్స్‌నీ, స్కాంప్స్‌నీ బతికించి ప్రజలకి

మహా ఘోరం చేస్తున్నామేమోనని.

మాటవరసకి. ఇప్పుడే సుబ్బయ్యగాడున్నాడా. మనం ఒక పెళ్ళాన్ని, దాని పిల్లల్ని పోషించలేక ఛస్తూవుంటే—విత్ డ్యూ ఎపోలజీస్ టు జానకిగారు—వాడి యిద్దరు అఫిషల్ పెళ్ళాలు, ముగ్గురు ముండలు, వాళ్ళ సంతానాలు, వాడికి స్తోమతు ఉందనుకుందాం. వాడికా స్తోమతు ఎక్కడినుంచొచ్చింది? వాడి బాబు బందరు మిఠాయి, తాత తాటితీగలూ అమ్ముకొని బతికేరు. మనందరి నెత్తికొట్టికదూ వాడు మేడలుకట్టి అందులో ముండల్ని పెట్టింది! వుయ్ ఆర్ ఆల్ హెల్పింగ్ హిమ్ ఎండ్ సపోర్టింగ్ హిమ్. అలాగని వాడికి అణాపరక విశ్వాసం ఉందంటావా? పాముని పెంచితే నయం. ఒక్కసారే కాటేస్తుంది.

ఇలాంటి నల్లతాచుల్ని చంపకుండా, పైగా వాళ్ళకి జలుబుకూడా చెయ్యకుండా కాపాడ్డం నేషనల్ అఫెన్స్ కాదంటావా? యీ వెధవలు తుమ్మకుండా చూడ్డానికి తొంభైమంది డాక్టర్లు. కొంచెం లోతుగా ఆలోచిస్తే మనం ప్రజలకి ఉపకారంకంటె అపకారమే ఎక్కువ చేస్తున్నాం అనిపిస్తుంది. ఇలాంటి చెదపురుగుల్ని చంపడానికి మనకేమైనా ప్రోవిజన్ ఉంటే బావుణ్ను.

ఆ సుబ్బయ్యగారు చూడు. రోజు రోజుకీ దుక్కతన్ని సిమెంటు విగ్రహంలా తయారౌతున్నాడు...."

"అతను మనకిముందు సిమెంటిస్తే ఆ తర్వాత విగ్రహమైనా, దెయ్యమైనా ఒకటే." కలిపింది జానకి.

"ఆగండి. అక్కడికే వస్తున్నాను. ఒరే జగన్నాధం! నువ్వుగాని ఆ సుబ్బయ్యగాడి దగ్గర ఒక్క సిమెంటు బస్తాగాని, ఆఖరికి బస్తాడు సిమెంటు పుట్టించగలుగుతే నేనీ నర్సింగ్‌హోమ్ అంతా నీపేర రాసేసి నీదగ్గర కాంపౌండరుగా ఉంటాను."


రాచపుట్టుక్కాకపోయినా జగన్నాధానికి రాజుగారి కొచ్చినంత కోపం వచ్చింది.

"నేనిమన్నానని చెప్పి ఓ పది సిమెంటు బస్తాలు పట్టుకురా సుబ్బయ్యనడిగి. చాలా అర్జంటని చెప్పు. ఏసంగతీ అరగంటలో చెప్పమను" అని దబ్బిచ్చి రాజేశ్వ్రావు దగ్గరున్న కాంపౌండర్ని పంపించేడు జగన్నాధం.

అరగంట గడిచింది.

కాంపౌండరూ రాలేదు. సిమెంటూ రాలేదు.

కాని మరో అరగంట గడిచేక పది సిమెంటు బస్తాలు ఒక బస్తాలోనే కూరేసినట్టున్న సుబ్బయ్యవచ్చేడు. వస్తూనే జగన్నాధానికీ, రాజేశ్వరరావుకీ దండాలు పెట్టేడు. పెట్టి పక్కనున్న బెంచీమీద కూర్చున్నాడు. కుర్చీలో కూర్చోమని బలవంతంచేసినా వినకుండా. ఆ విషయం, యీ విషయం మాట్లాడి జగన్నాధం కుటుంబానికి తీర్చుకోలేని ఋణం మీదికి పోనిచ్చేడు తనమాట. (సశేషం)



మయసభ

"మనిషి స్వతంత్రుడిగా జన్మించాడు; కాని ఎక్కడ చూచినా సంకెళ్ళలో వున్నాడు"—అన్నాడు రూసో. ఆయనది 18 వ శతాబ్దం.

"సాటి మానవుడిపట్ల మనిషి అమానుషత్వం ఎంత భయంకరంగా వుంటుందో! —" అన్నాడు జస్టిస్ జయంతిలాల్ ఛోటాలాల్ (జె. సి.) షా; ఇది 1977 సెప్టెంబరు.

మనిషి దుఃఖానికి రెండు రకాల కారణాలుంటాయి. మొదటిది—ప్రకృతి సిద్ధమైనవి; రెండవది—మనిషి కల్పించేవి.

అతివృష్టి, అనావృష్టి, భూకంపం, వరద, అంటుజాడ్యాలు వంటివి మొదటి రకానివి. దురాశ, స్వార్థ, కోపం, కసి, హత్య, యుద్ధం — రెండవ తెగకు చెందినవి.

ఆది మానవుడినుండి నేటిదాక జరిగిన పరిణామాన్ని పరిశీలిస్తే మనిషి ప్రకృతి మాత అంతరాంతరాల్లో దాచుకున్న రహస్యాలను ఒక్కొక్కటిగా ఛేదించి, దాని 'ఆ ఆ'లను తెలుసుకోగల్గుతున్నాడని తెలుస్తుంది. మనిషికి కష్టం కల్గించే ప్రకృతి శక్తులు ఏవి, అవి అలా ఎందుకు చేస్తున్నాయి, వాటినెలా అరికట్టడం అన్న విజ్ఞానాన్ని ఆర్జించాడు; ఆ మేరకు అతడికి ఆ రకమైన కష్టాలు దుఃఖాలు పూర్తిగా సమసిపోయాయి—అని చెప్పడానికి వీలు లేదు కాని, బాగా తగ్గాయి. మానవుడు ఇంకా వెళ్ళాల్సిన దూరం చాలానేవుంది కాని అజ్ఞానపు కీకారణ్యాలుదాటి విజ్ఞాన శాస్త్రపు కాలిబాట మీదకు వచ్చాడు.

అయితే మనిషికి సాటిమనిషివల్ల జరిగే అపకారం ఆనాడూ ఈనాడూ ఒకటిగానేవుంది. కౌరవులూ, కీచకులూ, అభినవతైమూర్లూ, ఆఫ్రికన్ అమీన్‌లూ నేటికీ చలామణీలో వున్నారు.

తన చుట్టూరా అనంతంగా పరచుకుని వున్న ప్రపంచాన్ని అర్థంచేసుకున్నంతగా, ఒలిచి అరచేతిలో పెట్టుకున్నంతగా మనిషి తన్ను తాను తెలుసుకోవడంలేదు; బయట ఎంత వెలుగుంటేనేమి తాను గుడ్డివాడుగా వున్నంతకాలం అంతా చీకటేనని తెలుసుకోలేదు. అందుకనే ఇన్ని అపకారాలు, అపచారాలు, అత్యాచారాలు! అందుకనే ఆనాడు రూసో

ఏ. రామసంజీవి

వాపోయాడు. ఈనాడు 'షా' రాపో తున్నాడు!!

ఇది చదవండి —

"ఆ ఒక్క తుఫాను చాలు కవి విని ఎరుగని వినాశానికి! దానికితోడు మహో గ్రంగా సముద్రంలేస్తే ఇంక ఆ ప్రళయం గురించి చెప్పడానికి మాటలెక్కడివి? ... ఆ పెనుతుఫాను తాకిడికి బందరులోని పక్కా ఇళ్ళుతప్ప మిగతా కొంపలన్ని కుప్పగా కూలిపోయాయి; వేలాది మను షులూ జంతువులూ మరణించారు.... కొన్ని వారాలపాటు మృతదేహాలను,జంతు కళేబరాలను తొలగించడం పూడ్చడం తప్ప వేరే పనేదీ చెయ్యలేకపోయాము. రేపల్లె, గుడివాడ తాలూకాలలో అనేకగ్రా మాలుసముద్రపునీటిలో మునిగిపోయాయి. రైతులు తమ సర్వస్వమూ కోల్పో యారు....నిజాం పట్నం వద్దవున్న పడవ లన్నీ దాదాపు మైలు దూరం వూళ్ళోకి కొట్టుకొచ్చాయి ... చిన్నగంజాం వద్ద వున్న ఉప్పుమళ్ళన్నీ జలమయం అయ్యాయి .... గ్రామాలచుట్టూ శవాలు తేలియాడుతున్నాయి .... దొంగలు చేత చిక్కిన దానిని సంగ్రహిస్తున్నారు...."

ఈ వివరాలు ఒక శతాబ్దం క్రిందనాటివి!

1864 సంవత్సరం నవంబర్ ఒకటవ తారీకు రాత్రి ఆంధ్రకోస్తాను కొల్లగొట్టిన తుఫాను వివరాలు ఇవి; ఆ నాడా దెబ్బకు 30,000 మంది మరణించారు.

1977 నవంబర్ 19 రాత్రి అదే ఆంధ్రకోస్తాను, అదే బందరును, అదే రేపల్లెను దెబ్బతీసింది ఒక తుఫాను, ఈసారి కూడా బహుశః 30,000 మందీ మరణించారు, అన్నివిధాలా ఆ ప్రాంతం నష్టపోయింది.

ఎందుకిలా అయింది?


ఈ వందఏళ్ళ విజ్ఞాన ప్రగతి ఏమయి నట్లు?

ఉపగ్రహాలు, రాడార్లు, వాతావరణ జోస్యాలు, రహదార్లు, రవాణాసౌకర్యాలు ఇవన్నీ కలిపికూడా 1977కు 1864 కూ తేడా లేకుండా ఎందుకు చేసినట్లు?

చంద్రగ్రహం మీద అడుగుపెట్టిన మనిషి, 3000మైళ్ళవతల వున్న లక్షలాది మనుషులను గంటలో బూడిదచేయగల మారణాస్త్రాలను సంపాదించిన మనిషి— అదే విజ్ఞానశాస్త్రం సాయంతో సాటి మనిషిని ప్రకృతి సహజమైన భీభత్సం నుంచి కాపాడలేకపోతే ఆ తప్పు, ఆ విజ్ఞానానిదా, లేక—దాన్ని సరిగ్గా వాడుకో లేని మనిషి అజ్ఞానానిదా?....ఈ సంకెళ్ళ నుండి మనిషికి విముక్తి ఎన్నడు?

1977 నవంబరు 19 రాత్రి తుఫాను గురించిన హెచ్చరికలు ముందుగా రెండు రోజులపాటు ప్రసారం అయ్యాయి; "అయితేనేమి 1000 కిలోమీటర్ల ఆంధ్ర కోస్తా ప్రాంతమంతటినీ 24 గంటలలో తరలించగలమా? ఎలా? ఎక్కడికి?" అని అడిగారు....నిజమే! ఒక్క రోజులో తరలించలేరు. కాని ఈ సమస్య 110 సంవత్సరాల నాటిదే .... ఈ ప్రకృతి భీభత్సం నుండి ఆ నాడు లేనివి, ఈ నాడు వున్నవి అయిన రక్షణలు ఏమిటి? శతా బ్దాన్ని మరచిపోండి, మూడు దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత, తుఫాను ప్రాంత మైన ఆ జిల్లాలోని వారికి కల్పించిన శాశ్వత రక్షణలు ఏమిటి?

వాగ్దానాలా? పునాది రాళ్ళా? నీటి



మూటలా? ఇసుక కోటలా?

ఈనాడు వేలాది జనం చచ్చిపోగా, మిగిలిన లక్షలాది జనం తాము కూడా చచ్చిపోకుండా ఎందుకు బ్రతికామా అని ఏడుస్తుంటే-అది మనందరికీ అవమానం కాదూ? అవతలి వారు తాడేదో, పామేదో తెలియనిఅంధకారంలోఏడుస్తుంటేకుళ్ళిన శవాలమధ్య కాపురం చేస్తూ, ఆకలినే భోం చేస్తూ బురద నీళ్ళను "77" పానీయంలా సేవిస్తూ అలమటిస్తూవుంటే—అందులోకి పార్టీ రాజకీయాలను తీసుకురావడంకన్న నాగరికత మీద మచ్చ ఏముండగలదు? తుఫాను దీపం వుండగానే తమ పార్టీ గృహాలను చక్కబెట్టుకోవాలని చూచే వారి నేమనాలి? ఆ తుఫాను వదిలివెళ్ళిన మరు భూమిలో రాబందులు లేవట కాని దేశంలో రా(జకీయాల) బంధు (వు)లు న్నారు!! ఎంత విచిత్రం!!

అణుబాంబులు పడతాయేమో, పడితే లక్షల కొలదిగా ఛస్తామేమోనని చైనాలో, అమెరికాలో, రష్యాలో అండర్‌గ్రౌండ్ షెల్టర్లను కట్టుకున్నారే .... ఇక్కడ తుఫాను, వరద, ఉప్పెనల నుంచి రక్షించ డానికి "అబౌవ్-ది-గ్రౌండ్" షెల్టర్లని కట్టలేరూ?

మనిషినుండి మనిషికి రక్షణ కల్పించింది నాగరికత! ప్రకృతి నుండి మనిషికి రక్షణ కల్పించలేదు స్వాతంత్ర్యం!

—అంటే మనం నడుస్తున్నది ముందుకా లేక, వెనక్కా??

ఈ తుఫాను పదహారు గంటలు విలయ తాండవం చేసింది; పదినూర్ల కిలోమీటర్ల కోస్తాను కోరలతో పొడిచి హింసించింది.

ఇంకొక రకం తుఫాను, ముందుగా వాతావరణ శాస్త్రజ్ఞులుగాని ఉపగ్రహాలు

గాని కనుగొనలేనిది, ఆకాశవాణి హెచ్చరించ వీలుకానిది, దేహంకన్న ముఖ్యమైన మనస్సుని చంపివేసినది—ఒకటి 18 నెలలు ఈ దేశాన్ని ఊపివేసింది.

ఆ తుఫాను ఎంత క్రూరమైనదో, ఆ వేయిపడగల నీడల్లో ఎన్ని చీకటితప్పులు జరిగాయో, ఈ దేశంలో, "సత్యమేవజయతే" అని బడాయిగా నినాదం రాసి నెత్తిమీద కట్టుకునే ఈ దేశంలో— "సత్యం" కోసం ప్రాణంమాట అట్లావుంచండి, వెధవ ఉద్యోగం వదల్లేనంత ఉత్తరకుమారులు రాజకీయాల్లో, అధికారపు హోదాలలో, పత్రికల వారిలో ఎందరున్నారో — ఇటీవల "న్యాయం" వెండితెరపై బొమ్మలాడించి చూపించారు జస్టిస్ షా....ఆ కీలుబొమ్మలని చూస్తుంటే "అయ్యో! వీళ్ళా నా నాయకులు, వీళ్ళా నా ప్రతినిధులు, వీళ్ళా నా బాగుకు హామీ యిచ్చే పెద్ద మనుషులు?—" అని మనసు మెలితిరిగి పోతున్నది.

18వ శతాబ్దంలో రూసో వాపోయాడు మనిషి సంకెళ్ళ గురించి....అదే శతాబ్దంలోని రాబర్ట్‌బర్న్సు అన్నకవి— "అయ్యో! మనిషి తనసాటి వారిపట్ల చూపించే క్రౌర్యం కారణంగా వేలాదిజనం ఏడుస్తున్నారే—" అని ఆక్రోశించాడు.

ఇది ఇరవై శతాబ్దపు నాల్గవ పాదం.

మనిషిపట్ల మనిషి క్రౌర్యం అవంతయినా మారలేదు సరికదా. దాని పై పూతలు, మెరుగులు, ప్యాకింగ్‌లు ఎంతో అందంగా తయారయ్యాయి...

మనిషి ఆత్మను చంపేస్తూ "భూశావా! నాకెంత క్రమశిక్షణ అలవడిందో—" అని పొగడుకున్నారు ... ఆ పొగడే వారిని పొగడే గ్రామఫోను రికార్డుకవులఎల్.పీ.లు విపరీతంగా అమ్ముడు పోతున్నాయి.

జాతి జాతంతా మానసికంగా నపుంసకులయి పోబోయిన భయంకర రాజకీయ గ్రహణం అది; కంటికి కనబడని తుఫాను అది; ఈదేశ నాగరికత నరాల్లోకి ఆర్సెనిక్ ఇంజెక్షన్ అది....

1917 నవంబర్ 19న జన్మించిన ఒక వ్యక్తి సృష్టించిన ఆ తుఫానునుండి బయటపడింది మనజాతి.

ఈ 19 నవంబర్ 77 తుఫానునుండి నెమ్మదిగా కోలుకుంటోంది తెలుగుజాతి.

ఈరెండు తుఫానులూ, మళ్ళీరాకుండుగాక—అని అందరమూ వేడుకోవడం సహజమే....కాని అవి "రాకనేమానవు."

కనుక వాటివాత మళ్ళీ పడకుండా మనం జాగ్రత్త పడాలి.

ప్రకృతి తెచ్చే తుఫాను నుండి రక్షణ ఇవ్వగల కోటలు కట్టుకోడం యేమంత కష్టంకాదు.

నిజం తరపున నిలబడలేని పిరికితనం నుండి, రాజకీయపు ఆషాఢభూతుల మెస్మరిజాలనుండి రక్షించుకోవడానికి ఎవడి మనస్సులో కోట వాడే కట్టుకోవాలి; ఇదేమంత సులభంకాదు. కనుక, రండి!

మనిషి ఆత్మ తల ఎత్తుకుని తిరగగల ఆ ఉదయంలోకి—

అందరిమంచీ ప్రతి ఒక్కరి జీవిత ధ్యేయం కాగల ఆ వసంతంలోకి.

—అడుగు పెడదాం, వస్తారా? □

మెట్లు

పట్టుచీర కుచ్చెళ్ళను మరోసారి సవరించుకుని అద్దంలో తన భారీశరీరం అందాన్ని చూసుకుని తృప్తిగా నిట్టూర్చింది రాఘవమ్మ.

రాఘవమ్మకు నలభై సంవత్సరాలుంటాయి. యిరవై రెండవయేట రాఘవమ్మకు లక్ష్మీపతితో వివాహం జరిగింది. లక్ష్మీపతికి యిది రెండవ పెళ్ళి. మొదటి భార్య చనిపోవడంతో రాఘవమ్మను చేసుకొన్నాడు.

లక్ష్మీపతి వ్యాపారంలో లక్షలు సంపాదించి తన పేరు సార్థకం చేసుకున్నాడు. ఎప్పుడూ వ్యాపారం గొడవల్లో మునిగి తేలుతూ యింటి సంగతి, యిల్లాలు సంగతి పట్టించుకోని లక్ష్మీపతి అంటే రాఘవమ్మకు చిరాకు. అయితే, ఆ చిరాకును మాత్రం బైటికి ప్రదర్శించేది కాదు.

లక్ష్మీపతి వైఖరి రాఘవమ్మకు జీవితం మీద నిస్పృహ కలిగించింది. కొన్నాళ్ళు, భర్త వైఖరిని మార్చాలని రాఘవమ్మ ప్రయత్నించకపోలేదు. కాని, లాభం లేకపోయింది. దాంతో, తన జీవితాన్ని పూజగదికీ, స్వాములవార్లకు, బాబాలకు అర్పించింది. వారి సేవలో ముక్తికి మార్గం ఏర్పరచుకోవాలని రాఘవమ్మ అభిప్రాయం.

మరోసారి అద్దంలో చూసుకుని, గుండెలమీదుగా పైటను సవరించుకుంది రాఘవమ్మ. పోర్టికోలోకి వచ్చింది. డ్రయివర్ మస్తాన్ కారుతో సిద్ధంగా వున్నాడు. రాఘవమ్మను చూడగానే కారు తలుపు తెరిచి వినయంగా పట్టుకున్నాడు.

నౌఖరు పూలసజ్జను పట్టుకువచ్చి కారులో వుంచాడు. దాన్నిండా కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పూలు వున్నాయి. పూలసజ్జను దగ్గరకు లాక్కొని, డ్రయివర్ని చూసి "పోనివ్వరా" అంది.

కారు స్టార్టు చేశాడు మస్తాను. పది నిముషాల్లో కారు వూరి వెలుపలనున్న వెంకటేశ్వరుడి గుడిని చేరుకొంది. ఆరోజు ఏకాదశి, శనివారం కావడంవలన గుడి దగ్గర జనం ఎక్కువగా వున్నారు. అడుక్కునేవాళ్ళు భక్తుల కాళ్ళకు అడ్డంపడి, వేడుకుంటూ విసుగు తెప్పిస్తూ అడుక్కుంటున్నారు.

రోడ్డుకు ఒక ప్రక్కగా కారును ఆపి, తలుపు తెరిచాడు మస్తాను. రాఘవమ్మ మెల్లగా కారులోనుండి పూల సజ్జతో దిగింది.

ఆరోజు రాఘవమ్మ పుట్టినరోజు.

అందువలన, గుడికెళ్ళి పూజ చేయించాలని రాఘవమ్మ ఉద్దేశం.

"కారును జాగ్రత్తగా చూస్తుండు. పూజచేయించుకుని వస్తాను" అని చెప్పి బయలుదేరింది.

ప్రభాకరదేవ్

కొంతదూరం నడిచిందో, లేదో పదేళ్ళ కుర్రవాడు "ధర్మం తల్లీ!" అంటూ రాఘవమ్మ కాళ్ళకు అడ్డం పడ్డాడు. తైల సంస్కారంలేని జుత్తుతో, మాసిపోయి, చిరిగిన బట్టలతో అసహ్యంగా వున్నాడు-కుర్రవాడు.

"పోరా. 'ఫో." కసిరింది. లెక్క-చెయ్యలేదు కుర్రవాడు.

"ధర్మం తల్లీ! పదిపైసలు పడెయ్యండి. మీ కాళ్ళ మొక్కుతా...." జారిపోతున్న లాగును పైకిలాక్కుంటూ, వొంగుని రాఘవమ్మ పాదాలను ముట్టుకొన్నాడు.

పాము తన పాదాలను ముట్టుకున్నట్టుగా వులిక్కిపడింది రాఘవమ్మ.

"ఛ.... ఛ ... దొంగవెధవ. .. ముష్టి వెధవ! ఎంతపని చేశాడు? వుదయంనుండి వుపవాసంచేసి, మడితో కోవెలకు వస్తే, వీడు తనను ముట్టుకున్నాడు. పడిన శ్రమంతా వృధా అయిపోయింది. మడి మంటగల్సి పోయింది. గుంటవెధవ తనను ముట్టుకుని మైలపరిచాడు. ఇక, గుడిలోకివెళ్ళి పూజ ఎలా జరిపించగలదు? అందులోను సహస్ర నామార్చన."

కోపంగా కుర్రవాడ్నిచూసి, గిర్రున వెనక్కి తిరిగింది. అయినా, కుర్రవాడు రాఘవమ్మను విడిచిపెట్టలేదు."ధర్మం.... తల్లీ!" అంటూ కాళ్ళకు అడ్డం పడుతున్నాడు. చేసేది లేక, పదిపైసలు తీసి వాడి ముఖాన కొట్టింది.

పూలసజ్జతో తిరిగి వస్తున్న రాఘవమ్మను చూసి ఆశ్చర్యపోయాడు డ్రయివరు మస్తాన్. సజ్జలోని పూజ సామానులు చెక్కు చెదరకుండా వున్నాయి.

"గుడికి వెళ్ళలేదా అమ్మగారూ?" వినయంగా ప్రశ్నించాడు మస్తాన్. కారు తలుపు తెరిచాడు.

"లేదురా. అడుక్కునే వెధవ కాళ్ళకు అడ్డం పడ్డాడు. వాడు నన్ను ముట్టుకొన్న తరువాత, ఆ మైలతో ఎలాగ పూజ జరిపించేది?" బాధగా, కోపంగా అంది. డ్రయివరు మాట్లాడలేదు. రాఘవమ్మ కారులో కూర్చున్న తరువాత, కారును స్టార్టుచేసి యింటివైపు పోనిచ్చాడు.

* * *

అసుర సంధ్యాసమయం!

రాఘవమ్మ వొంటరిగా సోఫాలో కూర్చుంది. ఆమె మనసు చికాగ్గా వుంది. అందుకు రెండు కారణాలున్నాయి. గుడి వరకూ వెళ్ళి, పూజచెయ్యకుండా వచ్చేయడం. రెండు, పుట్టిన రోజునాడుకూడా భర్త వ్యాపారం గొడవల్లోపడి యింటికి యింకా రాకపోవడం.

ఉదయం మరీ మరీ చెప్పింది. "ఈ రోజు నా పుట్టినరోజండి, మధ్యాహ్నం కల్లా యింటికి వచ్చేయాలి." ఎన్నిచెప్పినా ఏం లాభం? వ్యాపారం గొడవల్లో పడ్డారంటే సర్వం మరచిపోతారు.

విసుగ్గా, సోఫా పక్కనున్న టెలిఫోన్ రిసీవర్ని అందుకుంది రాఘవమ్మ. నెంబరు రింగ్ చేసింది

"హల్లో! నేనండీ రాఘవమ్మను."

"ఏమిటి విశేషాలు?" అవతలనుండి లక్ష్మీపతి గొంతు.

"మధ్యాహ్నం యింటికివస్తానన్నారు. రాలేదు. ఈ దినం నా పుట్టినరోజని చెప్పాను. మరచిపోయారా?" నిష్ఠూరంగా అడిగింది. అలా అడుగుతున్నప్పుడు

రాఘవమ్మ గొంతు జీరబోయింది.

"సారీ డియర్! మరచిపోయాను."

"మరచిపోవడం మీ కలవాటేగా. పోనీ, యిప్పుడైనా వెంటనే వచ్చేయండి. భోజనంచేసి, సెకండ్‌షోకి వెళ్దాం" అంది.

"అలాగే డియర్! గంటలో వచ్చేస్తాను." రిసీవర్ని క్రెడిల్‌చేసిన శబ్దం వినిపించింది.

నిట్టూర్చింది రాఘవమ్మ.

సోఫాలోనుండి లేచి బాత్‌రూంలోకి నడిచింది. స్నానంచేసి, పట్టుచీర కట్టుకుంది.


"ఆయనతో సినిమాకెళ్ళి సంవత్సరం దాటింది." మనసులోనే అనుకుంది రాఘవమ్మ.

నౌకరును పిలిచి, మల్లెపూలు తెప్పించుకొని, మాలకట్టుకొని, జడలో పెట్టుకుంది.

గోడగడియారం "ఠంగ్....



ఠంగ్...." మంటూ తొమ్మిది గంటలు కొట్టింది.



"తొమ్మిదయింది. గంటలో వస్తానన్నారు. ఇంకా రాలేదేమిటి చెప్మా!" ఆలోచిస్తూ, ఫోన్ దగ్గరకువెళ్ళి లక్ష్మీపతికి రింగ్ చేసింది రాఘవమ్మ.

"సారి డియర్! బొంబాయినుండి ఫ్లయిట్‌లో యిప్పుడే మా మేనేజింగ్ డైరక్టరు వచ్చేరు. అర్జంటు సమావేశం వుంది. అందుకని...."

మరిక వినలేకపోయింది రాఘవమ్మ. విసురుగా ఫోన్ పెట్టేసింది.

వుసూరుమంటూ సోఫాలో కూలబడింది. నలగని పట్టుచీరను జాలిగా చూసుకుంది.

"పుట్టినరోజునాడైనా సరదాగా గడుపుదామంటే వీలయింది కాదు. ఎందుకొచ్చిన బ్రతుకు? సంపాదన మీద అంత వ్యామోహం వున్న మనిషికి సంసారం ఎందుకో?" కసిగా భర్తను తిట్టుకుంది.

పుట్టినరోజని చెప్పినా అతనికి లక్ష్యం లేకపోయింది. వ్యాపారం గొడవలు ఎప్పుడూ వుండేవే. సంవత్సరానికి ఒక్కరోజైనా కట్టుకున్న ఇల్లాలి ముద్దుముచ్చట తీర్చలేని మొగుడు ఎందుకు? తనను అతను లక్ష్యం చెయ్యనప్పుడు తను మాత్రం ఆయన్నెందుకు లెక్కచెయ్యాలి" మనసులో అనుకుంది రాఘవమ్మ.


నిముషాలు భారంగా దొర్లిపోతున్నాయి.

రాత్రి పది దాటింది.

ఏదో ఒక నిశ్చయానికి వచ్చిన దానిలాగా, లేచి నిల్చుంది. బద్ధకంగా వొళ్ళు విరుచుకుంది. అద్దం దగ్గరకుపోయి, నుదుటిమీద అక్కడక్కడా పడివున్న ముంగురుల్ని సవరించుకుంది.

పోర్టికోలోని ఎడం వైపు నున్న సిమ్మెంటు బెంచీ దగ్గరకు నడిచింది రాఘవమ్మ.

మైల



బెంచీమీద కునికిపాట్లు పడుతున్నాడు డ్రయివరు మస్తాను.

వెన్నెల కాంతిలో డ్రయివర్ని నిముషంపాటు తదేకంగా చూసింది. కండలు తిరిగిన శరీరంతో, పులిమీసాలతో చిన్నసైజు వస్తాదులాగు వున్నాడు మస్తాన్.

అతని ఆకారాన్ని చూసి, చిన్నగా నవ్వుకుంది. మస్తాన్ భుజంమీద తట్టింది. ఉలిక్కిపడుతూ లేచాడు మస్తాను. ఎదురుగా రాఘవమ్మ అపర రతీదేవిలా నిలబడివుంది.

"మీ అయ్యగారు మీటింగ్‌కి వెళ్ళారట. నా వొక్కదానికి యింట్లో పడుకోవడానికి భయంగావుంది. తోడుగా రారా" అని పిలిచింది.

సుపరిచితమైన ఆ పిలుపులో అంతర్యాన్ని తెలిసిన డ్రయివర్ మస్తాన్ హుషారుగా, రాఘవమ్మగారివెంట పడగదిలోకి నడిచాడు.

మర్నాడుదయం——

"మా నాన్న వున్నాడండీ!" అంటూ వచ్చిన పదేళ్ళ కుర్రవాడ్ని చూసి ఆశ్చర్యపోయింది రాఘవమ్మ.

ఆ కుర్రవాడే క్రిందటిరోజు గుడిదగ్గర తన మడిని మంటగలిపాడు. మైల పడడంవలన తను గుడిలోకి వెళ్ళలేకపోయింది.

"మీ నాన్న ఎవర్రా!" ప్రశ్నించింది.

"మస్తానండి" అన్నాడు, జారిపోతున్న నిక్కరును పైకి లాక్కుంటూ.

కుర్రవాడి మాటలకు అవాక్కయి నిలుచుండిపోయింది రాఘవమ్మ. □

జ్యోతి.

వీరయ్య యెవ్వరినీ మాట్లాడవద్ద న్నట్లుగా సౌజ్ఞచేశాడు. అతను కళ్ళు మూసుకుని, పై మీద ఉత్తరీయాన్ని చింపి ముడులు వేస్తూ, మౌనంగా మంత్రో చ్ఛారణ చేస్తున్నాడు. కొన్ని నిమిషాల తర్వాత జ్యోతి కళ్ళు ఆశతో మిల మిల మెరిశాయి. రాము శరీరంలో చలనం కన్పించింది. ఆ దంపతుల కళ్ళలో కృత జ్ఞతా దీపాలు వెలిగాయి.

ఊరు ఊరంతా వీరయ్య ప్రతిభను పొగిడారు.

విజయగర్వంతో వీరయ్య కదిలాడు.

* * *

"జ్యోతీ! స్కూలుకు టైమవుతోంది. నువ్వింకా కదలవేం!" అడిగాడు రాము, స్కూలుకు బయలుదేరుతూ, ఆప్యా యంగా. పాము కాటు తర్వాత వారం రోజులకుగానీ వాడు కోలుకోలేదు.

"నేను బడి మానేసాను బావా!" అంది నిర్లిప్తంగా, జ్యోతి.

"ఏం? ఎందువలన!" అడిగాడు ఆశ్చర్యంగా.

జ్యోతి సమాధానం చెప్పకుండానే తల వంచుకుంది..

"అవున్రా! అది చదివిన చదువు చాలు. ఇంట్లో పనులు యెవరు చేస్తారు. అది రాదు. నువ్వెళ్ళు బాబూ!" అంది నాగమ్మ ఆప్యాయంగా.

ఇంతకాలం ఇంట్లో యెవరు పనులు చేశారో రాముకు అర్థం కాలేదు.

స్కూలు ఊరవతల వుంది. తనూ, వెళ్ళి తిరిగి సాయంకాలం పొలాల మధ్య నుండి, మామిడితోట పక్కనుండి ఇంటికి వచ్చేవారు. ఆ రోజు జ్యోతి వుండబట్టే తోటలో పొక కాటుతో పాము బారినుండ తప్పించుకున్నాడు. జ్యోతి లేకుండా స్కూలుకు వెళ్ళడం రాముకు యిష్టం లేకపోయింది. నాగమ్మ రాముా వాలకం కనిపెట్టింది. అప్పుడే అభిమానాంకురాలు, అప్యాయతలు వాళ్ళ హృదయాల్లో మొలకెత్తుతున్నాయి.

"కావలిస్తే సాయంకాలం స్కూలు విడిచిపెట్టగానే జ్యోతిని పంపిస్తాను ఇద్దరూ కలిసి ఇంటికి వద్దురుగానీ" అంది అనునయింపుగా. రాము అయిష్టంగానే కదిలాడు.

మరుక్షణంలో నాగమ్మ రౌద్ర మూర్తయింది.

"పోవే పాపిష్టిదానా! సాల్లోకెళ్ళి పిడకలు చరువు" అరిచింది. జ్యోతి మారు మాట్లాడకుండా తల వంచుకుని వెళ్ళిపోయింది.

నాగమ్మ, సాంబయ్యలది అంతగా లేమి సంసారంకాదు. ఒక ఎకరా భూమి, స్వంత సేద్యం, రెండు పాడి గేదెలు. ఇరుగు పొరుగులకు నీళ్ల కలిపిన పాలమ్మి నాగమ్మ తెలివితేటలతో సంసారాన్ని చాక చక్యంగా నడిపించుకుని వస్తున్నది.

"ఏమిటే కాబోయే కోడలకి ఇప్పట్నించే అన్ని పనులు నేర్పుతున్నావేమిటి?" అన్నాడు సాంబయ్య పరిహాసంగా పై మీద నున్న కండువాను దులుపుకుంటూ. నాగమ్మకు విపరీతమైన కోపం వచ్చింది.

య్యసతండ్రి అంటే చాలా గొప్పవాడని నమ్మకం తనుకూడా పెద్దవాడయాక అంత గొప్పవాడూ అవుతాననీ, అవాలనీ అనుకునేవాడు

"ఏముంది! అందరిదగ్గరా వినయంగా ఉండటం! జాగ్రత్తగా మర్యాదగా గెడ్డాలు గీయటం! రాత్రిళ్ళు కాళ్ళు పట్టడం! ఏడాదీ తిరిగేసరికి రావాల్సిన జీతంగింజలు ఇంట్లో కాళ్ళముందుంటాయి! పెళ్ళీ పేరంటం వస్తే రూపాయో అర్థో మిగుల్తాయి పంట రోజుల్లో పొలాలకిపోతే మాంచి భారీగా జోకట్ట పనలు కట్టుకొనిచ్చేవారు తండ్రిని గానుగాటల్లో తువ్వాలు తడుపుక్కూర్చుంటే నాలుగు వీశలకు తక్కువ లేకుండా బెల్లం పెడతారు తండ్రి భారీ మనిషి, గనక పెద్ద మోపు పట్టుకొచ్చేవాడు తనూ శక్తిమేరకు తెచ్చుకుంటాడు

యిలా సాగేవి ఎర్రయ్య ఆలోచనలు

ఎర్రయ్యకు పెళ్ళి తలపెట్టాడు రామయ్య ఉన్న దాంట్లో ఘనంగానే చేసాడు ఉంపుడుగత్తెకూడా పెళ్ళికి వచ్చి సాయంచేసింది తన యింటికివచ్చి తన కొడుకు పెళ్ళిలో పూసుకునీ రాసుకునీ తిరగటంతో రామయ్య పెళ్లానికి తిక్కరేగింది ఆమెనోటి ధాటి చివరకు సంసారంలో పెద్ద కోలాహలాన్ని రేపింది

ఎర్రయ్య కొత్తగా వచ్చిన పెళ్ళాం మోజులో వున్నాడు ఆమె పడుకునుంటే చూస్తూ వుండిపోయేవాడు ఎట్టబెరుపు తనో నల్లటోడు అయితేనేం? అది తన సొంతం అతనికి గర్వంగా కోరికగా ఉండేది అప్పటికి అతనికి పదిహేడో ఏడు ఆమెకు పధ్నాలుగు.

పెళ్లాం ధాటికి తట్టుకోలేక ఉంపుడుగత్తెను తీసుకొని ఎటో వెళ్ళిపోయాడు రామయ్య

ఒక్కసారి బరువు బాధ్యతలన్నీ ఎర్రయ్య నెత్తిమీద పడ్డాయి ఊరంతటికీ తల్లో నాలికయిపోదామని అందరితో మంచిగా ఉండాలనీ మనసులో ఉబలాటం ఐతే వాడి అమాయకత్వం తల బిరుసుతనంగా ఉండేది వీటన్నిటికీ మించిన లోపం ఒకటుండేది

క్షురకర్మకూడా ఒక కళ మెట్లుపెట్టకుండా తల గొరగాలి మీసం అందంగా మలచాలి గెడ్డం గీస్తుంటే మండకూడదు ఎదుటివాళ్ళకు యీపని చేస్తుంటే విసుగెత్తకూడదు అందుకు కబుర్లు చెప్పాలి అంత ఆత్మీయంగా దగ్గరగా కూర్చున్న మనిషి చెప్పే కబుర్లు ఒకేరకంగా ఉండకూడదు కొద్దిగా వ్యక్తిగతంగా ఉండాలి కొత్త ఆలోచలను సృష్టించేవిగా ఉండాలి నవ్వితే గెడ్డం తెగుతుంది అందుకని కాస్త సీరియస్‌గా మరీ నవ్వు వచ్చేట్టుగా కాకుండా ఉండాలి ఇటువంటి కళలో ఎర్రయ్య నిష్ణాతుడు కాడు సరికదా కనీసపు ప్రవేశంకూడా లేనివాడు

ఎలాగయినా అవుననిపించుకోవాలని శ్రమ తీసుకునేవాడు అది బోరుగా ఉండేది కంగారుపడి తొందరపెడితే "తిరుపతిమెట్లో", పంపర పనసకాయడిప్పో తయారయేవి హిట్లరు మీసం ఒకవేపు, మరోరకం మీసం మరోవయిపూ ఏర్పడేవి దాంతో చేయించుకునే వాడికి

చిర్రెత్తుకు వచ్చేది కాఫీడబ్బులు మాట దేవుడెరుగు, మస్తుగా చివాట్లు దొరికేవి రోజూ అందరి యిళ్ళూ చూడలేకపోయే వాడు క్రమక్రమంగా ఒకరొకరూ నౌకరీ లోంచి తీసేయసాగారు

అప్పటికి పద్దెనిమిదేళ్ళు నిండాయి అతనికి తండ్రి ఎందుకు గొప్పవా డయ్యాడా అని ఆలోచించేవాడు ఎప్పుడూ పట్నం వెళ్లేవాడు తండ్రి అస్తమానూ కోర్టు అనేవాడు అయినా ప్రతివాళ్ళూ విసుక్కునే వారే కాని ఎవరూ పనిలో నుంచి తీసేసేవారు కారు అలాంటిది కాస్త ఆలస్యంగా వెళ్తే 'మా గెడ్డాలు మేమే గీసేసుకున్నాం పొమ్మంటున్నారు.

పంటరోజుల్లో పొలాలకు వెళితే కాళ్లు పట్టమనేవారు పడుతూ కూర్చునేవాడు అడక్కుండ అమ్మయినా పెట్టదన్న విషయం ఎర్రయ్యకు అర్థమయ్యేదికాదు ఎంతోకాలం నుంచీ వస్తున్న వార్షికం గదా యివ్వటం ఎలా మానుతారనుకొనే వాడు హక్కుకూడా నోరు విప్పి అడి గినా అమలు జరుపబడటం కష్టమని అతని లాంటి వాళ్ళకు ఎలా తెలుస్తుంది? చెట్లు కాయలు కాసినట్లుగా పెద్దవాళ్ళు నీతిగా ఉంటారనుకునేవాడు

సగానికి పైగా లోగిళ్ళలో అతనికి ఉద్వాసన జరిగింది మిగిలిన యిళ్ళలో జీతం గింజలుబకాయిపెట్టే రకాలు కొన్ని! నాలుగురాళ్ళు వచ్చేటప్పుడు ఒకరిద్దరు యివ్వకపోయినా అనేదికాదు ఒకటికి రెండుసార్లడిగితే 'ఏ రేజరో సాయం చేసుకుంటాం! పొమ్మ నేవారు

ఎర్రయ్యకు తండ్రి వార్తలు అప్పు డప్పుడు తెలిసేవి ఇదమిద్ధంగా ఫలానా చోట ఉన్నాడంటే వెళ్ళి కడుపో కాళ్ళో పట్టుకుని తీసుకొద్దామనుకొనేవాడు ఒకరు చెప్పిందానికీ మరొకరు చెప్పిందానికీ పొంతన వుండేదికాదు దాంతో చిర్రెత్తు కొచ్చి తల్లిని రోజూ తిట్టిపోసేవాడు

"ఎదవనాయాలా! నీ నోరడిపోనూ! నీ పోరు పడలేకే గందే మారాజులాంటి మనిషి దూరపై (పోయాడు "

"యీనలేని గొడ్డు ఊరంతరిపిందంట కానీ సేరెయ్యటం రాదు నాలుక్కాళ్ళట్టు కుంటం రాదు! యెదవ మొకం ఏసుకుని పొద్దత్తమానూ దాని మొకం సూత్తా కూకుంటావు నన్నంటన్నావంట్రా" తల్లి ఎగిరేది

అలసిపోయేదాకా తిట్టుకుని ఎర్రయ్య గదిలోకి పోయేవాడు అతని తల్లి నులక మంచం వాల్చుకుని తిట్టుకుంటూ మొత్తు కుంటూ కూర్చునేది


పూతమీదున్న మామిడిచెట్టులా ఏపుగా ఎదిగింది ఎర్రయ్యభార్య ఆమె వయసు శరీరాన్ని నిగనిగలతో నింపేసింది అత నికి బ్రతుకులో ఆనందపడే విషయం పెళ్ళాం మాత్రమే అయింది

'చిన్న బడ్డీ లెగదీస్తాను సూస్తూండు!' అంటూండే వాడు

అతని కలలనిండా కుషన్ సీట్సుతో రివాల్వింగ్ చైర్స్, పెద్దపెద్ద నిలువెత్తు బట్టలు విప్పుకున్న ఆడవాళ్ళ ఫొటోలు! ఫేన్సు! షేవింగ్ మెషీన్! పదిమంది పనివాళ్ళు!

ఆ కలలెలా నెరవేరుతాయో అర్థ మయేది కాదు ఉన్న ఆస్థి యిల్లు అది కూడా ఆ పల్లెటూళ్ళో ఎవడు కొంటాడు? కొంటేమాత్రం ఎంత ధర పలుకుతుంది?

మద్యనిషేధం వస్తే



అయినా యిల్లిమ్మేసి ఎక్కడుంటాడు? ఎర్రయ్యకు బ్రతుకు చీకటిగా ఉన్నట్లుండేది.

నూకరాజు కొంచెం వున్న రైతు. ఉమ్మడికుటుంబం కావటంవల్ల ఊళ్ళో మంచికీ చెడ్డకీ ముందుండటానికి సావకాశం వుండేది. చాలాకాలం అతని తండ్రి పంచాయితీ ప్రెసిడెంట్‌గా వుండేవాడు. పోటీలు రావడంతో ఎలక్షన్ల జోలికి పోవటం మానేసాడు. నూకరాజు తండ్రులు ఆరుగురు. పెద్దతని పెద్దకొడుకు అతను. గారాబంగా పెరగటంవల్ల అనుకున్నవన్నీ జరగాలని పట్టుదల హెచ్చు.

ఆ యేడు ఎలక్షన్లు దగ్గరపడ్డాయి.

"మీ వంశమేటి? కులవేఁటి? యిన్నాళ్లు ఊరంతటినీ యిటుదటుసేసీ ...అటుదిటు సేసీ యేలాడు మీ అయ్య. ఈనగాపి నక్కలపాలు సేసినట్టు ఓ కొలిక్కి దెచ్చిన వూరుని....ఎవుడో గందోలిగాడు తెగటంతోటే. పదివాడి కాగ్గేసీ సతికిలబడిపోయాడు! మంచికో చెడ్డకో ఆ మారాజొగ్గేత్తే మా తరం ...అంతటోడి కడుపున బుట్టి నువ్వూరుకుంటావేంటి నూకరాజూ! తెగు తెగహే! అసలు యీ పంచాయితీ పెసిడెంటుగిరీ మీ లోగిలి దాటరాదు. అది నీ కులం హక్కు. మా వందరం నీ ఎనకే కొమ్ముకాత్తాం! నీ జనవఁహక్కును నువ్వే కాసుకోవాలి." అంటూ రేపెట్టారు కొందరు చిన్నపెద్దలు.

నూకరాజు లేచాడు. వయసలాంటిది. తండ్రి అన్నాడు.

"బాబా! పదివెక్కాలంటే మంచి కాదురా కావల్సింది. కులం! ఆ పయిన సొమ్ములు. నిజవేఁ! మనం ఓపాలి యీ

పూరినేలినోళ్ళవే! అయితే ఏం? యీ పూళ్ళో మన బలగం తక్కువ! ఆళ్ళు మూడొంతులు న్నా రూ శ్శో! ఆళ్ళ ని యిడగొట్టినన్నాళ్ళూ మనదే రాజ్జెం! ఆళ్ళొకటయ్యిపోయారు! అనూపానూసూసి యెవసాయం సెయ్యమన్నారు. ఊరికే రెపరెపలాడితే ఒరిగేదేటంట?"

నూకరాజు వినలేదు.

ఊళ్ళో దుమారం లేచింది. ప్రచారం మొదలయింది.

ఎర్రయ్య యింటికెదురుగానే నూకరాజు లోగిలి. ఓమారు గెడ్డం గీస్తుంటే తెగింది. నాలుగుతన్ని తగిలేసాడు ఒంట్లో కండలు పూళ్ళో భూములూ వున్న నూకరాజు.

అతని ప్రత్యర్థి రాఘవయ్య. ఆ యింట్లో ఎర్రయ్యకు యింకా పూర్తిగా ఉద్వాసన జరగలేదు. ఈలోగా ఎలక్షన్లు రావటం రాఘవయ్య పార్టీ వాళ్ళ కంటిలో ఎర్రయ్య పడటం జరిగింది.

"వద్దు బాబయ్యా! పెద్దోళ్ళ యవ్వారాల్లోకి నన్నీడసమాకండి" వాళ్ళావేళ్ళా బడ్డాడు ఎర్రయ్య.

చెప్పిచెప్పి ఆఖరున తురుపాసు ఉపయోగించాడు రాఘవయ్య.

"అందుకేగదంట్రా ...పూరుపూరంతా యెర్రెదవా అంటన్నది ... ఎలాంటోడి కడుపున బుట్టావురా! అసల్నాకు తెలకడుగుతానూ .. నిన్నసలు మంగల్రామయ్యకే కందంట్రా మీ అమ్మ! ఛాఛా! ఎదవ బయ్యం ...ఎదవ బయమని"

ఎర్రయ్యకు పౌరుషం తన్నుకొచ్చింది. మంగలి రామయ్య కొడుకు తను! చాలా గొప్పోడి కొడుకు! తండ్రి పేరు నిలబెట్టాలి.

"ఏం సెయ్యాలో సెప్పండి."

"అద్దిగద్దీ మాటంటే! ఎలాగయినా రావయ్య కొడుకు రావయ్యకొడుకే...!"

ఎర్రయ్య చెయ్యాల్సింది నూకరాజు ఇంటికి రాత్రివేళలో ఎవరెవరొస్తున్నదీ ఆరాతియ్యటం! వీలయితే ఎవరికయినా ఏమయినా ముట్టితే తెలుసుకోవటం! అతనికా పని ఏమంత కష్టంగా తోచలేదుకాని పెళ్లాన్ని విడిచిపెట్టి రాత్రంతా ఎదుటిల్లు చూస్తూ కూర్చోవటమే పెద్ద కష్టమనిపించింది.

ఎలక్షనయిపోయింది.

నూకరాజు చిత్తుగా ఓడిపోయాడు.

అతని యింటిముందు ఎర్రయ్యయింటి వద్ద గెలిచిన పార్టీ పూరేగింపు ఆగింది. కావల్సినవాళ్ళకి ఎర్రయ్య యింట్లోంచి మంచినీళ్ళందాయి. ఓడిపోయిన వాళ్ళకి ఉప్పందింది. ఊరేగింపు సాగిపోయింది.

రాత్రయింది. ఊరు సద్దుమణిగిండ నూకరాజు మొట్టమొదటిసారి తాగాడు. "ఇంత బతుకూబతికి .." అనుకున్నాడు. "ఊరంతా కలపి మంచోడి కన్నేయం సేసింద"ని అరిచాడు. బోనులో పెట్టిన పులయిపోయాడు. ఆ సమయంలో అతని చెవిన ఎర్రయ్య విషయం పడింది. ఆకలిగొన్న ప్రాణికి అందిందే తడవు . న్యాయం అన్యాయం అన్నవేలేవు.

ఎర్రయ్యకు పిలుపు వచ్చింది. నూకరాజు ముందు దోషిగా నిలబడ్డాడు.

"ఎరా .!యెర్రినాకొడకా! నాకాళ్ళట్టుకుంటే ఆ యెదవిచ్చే పాటియ్యనంట్రా..! నాలోగిలికెదురుగ్గా ఉంటానే నాకే ఎసరెడతావంట్రా !"

"నాకేటీ తెల్దు బాబయ్యా!" ఎర్రయ్య

దొకచే మాట

నీ తాత మా తాత కాళ్ళట్టాడు. నీ బాబు మా బాబు కుడిభుజంలా మసిలాడు. మద్దెంతరంగా నీకీ పుండెందుకు పుట్టింది. ఆళ్ళేటి సెప్పారు? ఏటన్నారు?" అనున యంగా అడిగాడు.

ఎర్రయ్యకు బుర్ర తిరిగిపోయింది. 'అవును మరి అందరవూఁ యీ ఇంటి ఉప్పు తిన్నోళ్ళమే! ఆయేల ఈ బుద్దేటయి పోయింది?' ఏమనాలో తెలియక వూరు కొన్నాడు.

నూకరాజు కలబడి నాలుగు బాదాడు ఎర్రయ్యను. 'పోరా లంజికొడకా!' అని మెడబట్టుకు బయటకు గెంటేసాడు.

జరిగిందంతా రాఘవయ్య గుంపుతో చెప్పాడు ఎర్రయ్య. నలుగురూ నాలుగు మాటలన్నారు.

"ఏద్దో సెప్పి నచ్చజెప్పుకోవాలగాని, ఆళ్ళతో కయ్యావఁడి మాకాడి కొస్తే మా వేఁటి సెయ్యగల్డం? నిన్నెనకేసుకుని ఆడింటిమీద కెగబడలేంగందా . .!!"

"పవురుసం లేనెదవ! మాతో రాగూ డదా? నోరూ వాయీ లేనాడి నట్టుకొని తన్నాడు. "

"అయ్యిందేదో అయ్యిందేటి సేస్తాం మరి! ఈసుట్టు ఆడు పిలిస్తే యెల్లమాక"

ఆఖర్నిరాఘవయ్య అన్నాడు. "పోన్లేరా ఎర్రయ్యా! ఈ పాలేటయినా అయితే నా కొచ్చి సెప్పు. సెయ్యాల్సిందేదో సేద్దారి. కొట్టినెవదన గట్టిగానయినా కొట్టలేదు .. డాక్ట్రు సరిటిపికెటట్టు కొని కోరుటుకెళ్ళి పోదుం

ఆ నోటా యీ నోటా ఎర్రయ్య ఎదుటి పార్టీకు సాయపడటానికి కారణం నూక రాజుకు చేరింది యెదవన్నర యెదవన్నర యెదవ నాయాల . . ! పళ్ళు పటపటా కొరికాడు. "నీ బాబేకన్నాడంటే అబిమానం వచ్చిందంట ..రా!"

అతనలా అనుకుంటున్నప్పుడేమసాలా సామాను నూరటానికి పయికొచ్చింది ఎర్రయ్య పెళ్ళాం. ఎర్రఎర్రగా యెదిగి పిటపిటలాడుతున్న యవ్వనం ...కవ్విస్తు న్నట్లయింది. రోజూ చూస్తూనే వున్నా ఆ రోజే కొత్తగా చూస్తున్నట్లుంది.

"నా కొడకా! నడీదిలో నీ పెళ్ళాన్నట్టు కొచ్చి ఏదయినా సేస్తే ఎవుడ్రా అడ్డ వొస్తాడు?"

అర్ధరాత్రయింది.

భార్యను చుట్టుకున్న చేతుల్ని ఎవరో విడదీస్తున్నట్టయి లేచాడు! అంతా చీకటి! అయోమయం! ఎవరో అటూ ఇటూ నించున్నారు. ఒక్కమారుగా ఏదో అన్యాయం జరిగి పోతున్నట్లయింది.

"ఓర్నాయనోయ్" అంటూ అరిచాడు. అతని నోటిని రెండు చేతులు బలంగా మూసేసాయి. రెక్కలు విరిచి పట్టుకు న్నారు. అరిచాడు! తన్నుకున్నాడు!

నూకరాజు తాలూకు పశువులదొడ్డిలోకి యీడుచుకు పోయారు ఎర్రయ్య పెళ్ళాన్ని.

ఎర్రయ్యను విడిచిపెట్టారు. పరుగు పరుగున ఆ అర్ధరాత్రివేళ పిచ్చివాడిలా పరిగెత్తుకుంటూ వెళ్ళి రాఘవయ్య ఇంటి తలుపులు దబదబా బాదాడు.

చుట్టూ మూగిన జనంతో చెప్పుకుంటు న్నాడు! ఏడుస్తున్నాడు వీధిదీపం తాపీగా వెలిగింది దాని వెనకే మరికొంచెం సేప టికి ఆ తలుపులు తెరుచుకున్నాయి

"బాబయ్యో! నా కొంప మునిగి

పోయింది! నా యాలి నెత్తుకుపోయారు" లోపలకు జొరబడ్డాడు ఎర్రయ్య. రాఘవయ్య కాళ్లు చుట్టేసాడు.

పోగుబడిన జనం "ఘోరకలి...." "అన్నేయం" అనుకుంటున్నారు తమలో తాము.

బనీను పక్క జేబులోంచి చుట్టతీసి నోట్లో పెట్టి; మొదలు కొరికి తుపుక్కుమని ఉమ్మాడు రాఘవయ్య.

"ఏట్రా! ఏటయింది"

"యింక్కేటవుద్ది బాబయ్యా! నాబారియా నెత్తుకునెళ్ళిపోయారు. లెగండిబాబయ్యా!"

"నువ్వేటి సేస్తన్నావ్‌రా?"

"ఏటి సెయ్యగల్ను రా దేవుడా! నన్నిద్దరు పట్టేసుకున్నారయ్యా! దరమపెబువ్వి లెగుబాబయ్యా! దాన్నిడిపించుబాబయ్యా!"

"బలే సిక్కు తెచ్చావురా ఎర్రయ్యా. ఆడింటి మీదకెళ్ళితే రేప్పొద్దు కోరుటులో యేటి సెప్పుకుంటాం" ఆలోచిస్తున్నట్లన్నాడు...

"నువ్వే అలాగంటే నాకు దిక్కేటయ్యా! నా బతుకేటయి పోవాలయ్యా."

పక్కనున్న వోళ్ళంతా పదండెల్దామన్నారు రాఘవయ్యతో. అతను కదెక్కలేదు. నాన్చేసాడు.

"ఓ పని సెయ్యరా!" ఆఖరున అన్నాడు.

"???"

"ఇదిగో! యీకత్తి పట్టుకెళ్ళు. అడ్డుబడి నోణ్ణల్లా నరికేయ్. కోరుటులో నాన్చూసుకుంటాను .."

అడుగు పొడుగుంది కత్తి! పదునుగా రక్తం కావాలని అరుస్తున్న కాళికాదేవి నాలికలా వుంది. ఎర్రయ్య తన ముందున్న కత్తిని చూశాడు. ఏడవటం మానేశాడు. తండ్రి గొప్పతనం; చాకచక్యం తన అమాయకత్వం అప్రయోజకత్వం అన్నింటినీ ఒకేఒక్క వేటున తెగనరికి పారెయ్యాలి ...! అతని రెండు పిడికిళ్ళూ కత్తిపిడిమీద బలంగా బిగుసుకున్నాయి. చివ్వున రాఘవయ్యవైపు తిరిగాడు.

"నువ్వయినా ఆడయినా మీకున్న దాంతో ఒకళ్ళనొకళ్ళు నరుక్కోని సవ్వలేక నాలాంటెర్రెధవల్నుసి గొలిపి యినోదం సూస్తారంట్రా. మీరంతా ఒక్కటేరా! ....నాకులాంటోళ్ళెర్రెదవలవబట్టె గందరా మీయాటలు ..." మాటలు పూర్తికాకముందే కత్తి రక్తపు పారాణి పూసుకుంది.

రాఘవయ్య సగంతెగిన చేతిని పట్టుకొని 'అయ్యో' అంటూ కూలబడ్డాడు.

"నా కొడకల్లారా! ఎవ్వరడ్డమయిన పుచ్చెలెగిరిపోతాయ్."

అరుస్తూ ఎర్రయ్య చేతిలో కత్తితో ఎక్కడో కోడికూస్తున్నవేళ సూకరాజు ఇంటివయిపు పరిగెత్తాడు.

అతని ముఖంమీద పడిన ఎర్రటిరక్తం చుక్క భూతాల్నించి; దయ్యాల్నించి రక్షించడానికి వాళ్ళమ్మ పెట్టిన అమ్మోరి బొట్టులా మెరిసింది. □

ఈ నగరం

ఈ నగరానికి నిద్రలేదు
రాత్రిళ్లు శాంతిలేదు
పగలు ప్రశాంతి లేదు
ఎప్పుడు విశ్రాంతి లేదు
ఈ నగరంలో వున్నాయి క్లబ్బులు
ఇచ్చట లేవు క్యాబరే డ్యాన్సులు
ఇక్కడ వున్నాయి వుద్యానవనాలు
వీస్తుంటవి వెచ్చటి పవనాలు
ఈ చెట్లకు కావలసింది కాదు నీరు
వీటికి కావలసింది మాత్రం నీరు
ఈ నగరం మధ్యలో ప్రవహిస్తున్నవి మూడు కాలువలు
అవి మానవ మలమూత్రాలకు నిలయాలు
మాకున్నవి జూద గృహాలు
ఇక్కడ వున్నారు ద్రౌపది వుస్తె తాకట్టుపెట్టిన ధర్మరాజులు
ఈ నగరంలో వున్నాయి పరిశ్రమలు
ఈ యంత్రాలు మానవ శరీరాలు
వీటికి లేవు పెద్ద పెట్టుబడులు
వీటికి కావలసింది చిన్న తాటాకు దడులు
మాకు వున్నాయి పెన్సిలిన్ ఫ్యాక్టరీలు
మాకున్నారు డిగ్రీలేని డాక్టర్లు
ఈ నగరంలోని హెూటళ్లలో లేదు శుచి
అంతకుముందే లేదు పదార్థాల్లో రుచి
మాకున్నది పెద్ద మ్యునిసిపాలిటీ
దీనికేమున్నది క్వాలిటీ
మురుగు కాలువలు దీనికున్న స్పెషాలిటీ
రోడ్లమీద శూకర సంచారం దీని నావెల్టీ
ఈ నగరంలో అన్నిటిలో వుంది కత్తీ
ఇది స్ఫురణకు వస్తే కనబడుతుంది ఎంతో వెల్తి
ఈ నగరంలో పెద్ద పెద్ద గోతులున్నాయి
అంతు తెలియని అగాధాలున్నాయి
మీరు జాగ్రత్తగా పయనించండి
అజాగ్రత్తగా వుండకండి
కాలు జారితే కనపడరు

పడిన తరువాత మీ మొర ఎవరు వినరు
ఈ నగరంలోని నగ్న సౌందర్యాన్ని చూశారా?
భగ్న ప్రేమికునిలా కూర్చున్నారా?
ఇక్కడ వున్నారు లేపనం అయిపోయిన ప్రవరాఖ్యులు
ఇంటికి వెళ్ళలేక ఇరుకున పడ్డ జవరాండ్రు
ఈ నగరానికి నిద్రపోవటానికి కావాలి పెథిడ్రిన్
నా నిద్రాభంగానికేదైనా చెప్పండి మెడిసన్
ఉత్తర ధృవానికి దక్షిణ ధృవానికి ఏమిటి సంబంధం?
నాకు ఈ నగరానికి అదే అనుబంధం
పంటలకు ప్రసిద్ధి ఈ నగరం
ఈ నేలలో పండుతుంది బంగారం
పందొనిమిదివందల నలుబదిరెండులో
క్విట్ ఇండియా మూమెంట్‌లో *
మొట్టమొదట రైళ్లు తగలబెట్టింది ఈ నగరంలో
ఈ నగరం పేరు వినబడింది బెర్లిన్ మహానగరంలో
కవులకు రచయితలకు ఇది పుట్టినిల్లు
ఏ ఒక్కరకూ లేదు ఇక్కడ స్వంత యిల్లు
అంటే వీళ్ళంతా లేరు ఇక్కడ వాసం
ఏర్పరుచుకున్నారు మహానగరాలలో నివాసం
మేటి నటులంతా ఇక్కడివారే
సాటివారిలో మీసం మెలిపెట్టి గెలిచినవారే
శాంతిదూత గాంధిమహాత్ముని అంచనాలకు మించిచేసిందీ
నగరం
రాష్ట్రాన్ని చీల్చటానికి మొట్టమొదట రక్తపు మడుగులు
చిమ్మిందీ నగరం
సమైక్య రాష్ట్రం కోసం బాంబులు పడుతుంటే గొడుగులు
పట్టిందీ నగరం
సమైక్యతకై అనైక్యతతో చెడుగుడు లాడిందీ నగరం
ఈ నగరానికున్న మంచి పేరు
దీన్ని అచ్చు వేసి చెడగొట్టకండి మీరు

—ఇ. ఎల్. నారాయణ

కాని నిలుపుకోగలిగినంత గొప్పదికాదు ప్రాణం.

"ఏ బరువు, బాధ్యతలూ లేకుండా సుఖంగా మొగుడి నీడన బతక్కుండా స్వేచ్ఛే, స్వతంత్రమో అని ఏడుస్తా రెందుకూ?" అంటారు కొందరు.

అవును. మొదటినుండి ఆడది మొగాడి నీడలాగే బతుకుతోంది. మరి పురాణ యుగంలోకూడా గార్గి, మైత్రేయి (ఎప్పుడూ ఆ రెండే) లాంటివాళ్ళు తమంతట లాషే పేరు తెచ్చుకోలేదా అనొచ్చు. నీడ ఎప్పుడూ ఒక్కచోటే పడదు కొన్ని సమయాల్లో మనిషికి ముందూ పడుతుంది. వెనకా పడుతుంది. ముందు పడినంత మాత్రాన అది మనిషిని వెనక్కితోసేసి తను ముందుకు పోలేదు. అదే మగాడి ధీమా. అవసరమనుకుంటే నీడను మళ్ళా వెనక్కి నెట్టెయ్యగలడు. మరీ బరితెగిస్తే అసలా నీడనే మాయం చెయ్యగలడు. ఇలా యీ నీడ మగాడి వెనక యీ లోకంలోనే కాదు. పర లోకాని క్కూడా వెళ్ళింది. దానినే అప్పటి మగవాడు ముద్దుగా "సతీ సహ గమనం" అని పిల్చుకున్నారు.

రేపు అనే మాటకి అర్థం తెలీని ఆడది యీ ఆత్మార్పణను ఆనందంగా స్వీకరించింది. యీ ఆత్మార్పణే తన కష్టాలకి అంతం అనుకుంది. అందుకే 'అబల' అని చెరగని ముద్ర వేయించుకుంది. ఈమె అబలత్వమే తన బలం అనుకున్నాడు మగవాడు. అదే తన గొప్పతనంగాను, మంచితనంగాను భావించేడు, చెప్పుకున్నాడు.

"పేద-గొప్ప" "మంచి-చెడు" యీ రెంటికీ బలం వుంది.

బలం వున్నవాడే బుద్ధిమంతుడను కోవడం పొరపాటు.

ఆడది 'అబల' అని మగవాడు ఎంత ఎత్తెగిరి అరిచినా, ఆమె చేజారిపోతుందేమోనన్న భయం అతన్నెప్పుడూ వెన్నాడుతూనే వుంది. అందుకే ఆమె ఆత్మార్పణని అలుసుగా తీసుకొని ఆమెని నైతికంగానూ, భౌతికంగానూ అగాధపు అడుగుల్లోకి తోసేసేడు. ఆవిడ అమాయకత్వాన్ని ఆధారంగా తీసుకొని మతాంతికంగా ఆకాశానికెత్తేశాడు—"స్త్రీ శక్తి స్వరూపిణి" "మాతృదేవత" వగైరా బిరుదులతో, మాతృదేవోభవ-తరవాతే పితృదేవోభవ అన్నాడు. సీతారాములు, రాధాకృష్ణులు అంటూ ఆడపేరు ముందుంచి మిమ్మల్ని ఎంత గౌరవిస్తున్నామో చూసుకోండి అన్నాడు.

దేవుడ్ని కొట్టాలంటే, అతన్నే స్తుతించి, అతని దగ్గరుండే వరాలు పొంది అతన్ని అంతం చెయ్యాలన్న దానవ నీతిని అక్షరాలా పాటించేడు.

అయితే ఆత్మార్పణ చెయ్యగల ధైర్యంవున్న ఆడది 'అబల' ఎలా బౌతుంది?

నిజమైన బలం ఆడదాని ఆత్మార్పణలోనే వుందని గ్రహించినవాడు గాంధీజీ యీ ఆత్మార్పణతోనే సత్యాగ్రహం పేరుతో బ్రిటిషు వాళ్ళమీద ప్రయోగించేడు. అంతే. ధన్‌మని స్వేచ్ఛాస్వాతంత్ర్యాలొచ్చేయి. ఎవరికి? మగవాళ్ళకి

ఎవరివల్ల? ఆడదాని నుండి నేర్చు

జ్యో

వారేం అంటారో!

అసలు కల్యాణి చిన్నప్పటినుంచీ స్వతంత్ర భావాలుగల మనిషి. ఏం మాట్లాడినా కుండ బద్దలు కొట్టినట్టు మాట్లాడుతుంది. మనసులో ఏమీ వుంచు కోదు. తనకి నచ్చని ఏ విషయంతోనూ రాజీపడే గుణం ఆమెకు లేదు. నిక్కచ్చి మనిషి. తన వ్యక్తిత్వాన్నెవరయినా కించపర్చడానికి ప్రయత్నిస్తే వాళ్ళకి తగినరీతిగా బుద్ధి చెప్పేవరకూ నిద్రపోదు.

స్కూల్లోనూ, కాలేజీలోనూ కూడా వక్తృత్వపు పోటీల్లో పాల్గొని బహుమతులందుకునేది. పాఠాలు చెప్పని లెక్చరర్లని "పట్టుకుని దులిపేసే" డాషింగ్ నేచర్ ఆమెది. ఓ పోకిరీ పిల గాడిని నడిబజార్లో నిలబెట్టి "నీకు అమ్మ లేదూ? అక్కా చెల్లెళ్ళు లేరూ?" అని కడిగేసిన ఘనత ఆమెదే.

కొంచెం ఎదిగాక, నవల్లూ అవీ చద వటం ప్రారంభించేక-స్త్రీల సమస్యలూ అవీ వంట పట్టించుకున్నాక ఆమె భావా లలో తీవ్రత మరింత హెచ్చయింది. పురుషాధిక్యతని సహించలేకపోయింది. అనాదిగా ఆడవారికి జరుగుతున్న అన్యా యాలకి కుతకుతలాడి పోయింది. తను మాత్రం అందరి ఆడవాళ్ళలాగా పరిస్థితు లతో రాజీపడిపోయి, భర్త అడుగులకు మడుగులొత్తుతూ వుండకూడదనుకుంది. తన స్వతంత్ర భావాలని కాపాడుకోవాలని గట్టిగా నిశ్చయించుకుంది.

కానీ, దురదృష్టవశాత్తు పెళ్ళయి ఏడాదికాకుండానే కల్యాణికీ ఆమె భర్తకీ మధ్య కలతలు మొదలయ్యాయి. తన వ్యక్తిత్వాన్ని ఆయన గుర్తించటం లేదనీ - తనలోని అభ్యుదయభావాలకీ, స్వేచ్ఛా ప్రవృత్తికీ అతను దోహదం చేయటంలేదనీ ఆమెకి కోపం వచ్చింది. తను స్వయంగా తీసికొనే నిర్ణయాలను ఆయన మెచ్చుకోవటంలేదని ఆమెకు రోషం వచ్చింది.

అలిగి పుట్టింటికి వచ్చేసింది. రెండో పిల్ల పెళ్ళికి దాదాపు అన్ని ఏర్పాట్లూ చేసుకున్న ఆమె తల్లి దండ్రులు "పోనీ, అమ్మాయి కాస్త ముందుగా వచ్చింది" అనుకున్నారు. నాల్రోజులు పోతే ఆ భార్యా భర్తల తగాదా సర్దుబాటవుతుందిలే అనుకున్నారు. అల్లుడికి నచ్చచెబుతూ కల్యాణి తండ్రి ఉత్తరం రాసారు. స్వయంగా వెళ్దామంటే పెళ్ళియత్నాలతో తీరికలేకపోతోంది.

ఈలోగా కల్యాణి తండ్రికి అర్జంటుగా కొంత డబ్బు అవసరమయింది. రావాల్సిన డబ్బు సమయానికి చేతికి అందకపోవటంతో గాభరా పడ్డారాయన.

బాగా ఆలోచించి, చివరకి కల్యాణితో అన్నారు: "అమ్మాయ్ .. ఇదీ సంగతి .. డబ్బు చేతికందలేదు-పెళ్ళి దగ్గర పడి పోతోంది-మీ అమ్మ గొలుసు, నీ గాజులూ బేంక్‌లో పెట్టి లోన్ తెద్దామనుకుంటు కుంటున్నాను . మీ చెల్లి పెళ్ళికాగానే అనుకున్న డబ్బు చేతికందుతుంది-లోన్ తీర్చేద్దాం-ఏమంటావమ్మా?"

కల్యాణి యిరకాటంలో పడింది.

"వారేం అంటారో నాన్నా!" అంది సణుగుతూ....

—పంతుల జోగారావు



(గత సంచిక తరువాయి)

త్రను అటువంటి మనిషే అయితే

నిన్నెందుకు తీస్తారు? మనల్నిలా స్వేచ్ఛగా మాట్లాడుకోమని లోపలి కెందుకు వెళ్తారు మనగురించి అన్నీ తెలుసు చాలా మంచి హృదయం

క్రొత్తలో అందరూ — అలాగే వుంటారు ఛాయా భగవత్కృపవల్ల అన్ని కథలలాగా నీ జీవితం వుండకూడదనీ నిత్యం నిత్యకళ్యాణంగా వుండాలనీ ఆశీర్వదిస్తున్నాను కానీ ఆత్మీయుడిగా నా సలహా — పరాయివాడిపై ఆపేక్ష ప్రదర్శించకు నీ భర్తవద్ద నా విషయాలలో ఉదాశీనంగా వుండిపో

మంచివాడివే అయితే—ఇక మీ యింటికి రాను ఈ స్నేహం యింతతో సరి—అని అన్యాపదేశంగా చెబుతున్నావన్నమాట?

ఔను అదే ఉందరికీ శ్రేయస్కరం

మంచిది పోనీ నేనే మీ యింటికి వస్తూంటాను మాట్లాడావా పొమ్మంటావా? అంటూనే బిగ్గరగా నవ్వేసింది

ఏమిటోయ్ ఏవో జోకులు వేస్తున్నట్టున్నావ్ మాకూ విన్పించు ప్రభాకరం ప్రవేశించాడు

ఏంలేదూ? రమణ చిక్కిపోతూాడు

ఈమధ్య ఆడవాళ్ళందరికీ 'డైటింగ్' జబ్బు పట్టుకుంది. ఒకవేళ తను కూడా ...." అంటూ నవ్వసాగింది.

ముగ్గురూ నవ్వుకున్నారు.

తర్వాత ప్రభాకరం గంభీరంగా మారి పోయాడు. "రెండో చెల్లెలి పెళ్ళి కుదిరింది తెలుసా? మరో నలభై వేలు కూర్చే తాపత్రయంలో వున్నాడిప్పు డతడు "

ఆ ప్రసంగం రమణకు యిష్టంలేక పోయింది.

"నీసంగతి చెప్పు. పెళ్ళయ్యేసరికి అంద రాడవాళ్ళకు మల్లేనే ఇల్లు పట్టుక్కూర్చున్నావేమిటి? ఉద్యోగం ఎందుకు మానేశావ్?"

ఛాయ చెంపలు కెంపువర్ణం తిరగగా, ఏదో పనున్నట్టు అక్కడినుండి లేచి వెళ్ళిపోయింది.

"నేను చెయ్యమన్నాను. తనకే యిష్టంలేదు" అపరాధం చేసినట్టు గొణిగాడు ప్రభాకరం. "మొదట్లో కొద్ది రోజులకని సెలవు తీసుకుంది. తర్వాత ఆరోగ్యం బాగుండక రిజైన్ చేసింది."

"ఏం ఆరోగ్యానికేం?" ఆత్రతగా అడిగాడు రమణ.

ప్రభాకరం యిబ్బందిగా కదిలాడు మాటలకు తడుముకుంటూ.

అతడిని రక్షించటాని కన్నట్లుగా ఛాయ పుట్టింటి పనిమనిషి వచ్చింది.

"అమ్మాయిగారి ఒంట్లో ఇవ్వాళ ఎలా వున్నదో కనుక్కురమ్మన్నారు అమ్మగారు. ఇవిగో పచ్చిమామిడి కాయలూ, ఉసిరికాయలూ తినమన్నారు- నోరు బాగుంటుంది. అసలు వేవిళ్ళు తగ్గేవరకూ అక్కడేవుంటే బాగుంటుం దని చెప్పమన్నారు" బడబడా వాగేసింది.

"ఆఁ. రేపు నేను తీసుకొచ్చి దిగబెడతానని చెప్పు" అంటూ "ఛాయా. చూడు—మీ అమ్మగారు కబురంపించారు" అని లోనికి కేకవేసాడు.

ఎదుటి తెరచాటునుండి ఛాయ ముఖం కన్పించీ కన్పించకుండా నిలబడి, "రేపు వస్తానని చెప్పవే అమ్మకు" అనేసి మళ్ళీ లోనికి మాయమైంది.

రమణకు పరిస్థితి అర్థమైంది.

మరో పదినిముషాలు ముళ్ళమీద కూర్చున్నట్టు కూర్చుని వచ్చేసాడు.

అతడి మనస్సంతా అల్లకల్లోలమై పోయింది.

ఛాయ కనులలో ఆ తళుకు!

ప్రభాకరం వదనంలో ఆ గర్వం!

వివాహ జీవితపు ముచ్చటలు ప్రారంభమైనాయి.

-అదృష్టవంతులు.

మనసు నిర్విరామంగా ఏడ్వసాగింది.

'ఛాయ నీకు ఆత్మీయురాలు! ఆమె అందమైన కాపురం చూచి ఏడుస్తున్నావా?' మనసును అడిగాడు.

'కాదు. ఎడారిలాంటి నిన్ను చూచే ఏడుస్తున్నాను' అన్నది మనస్సు.

'నాకేం. నిక్షేపంలా వున్నాను. అన్ని జీవితాలూ ఒక్కలా వుంటాయేమిటి?'

మనస్సును అదిలించి, ఆత్మను మభ్యపెట్టి తనను తాను సంబాళించుకుని అర్ధరాత్రికి ఇల్లుజేరాడు.

ఆవులిస్తూ తలుపుతీసిన లక్ష్మీదేవమ్మ విసుగ్గా చూచింది కొడుకువేపు.

ముక్కుతూ మూలుగుతూ వడ్డించింది.

జనప్రియ పుస్తకమాలలో:



- సత్యం-శివం-సుందరం 10 00
- విధ్యీ 6 00
- శిలలు - శిల్పాలు 9 00
- పూజారిణి 10 00
- సూర్యముఖి 7 50
- కల్పవృక్షం 6 00
- దిక్చక్రం 6 00
- నందనవనం 11 00
- బృందావనం 7 50
- దివ్యదీపావళి 7 50
- శాంతినికేతన్ 10 00
- చక్రనేమి 10 00
- శంఖుతీర్థం 10 00
- అనిర్వచనీయం 6 00
- చక్రవాకం 7 50
- భాగ్యచక్రం 9 00
- ప్రేమనగర్ 6 00
- ధర్మచక్రం 8 00
- కళ్యాణమందిర్ 6 00
- బదనిక 6 00
- చక్రభ్రమణం 6 00
- సంసారచక్రం 6 00
- కల్పన 6 00
- సుప్రభాతం 6 00
- శోభకృతు 6 00
- పెళ్ళి ఎవరికి? 6 00
- త్రేయుని శాపం 6 00

ఏలూరురోడ్డు నవజ్యోతి పబ్లికేషన్సు విజయవాడ-2

నాల్గు మెతుకులు తిన్నాననిపించి తన గదిలోనికి వెళ్ళిపోయిన అయిదు నిముషాల అనంతరం అతడికి తలిదండ్రుల సంభాషణ వినవచ్చింది.

"అర్థరాత్రివరకూ కొంపకు జేరుకోకుండా ఏం జేస్తున్నాడో అడగలేక పోయావా?" దేవయ్య భార్యను గదమాయించినట్టు అంటున్నాడు.

"బాగుంది! ఏమడగను నేను ఆడదాన్ని? ఒంటరి బ్రతుకులు అలాగే వుంటాయి అర్థరాత్రి తిరుగుళ్ళు నేర్పుతూ. పోనీ పెళ్ళిచేసుకోమంటే వినడాయె!"

జుగుప్సతో మంచం ఎత్తి దొడ్లో బాదంచెట్టు క్రిందికి పట్టుకుపోయి వేసుకున్నాడు రమణ.

'ఈ జన్మకు కాదు సరికదా—మరెన్ని జన్మలకైనా ఈ యింట పెద్దలకు పెద్దరికంతో ఆలోచించడంగానీ, హుందాగా ప్రవర్తించడంగానీ వస్తుందా?'

10

"ఎంత తాపత్రయపడినా డబ్బు సమకూర్చగలనన్న ధైర్యం లేకపోతోందమ్మా. ఆ సంబంధం వాళ్ళను కనీసం ఓ రెండేళ్ళైనా ఆగమనాలి."

వింటూనే లక్ష్మీదేవి అప్రసన్నురాలై పోయింది.

"బాగుంది, ఏదో సామెత చెప్పినట్టు-అయ్యోచ్చేవఱకూ అమావాస్య ఆగుతుందా? చక్కటి సంబంధాన్ని చెయ్యిజారనీయకూడదు."

"మన చేతిలో డబ్బున్ననాడు అంతకు మించినాళ్ళు మరోళ్ళు దొరక్కపోరు."

"ఇంతకూ ఏమంటావ్?"

"అనేదేముంది? అన్నీ నీకు తెలిసినవేగా? సుగుణ పెళ్ళికోసం చేసిన అప్పులు తీర్చటానికే రాత్రింబవళ్ళూ పుస్తకాలు రాస్తున్నాను. ట్యూషన్లు చెప్తున్నాను. ఇంకా ఏం చేయను? ఇప్పుడు క్రొత్తగా అప్పులు ఎక్కడ తేనూ? ఎవరిస్తారూ?"

దేవయ్య విసవిసా వచ్చాడు రంగంలోకి, "ఒరేయ్, ఎవడి దయాధర్మాలూ అక్కర్లేదురా, నా కాట్టే చిత్తైతుకొచ్చిందంటే ఈ కొంప కాస్తా అమ్మి పారేస్తాను."

రమణ తొణకక పోగా మరింత నిబ్బరంగా నిలబడ్డాడు. "మంచిది. నాకేం అభ్యంతరం లేదు. అదేదో త్వరగా చేయండి. అప్పుడైనా అమ్మకు మనశ్శాంతిగా వుంటుందేమో?"

"ఔన్రా. నీకే మభ్యంతరం? నువ్వేమైనా కట్టావా, సంపాదించావా ఈ యింటిని? అమ్మటానికి నీకు నొప్పెందుకు వుంటుంది?"

"మంచిమాటే అడిగారు కానీ, ఈ ప్రశ్ననే ఇంకా మీ మిగిలిన ఇద్దరు కొడుకుల్నికూడా అడిగి చూడండి."

"ఔను. రాజు బాధ్యతలు దులుపుకు పోయాడు. రంగడు ఇంకా యూనివర్సిటీ చదువుకు నీమీదే ఆధారపడి వున్నాడు. ఇక దిక్కు నీ వొక్కడివేకదా అని విఱ్ఱవీగుతున్నట్లున్నావ్?"

"అమ్మా!"

"ఆఁ! ఏమీ అబద్ధంగానీ అనలేదు నేను. అప్పులు చేశావు, అందరికీ గొప్పగా కన్పించటానికి. ఇప్పుడు తల దాచుకోడానికి లేకుండా ఇల్లు అమ్మమంటున్నావ్. లోకులు నన్నాడిపోసుకోవటానికి పెళ్ళి మానుకుని కూర్చున్నావ్. పెళ్ళి


కల్పనా ప్రొడక్ట్స
కుటుంబంలో
అందరికీ కావాలి
• కల్పనా స్నో
• కల్పనా ఫేస్‌పౌడర్
• కల్పనా నైల్‌పాలిష్
• కల్పనా సెంట్స్
• కల్పనా బ్రిలియన్‌టైన్
• నవా హెయిర్ ఆయిల్
• గ్లూకోస్-డి
MFG.:
కల్పనా ప్రొడక్ట్స
పాలకొల్లు.

జస్టిస్ అమరేశ్వరితో అయిదు నిమిషాలు



లత


ఉదయం తొమ్మిది గంటలయింది

నిన్నటి ప్రయాణపు బడలిక ఆ ప్రభాత సౌందర్యానికి తీరిపోయింది. చాలాఉల్లాసంగా సుప్రసిద్ధ సోషల్ వర్కర్ హెడా ఇంటిపక్కన అందంగా ఉన్న ఇంటిగేటు తెరుచుకొని లోపలికి వెళ్లాను. ఆ ఇల్లు నాకు సుపరిచితం. విజయవాడ అడ్వొకేట్ మనోహరాన్ని ఆ ఇంటి ముందు రెండు మూడుసార్లు కలుసుకున్నాను. అప్పుడామె ఈ ఇల్లు అమరేశ్వరిగారిదని చెప్పింది. అది హైద్రాబాద్ లో నారాయణగూడా ప్రాంతం.

ఆ విధంగా లోపలికి వెళ్ళి వరండా మీదనుంచి చక్కగా పెంచి కత్తిరించి పోషిస్తున్న బోగెన్ విల్లా రంగు రంగుల పూలని చూస్తున్నాను. నయం కుక్క లేదు. ఎవరో ఒకతను వచ్చి నమస్కారంచేసి ఎవరికోసం అన్నట్లు చూస్తూ నిలబడ్డాడు. నా పేరు చెప్పాను. నిన్ననే ఫోన్ చేసి ఉండటంవల్ల వెంటనే పిలిచారు. వెళ్ళి ఎదురుగా కూర్చున్నాను. సన్నగా ఆరోగ్యంగా చురుగ్గా కనిపిస్తున్నారు శ్రీమతి అమరేశ్వరి. పైళ్ళు చూస్తూ సంతకాలు పెడుతూనే నమస్కారం అన్నారు. ప్రతినమస్కరించి పరికించటం ప్రారంభించాను. విశాలమైన టేబిలుమీద ఎన్నో పైళ్లు. వారిలో ఎందరి జీవితాలో కట్టకట్టి ఉన్నాయి. ఆ క్షణంలో అమరేశ్వరి న్యాయపీఠంపైన కూర్చుని మానవుల మంచిచెడులకు న్యాయమైన తీర్పు జెప్పే జననిలాగా తోచింది నాకు. ఆమె కుడిపక్క ఎర్రటి టెలిఫోను— నిలబడి ఉన్న టైపిస్టు ప్రశాంతంగా ఉన్న ఇల్లు

కాఫీ తీసుకోండి గృహిణిగా

మద్యనిషేధం వస్తే....



"మీ పుట్టింటాళ్ళు పూరిపాకలవాళ్ళని మా అత్తారు గేలిచేస్తారమ్మా" అని రాధ ఏడుపుముఖం పెట్టినప్పుడూ కూడ రమణ ముఖంపై ఆ చిరుహాసం అలాగే చెదరక నిలచింది.

"అల్లుళ్ళకు లాంఛనాలూ, కూతుళ్ళకు చీరలూ" మహాలక్ష్మి కొడుక్కి పుర్మాయించింది.

మాట్లాడకుండా అయిదు వందలు తీసిచ్చాడు రమణ.

"ఏం పెట్టుపోతలో, ఏం లోకమో! ఇవేం సరిపోతాయి?" తల్లి గొణుగుడు విననట్లే వుండిపోయాడు.

దేనికైనా సరే తర్కమూ, ఎదురు చెప్పడమూ మానివేశాడతడు.

"మరో రెండునెలల భాగ్యానికి ఇటూ అటూ ఎందుకు? సుగుణను విడిచిపెట్టి వెళ్ళమను. ప్రసవించాక మూడోనెలకు పంపుదాం. అల్లుడితో నువ్వు చెప్పు."

"అలాగే."

"సుగుణకు అప్పుడే రెండో బిడ్డా? ఆడవాళ్ళు ఎంతలో ఎదిగిపోతారు చెట్లు పూలు పూసి కాయలు కాచినట్లు!"

అంతలో అతడికి ఏమో గుర్తుకు వచ్చింది.


'ఛాయకు కొడుకా కూతురా? తన నిర్లిప్తతి వల్లనేమో—ఈ మధ్య ప్రభాకరం కూడ మాటలు తగ్గించాడు'

12

"శుభవార్త మిస్టర్ రమణా! హెడాఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా ప్రమోషన్స్ వచ్చాయి మనకు ఇద్దరికీ."

కళాశాలలో అడుగు పెడుతూనే వార్త చెప్పాడు ప్రభాకర్.

"మరో శుభవార్త కూడా చెప్పుమరి!" ప్రక్కనున్న లెక్చరర్ అన్నాడు. "నీకు



మనసును ఆహ్లాదపరిచే
ఆధునికమైన
డిజైనులు
కనులకింపైన
ఆకర్షణీయమైన
రంగులుగల చీరెలు
అందము, హుందాతనము
నిచ్చు సూటింగ్సు
షర్టింగ్సు మరియు
వన్నెలీనె రంగులుగల
డ్రస్ మెటీరియల్సుకు
ఎల్లప్పుడు
గుర్తుంచుకోండి
ఫోన్: 76537
అశోక్ స్టోర్సు
బీసెంటురోడ్ * విజయవాడ 2

సుగుణ ముఖం.

"ఈ నాటికి ఖాళీ అయ్యిందా మేనల్లుడిని చూడటానికి?" నిష్ఠురమాడింది.

నీరసంగా నవ్వి వూరుకొన్నాడు రమణ.

"చూడు ఆ నుదురూ, ముక్కూ అంతా నువ్వేనంటోంది అమ్మ. ముమ్మూర్తులా."

పిల్లవాడి మీదినుంచి చూపులు మరల్చుతూ అన్నాడు:

"నా పోలిక ఎవరికీ వద్దు సుగుణా. వాడి జీవితం ఆనందంగా వుండాలి"

"చాల్లే అన్నయ్యా నీకేం తక్కువ? చక్కగా ఎమ్మే పాసయ్యావు. చేతినిండా డబ్బు ..."

ఆ బుద్ధి తక్కువ స్తోత్రం మరి విన లేనట్టుగా లేచాడు "పనుం" దని.

"ఒక్కమాట అన్నయ్యా."

"ఏమిటి?"

"మగబిడ్డకదా? మా అత్తారూ వస్తారు ఇరవయ్యొక్కో నాటికి.బాలసారె ఘనంగా చెయ్యాలి."

"అలాగేలే." మనస్ఫూర్తిగానే అన్నాడు. "అమ్మకు తెలుసుగా అన్నీ?"

"ఔననుకో. క్రితం సారి ఆడపిల్లే గనుక మూడు కాసుల బంగారంతో సరి పెట్టారు. వీడికి నాలుగైదు తులాలైనా పెట్టకపోతే మా అత్తింటివారి దగ్గర చిన్నతనంగా వుంటుంది."

గుండె నోటిలో కొచ్చినంత పనైంది రమణకు.

"అంతేకాదు. మనమ్మాయికీ అల్లుడికీ మంచి బట్టలు పెట్టాలి. వచ్చినాళ్ళకికూడా తగ్గట్టు పెట్టుకోకపోతే చిన్నతనం. ఇప్పట్నుంచి కాస్త ఆ ఏర్పాటులో వుండు." తల్లి ఆదేశించింది.

మౌనంగా నిష్క్రమించాడు రమణ.

'భగవాన్! జలగలను మానవరూపంలో ఎందుకు సృష్టిస్తావు?' అని నిరశించకుండా వుండలేక పోయింది అతడి మనసు.

13

"ఇప్పటికే మీ దగ్గర మా డబ్బు అయిదువేలు అడ్వాన్సు వుంది. మరలా ఎలా ఇవ్వంసార్?" నిష్కర్షగా అన్నాడు పబ్లిషర్.

"వుంటే మీకేం నష్టం? పుస్తకాలు వ్రాసి యిస్తూనే వున్నానుగా?"

"ఔననుకోండి. కానీ డబ్బు ముందే పెట్టుబడి పెట్టడం మాటలు కాదు. అందులోనూ రెండు తుఫానుల తాకిడికి పంటలు నాశనమై జనం అల్లల్లాడుతున్న ఈ రోజుల్లో పుస్తకాలెవరు కొంటారు చెప్పండి. మా అమ్మకం సన్నగిల్లింది ఈ మధ్య."

"మీరు చెప్పేది మామూలు కథల పుస్తకాల విషయంలో కావచ్చు. స్కూలు కాలేజీ గైడ్సు స్టూడెంట్సందరూ తప్పని సరిగా కొంటారు!"

తెలివి తక్కువ వాడిని చూచినట్టు చూచి నవ్వేశాడు పబ్లిషర్.

"ఎక్కడ పాతకాలపు మనుషులండీ బాబు మీరు? ఈ రోజుల్లో గొప్పా బీదా తారతమ్యం లేకుండా ప్రతి గృహిణికీ కథల పుస్తకాలు కావాలి. ప్రతివాడికీ సినిమా కావాలి. వాటికున్న గిరాకీ ఇక దేనికుంది చెప్పండి. ఇదే గనుక మీరు నవల రాసి పారేశారంటే, మీరడక్కుండానే ఇవ్వనూ?"

నవలలు వ్రాసేవాళ్ళతో మరో ఫక్కీలో బేరాలూ, మోసాలూ జరుగుతాయని తెలుసు రమణకు.

డబ్బుయిచ్చేవాడికి అడిగేవాడు లోకువ.

తనవల్ల ఆ పబ్లిషర్ ఎంత లాభాలు గడించిందీ తనకు తెలుసు. అయితేనేం? ఇంకా డబ్బు సంపాదించాలనే యావే కాని, అందుకు కారణ భూతుడైన కృతి కర్తకు కూడా న్యాయమైన మొత్తం యివ్వాలనే సత్చింతన లేదు.

అవసరం తనది.

ముష్టి ఇస్తూన్నట్లుగా గీసి గీసి రెండు వేలు ఇచ్చి, నాలుగు పుస్తకాలు వ్రాసి ఇవ్వటానికి అగ్రిమెంటు వ్రాయించుకున్నాడు.

"ఈ డబ్బుతో బంగారమే కొననా, బట్టలే కొననా, వేడుకే జరపనా? మరీ ఇలా గీసి గీసి తెస్తే ఎలారా అబ్బాయి?" నిరశిస్తూ అడిగింది తల్లి.

"అమ్మా! శక్తివంచనలేకుండా ప్రయత్నించి దొరికినంతవరకూ తెచ్చాను. ఇక నావల్ల కాదు."

"అలాగంటే ఎలా నాయనా? మన కష్టాలు మనకుండేవే. ఆడపిల్లలకు అచ్చటా ముచ్చటా తీర్చకపోతే ఎలా?"

అప్పుడే సుగుణ ముక్కుచీది, కళ్ళు తుడుచుకోవడం ప్రారంభించింది.

"ఆడవాళ్ళం—పుట్టింటి పెట్టుపోతల మీద ఆ మాత్రం ఆశలు లేకుండా వుంటామా? ఇది మా అత్తారిముందు తల ఒంపులు కాదూ?"

"ఏమీకాదు. వున్నంతలో సరిపెట్టుకోవాలి" శాంతంగా నచ్చజెప్పబోయాడు.

"చాల్లే." ఈసడించింది సుగుణ.

"మా తోటికోడళ్లు పుట్టిళ్ళనుండి ఎన్నెన్ని తెచ్చుకుంటారో తెలుసా? పెళ్ళైతే నీ పెళ్ళాం తెచ్చుకోవడం చూచివుండేవాడివి. పెళ్ళికాక నీకు పద్ధతులు తెలియవు!"

చెప్పుతో కొట్టినా ఈ ఈసడింపు పోటు లంత బాధ కలగదేమో?

తనకంటె చిన్నది—తన కష్టసుఖాలన్నిటినీ కళ్ళతో చూస్తూన్న తోడబుట్టినది—తనను అంత నిబ్బరంగా నిస్సంకోచంగా విమర్శించగలదని అతడేనాడూ అనుకోలేదు.

కొన్ని నిముషాలు మతిపోయినట్టు చూచాడు.

"నాకు పెళ్ళి అయివుంటే రాజూ రంగడిలాగే నీకు ఒక్కపైసా దక్కనీయక పోదునని తెలుసా?" అన్నాడు సూటిగా చూస్తూ.

"మాటకిముందు ఇదొకటి. నాగురించి పెళ్ళి త్యాగం చేసినట్లుగా గొప్పమాటలు!" కళ్ళు తుడుచుకుంటూ, కాళ్ళు తప తపా నేలన కొట్టుకుంటూ నిష్క్రమించింది సుగుణ.

'తాటాకుల పాకలో బ్రతుకుతూ, తనువంతా ధారపోసి సంపాదించి తెచ్చినా వీళ్ళకు తృప్తిలేదేం?'


పాకలో ఒక్కడూ మిగిలిన రమణ నిస్పృహాయంగా నిట్టూర్చాడు.

తన సరదాలూ, వేడుకలూ వదులుకొని ఇతరుల సరదాలూ సంతసాలకై శ్రమ వంతా ధారపోస్తూన్నాడు. సాధ్యమైనంత తక్కువ ఖర్చులో యోగివలె బ్రతుకుతున్నాడు. ఇంతకంటె ఏంచేయాలి? ఎవరు మాత్రం ఏం చేయగలరు?

(సశేషం)

అరవింద

మోదుగపూలు



మా ఇల్లు ఉషావాళ్ళింటికీ, శేఖర్ వాళ్ళింటికీ మధ్యన వుంది. ఒకప్పుడు వరసగా వున్న ఆ మూడిళ్ళూ శేఖర్ తాతగారి వేనుట. ఒక ఇంటిని ఆయన కూతురి పేర అంటే ఉష తల్లి పేర రాశారు. ఆయన పోయాక ఇంకొక ఇంటిని కొడుకు అమ్మేశాడు. మా తాతగారు కొన్నారుట. ఇప్పుడు మేం వుంటున్నాం. మాది, ఉషా వాళ్ళది మామూలు డాబా ఇళ్ళు. శేఖర్ వాళ్ళది పెద్ద మేడ.

శేఖరూ నేనూ ఒకే స్కూల్లో చదివే వాళ్ళం. అతడు నాకంటే పెద్దవాడు. ఐనా ఫెయిలవుతుండటం వలన అతడూ నేనూ ఒక క్లాసు అయ్యాం. శేఖర్ వాళ్ళ బంధువులైనా ఉష మా ఇంటికే ఎక్కువ వచ్చేది. నాతోనూ అక్కయ్యలతో కూడా స్నేహంగా వుండేది. ఉష బాగుంటుందని అందరూ అనేవారు. ఉష చాలామంది ఆడపిల్లలకంటె చక్కనిదని, మెడిసిన్ చదవటానికి వాల్తేరు వెళ్ళి సెలవలకి యింటికి వచ్చినప్పుడు తెలిసింది నాకు.

శేఖర్ కూడా డొనేషన్ కట్టి కాకినాడ మెడికల్ కాలేజీలో చేరాడు.

"ఎట్లాగో డాక్టర్ అనిపించుకుంటే...." అన్నాడు వాళ్ళ నాన్న.

సాయంత్రం అక్కయ్య. ఉష జాజి పందిరి దగ్గర పూలు కోసుకుంటున్నారు.

ఆరునెలల తరవాత ఉషని చూస్తుంటే "ఎవ్వరీ సుందరాంగి! ఎక్కడదీ మెరుపుతీగ!" అనిపించింది.

తనని చూస్తుంటే చాలు అనిపించింది. ఏదో సంతోషం. పరవశత్వం. పలకరించాను. ఉష కళ్ళు తిప్పుతూ మాట్లాడుతుంటే పిచ్చివాడిలాగ చూస్తూ వుండిపోయాను. ఉష కూడా నన్ను పరిశీలించి చూసి

"పొడుగయ్యావు" అంది.

"అంతేనా!" అన్నాను.

"మరి!" అంది.

నేనూ ఉషా పూలు కోస్తున్నాము. అక్కయ్య వరండాలో కూచుని మాల కడుతోంది.

"నువ్వు చాలా మారిపోయావు. తెరి హూస్న్‌కి క్యాతారీఫు కరూ . అని పాడాలనిపిస్తోంది" అన్నాను.

"ఐతే పాడు" అంది.

"తెరిహూస్న్‌కి క్యాతారీఫుకరూ...కుఛ్ కహెతె హువే డర్ లగ్‌తా హై కహీం భూల్‌సె ఏన సమజ్‌లేనా కెమైతుమ్‌సె మొహబ్బత్ కర్‌తాహూ" పాడాను.

ఉష కిలకిలా నవ్వింది. ఆ మాత్రం హిందీ ఉషకి అర్థమవుతుంది. స్కూల్లో కొంచెం చదివింది. హిందీ సినిమాలు చూస్తుంటుంది.

అనుకోకుండా నా మనసులో మాటకి ఆ పాట అర్థం సరిపోయింది.

నీ అందాన్ని ఏమని వర్ణించనూ!

ఏమనటానికీ భయం వేస్తోంది.

నేను నిన్ను ప్రేమిస్తున్నాననుకుని పొరపడకు!

ఉష అంటే నాకిష్టంవుంది. ఆకర్షణ వుంది. ఉష నాలో ఎన్నో ఆశలు రేపుతోంది. కానీ ఇప్పటినుంచే పెళ్ళిగురించి ఆలోచించి బాధపడదలుచుకోలేదు. ఏ వయసులో చెయ్యాల్సిన విధులు ఆ వయసులో పాటించాలి. ఇది బాగా చదువుకుని వృద్ధిలోకి రావలసిన సమయం. బాగా చదువుకుని మంచి డాక్టర్నైతే అనుభవించే కాలమంతా ముందువుంది. అప్పుడు పెళ్ళి. అప్పటిదాకా ఉష ఆగుతుందా నా కోసం? ఆగితే అంతకంటె ఆనందం వుండదు. అప్పుడు పరిస్థితులెట్లా ఉంటాయో!

మర్నాడు మధ్యాహ్నం ఉషా వాళ్ళింటికి వెళ్ళాను. అట్లాగ వెళ్ళటం నా కలవాటే. వాళ్ళ హాలులో ఉయ్యాల వుంటుంది. ఆ బల్లమీద కూచోటం నాకు అలవాటు. వెళ్ళి అక్కడ కూచున్నాను. ఉష కనిపించలేదు. ఉషా వాళ్ళ మ్మా, ఇంకొక పెద్దావిడా అక్కడ కూచుని కబుర్లాడుకుంటున్నారు. వాళ్ళమ్మ పిలిస్తే చేతిలో తను చదువుతున్న నవల పట్టుకుని వచ్చింది ఉష.

వంటింట్లో వాళ్ళ వదిన బజ్జీలు చేస్తోంది. పళ్ళాలలో అందరికీ యిచ్చి వెళ్ళింది.

"స్కూలెప్పుడూ" అన్నాను బజ్జీలు తింటూ.

"పరీక్ష మళ్ళీ తన్నేసింది. స్కూలికి బైబై చెప్పేశాను. మెట్రిక్‌కి కట్టమన్నారు నాన్న" అంది.

"ట్యూషన్ ఉందా? శ్రద్ధగా చదువుతున్నావా మరి?" అనడిగాను.

"ఆ. చాలా శ్రద్ధగా ఇవి . చదువుతున్నా" అంటూ నవల చూపించింది.

నా కెందుకో చివుక్కుమనిపించింది... చదువును నిర్లక్ష్యం చెయ్యటం.

"బజ్జీలు బాగున్నాయి" అన్నాను.

ఇంకా తెస్తానని ఉష లోపలికి వెళ్ళింది. నా ధ్యాస పెద్దవాళ్ళ సంభాషణ వేపు మళ్ళింది.

"మా నాన్న నాకు ఇల్లు ఇచ్చాడని మహా అసూయ వాళ్ళకి. మా వదినకి అప్పటినుంచీ నా మీద కోపమే. అట్లాగని మా నాన్న వాళ్ళకేం తక్కువ చెయ్యలేదు. బోలెడంత ఆస్థి .. పొలాలన్నీ వాళ్ళవే." అంది అత్తయ్య.

ఉషా వాళ్ళమ్మని అత్తయ్య అనటం శేఖర్‌తోబాటు నాకూ అలవాటయింది.

"ఎంత ఆస్థి ఇచ్చినా ఏం లాభం! నిలబెట్టుకోవటం చేతకావాలి. కూచుని తింటుంటే గుళ్ళు గోపురాలూకూడా కరిగిపోతాయి" అంది రెండో ఆవిడ.

ఉష బజ్జీలు తెచ్చింది. తింటూ ఇద్దరం ఆ సంభాషణ వింటున్నాం.

"రెండేళ్ళ క్రిందట ఒకసారి పేరంటంలో కలుసుకున్నాం రుక్మిణీ నేనూ.

మా ఉషని మీ శేఖర్‌కి చేసుకోండి వదినా అన్నాను సరదాకి. ఆవిడ సరదాకైనా అట్లాగే అనలేదు. వాడికి ఇప్పుడే పదివేలు ఇస్తామంటూ సంబంధాలొస్తున్నాయి. మెడిసిన్ పూర్తయితేగానీ చెయ్యేం. పాతికవేలు తెచ్చిన పిల్లే మా కోడలు అవుతుంది ... అంది." ఉషా వాళ్ళమ్మ అంది.

ఉష మెల్లిగా నా చెయ్యి గిల్లి

"నువ్వూ అంతేనా డాక్టరూ!" అంది.

"ఇప్పుడు నేనా విషయం ఆలోచించటం లేదు. ఇంకా చిన్నవాళ్ళమేకదూ" అన్నాను.

* * *

ఇంకొక ఏడాది అట్లాగే మార్పు లేకుండా గడిచిపోయింది.

మెడిసిన్ మూడవ సంవత్సరంలో ఉండగా అతడి ప్రవర్తన బాగుండలేదని శేఖరాన్ని కాలేజీలోంచి తీసేశారు. హాస్పిటల్ నర్సులతో స్నేహాలున్నాయిట. తాగటం అలవాటైందిట. అతడి అసభ్య ప్రవర్తన గురించి కాలేజీకి కంప్లెయింట్స్ వెళ్ళాయి. వార్నింగులిచ్చినా లక్ష్యపెట్టలేదు శేఖర్. మధ్యలోనే చదువు ఆపేసి ఇంటికి వచ్చేశాడుట.

ఆ ఏడాది గడిచాక నేను వెళ్ళాను. అప్పుడు తెలిశాయి జరిగిన సంగతులన్నీ.

సాయంత్రం జాజిపూలు కోసుకోటానికి ఉష వస్తుందేమో ననుకున్నాను.

రాలేదు. చూసి చూసి నేనే వాళ్ళింటికి వెళ్ళాను.

మామూలుగా ఉయ్యాల బల్లమీద కూచున్నాను.

ఉష పక్కగదిలోంచి వచ్చింది. పడుకుని లేచినట్లుంది.

"సాయంత్రం వేళ కూడా ఏమిటే ఆ పడక! లక్షణంగా తల దువ్వుకోక!" అంటూ కోప్పడింది అత్తయ్య.

ఉష నవ్వేసి తనూ కూర్చుంది ఉయ్యాల బల్లమీద.

క్రిందటిసారి చూసినప్పటికంటె కూడా బాగుంది ఉష అనుకున్నాను.

ఎవరో పనికుర్రాడు పొట్లంతో పూలు తెచ్చి ఇచ్చాడు ఉషకి. పొట్లం విప్పి వాసన చూస్తోంది ఉష. పూలు అప్పుడే విచ్చుకుంటున్నాయి. ఒక్కసారిగా మత్తు కలిగేలా పరిమళం వీచింది.

"ఇప్పుడు రుక్మిణమ్మొదినకి మామీద ప్రేమ పొంగి పోతోందిలే. మా శేఖర్‌కి మీ ఉషని ఇవ్వండి అంటూ కబురుచేసింది. కట్నం అవసరం లేదుట.

చదువు మానేసి వొచ్చాడుకదూ. ఇంక కట్నం ఎవరిస్తారు?పిల్ల బంగారుబొమ్మలా కనిపిస్తుంటే ఆశపడుతున్నారు కానీ ఇక్కడ ఇవ్వటానికి ఎవరూ సిద్ధంగా లేరు. కట్నం ఇచ్చి ఉద్యోగస్థుడికే ఇస్తాం" అంది అత్తయ్య.

"చాల్లే అమ్మా" అంది ఉష.

"కానే. నువ్వూరుకో. ఎప్పుడూ మా ఇంటికి వచ్చేది కాదు. వీధిలో ఎదురైతే పలకరించేదికాదు. ఇప్పుడు కొడుకుని పంపిస్తోంది మా ఇంటికి. కోడలికి అంటూ రోజూ పూలు పంపిస్తోంది"అంది.

ఉష మెల్లగా నాకు వినిపించేలాగ అంది

"పూలు అత్తయ్య పంపటం లేదు. శేఖరే పంపిస్తున్నాడు."

అత్తయ్య లోపలికి వెళ్ళింది పనులు చూసుకోటానికి. ఉష దారం తెచ్చుకుని పూలు మాల కడుతోంది. ఆ వికసిత వదనాన్ని చూస్తున్నాను. చటుక్కున గుర్తొచ్చింది.

"మెట్రిక్ అయిందా?" అనడిగాను.

"ఇంకేం చదువులే!" అంటూ తమాషాగా నవ్వింది.

"చదువుకునే వయసులో చదువుకోవాలి."

"ఆఁ ప్రేమలేఖలు చదువుకునే వయసు" అంది.

నాకు కొంచెం సిగ్గు వేసింది.

"అమ్మకి నాన్నకి ఇష్టంలేదు కానీ శేఖర్ నన్నే చేసుకుంటానంటున్నాడు."

"నీ కిష్టమేనా?" ఆత్రంగా అడిగాను.

"నన్ను అట్లాగడగడానికి నీకు సిగ్గెయ్యటం లేదూ" అంది నా కళ్ళలోకి చూస్తూ.

"నువ్వే చెప్తున్నావు" అన్నాను.

"ఇష్టమో అయిష్టమో నాకు తెలీదు. అతడు నాకు కావాలి." అంది ఎటో చూస్తూ.

అత్తయ్య నాకు కాఫీ ఇచ్చి వెళ్ళింది. తాగుతున్నాను. ఉష లోపలికి వెళ్ళి మొహం కడుక్కుని జడ అల్లుకుని పూలు పెట్టుకుని వచ్చింది.

ఉయ్యాలగొలుసు పట్టుకుని నుంచుంది.

"ఎందుకట్లాగ చూస్తున్నావ్. నాకు దిష్టి తగులుతుంది" అంది నవ్వుతూ.

"శేఖరాన్ని ప్రేమిస్తున్నావా?" అనడగాను బాధ నణుచుకుంటూ.

"ఇటురా." అంది గదిలోకి నడుస్తూ.

కప్పుపెట్టి ఉష వెనకాలే వెళ్ళాను. అల్మైరా తెరిచి చీర మడతల్లోంచి కవర్లు తీసింది.

"చూడు ఇవన్నీ. శేఖర్ రాసిన ప్రేమ లేఖలు" అంది.

ఊళ్ళోనే ఉండి ఇవన్నీ రాస్తున్నాడు. ముళ్ళకంపలా అనిపించి ముట్టుకోలేక పోయాను.ఏమి రాశాడో అనే కుతూహలం కంటె ఏం రాస్తాడులే అనే జుగుప్స ఎక్కువగా ఉంది. అక్కడ భాగవతం

వయస్సు ముప్పదిపైనే వుంటుంది. ఇంకా పిల్లలు కలగలేదు. అందుకే అందంగా వుంది.

తలుపుతీసి బయటికెళ్ళింది పుష్ప.

ఇంకో సిగిరెట్టు పీల్చాడు రాము. తలుపు తీయగానే భయమేసింది.

కొంతసేపటి తర్వాత — లోపలి కొచ్చిన పుష్ప "మీరెళ్ళండి! ఇద్దరు చనిపోయారట. మీరు లీడర్ కదా వెళ్ళటం మంచిది" అంది.

వెళ్ళటం యిష్టంలేదు. పోలీసులు ... యజమానుల గుండాలు ...జైలు ..

ఇక్కడుంటే ఈమె అందాన్ని చూస్తూ కూర్చోవచ్చు.

కాని—

ఆమె తనను భయస్తునిగా భావిస్తే?

"థ్యాంక్స్" అంటూ వెళ్ళిపోయాడు.

4

బయటకొచ్చిన రాముకు చచ్చినవారెవరో తెల్సుకోవాలని వుంది. వారికి దహనక్రియలు చేయాలని వుంది. అందుకు-చంపినందుకు నిరసన తెలుపాలని వుంది. తర్వాత —పరిణామాలేమిటో ఆలోచించాలని వుంది. ముఖ్యంగా — తాను సమ్మెకోసం నియమించిన ఒక కమిటీలో మెంబర్, వేల కార్మికుల ప్రతినిధులలో తానొకడు.

కాని—భయం.

యజమానుల గుండాలు తంతారని....

పోలీసులు అరెస్టు చేస్తారని....

ఇంటికెళ్ళాలి.

పోలీసులు ఇంటికొస్తే?—

భయం!

ఆ వూళ్ళోనే వున్న చెల్లెలు ఇంటికి వెళ్ళాడు రాము.

5

రాత్రి సరిగ్గా తొమ్మిదిగంటల తర్వాత ఇంటికెళ్లాడు రాము. ఇంటి కెళ్ళగానే భార్య అంది"దెబ్బలు బాగా తగిలాయా?" చెప్పాడు. చూచింది. ఒక్క నిట్టూర్పు విడిచింది. "ఎవరో వచ్చి చెప్పి వెళ్లారు. ఈ రాత్రి మీటింగ్ ఉందట. రమ్మన్నారు."


విన్నాడు రాము. ఏమీ అనలేదు. మీటింగ్ అనగానే భయమేసింది.

అన్నంముందు కూర్చున్న రాముకు మీటింగ్‌కు వెళ్ళాలా? వద్దా ఆలోచన ... లోపల సంఘర్షణ కొనసాగుతున్నప్పుడు అన్నం లోపలికెళ్ళటం కష్టం.


భోజనం సరిగ్గా చేయకుండానే లేచాడు.

ఆపరేషన్ నావెల్ స్టైల్

4



ఇలా
జరిగితే?
1



"వెళ్తారా?"

ఏమీ అనలేదు.

"ఇద్దరు చనిపోయారట కదా!"

"అవును" తెల్పినట్టుగా చెప్పాడు.

"ఇకముందు ఏమి చేస్తారు?"

"సమ్మె కొనసాగిస్తారనుకుంటాను."

"బోనస్ యిస్తారా?"

"సమ్మె కొనసాగిస్తే యిస్తారు. లేక పోతే కొందరిని తీసివేసినా తీసివేస్తారు."

"అయితే మీటింగ్ కెళ్ళండి!"

కుర్చీలో కూర్చున్న రాముకు మీటింగ్ అంటే భయం. మీటింగ్‌కు వెళితే?.... యజమానుల గుండాలు తన్నచ్చు.... పోలీసులు లాకప్‌లో పెట్టచ్చు....సమ్మె ఫెయిలయితే తనను తీసివేయవచ్చు.... కాని....సమ్మె లీడర్లలో ఒకడిగా మధ్యలో జారిపోవటం న్యాయమా?— న్యాయం కాదు. కాదు....ఈ భయం మంచిదికాదు. ఈ భయం విడిచిపెట్టాలి. శరత్ 'భారతి'లోని అపూర్వబాబులా తయారయ్యాడేమిటీ తాను? రాచకొండ విశ్వనాథశాస్త్రి 'అల్పజీవి' తనలాంటి వారికోసమా రాసింది? వివేకానందుడే కదూ అంది ఏది సాధించాలన్నా ధైర్యం కావాలని....ఇవన్నీ తెల్సిన తనకు భయ మేమిటి?....

పోవాలా వద్దా?

రాగాపోగా యజమానుల గుండాలు తంతే?

మీటింగ్ కెళ్ళాలంటే భయం.... నిఖిలేశ్వర్ కదూ అంది "భయం నరాలలో నీరు నింపుతుందని" 'రక్తం సూర్యుడి'లో శివారెడ్డి కదూ తన గీతంలో "అశని గిల్లి అద్దైరాన్ని చల్లి చీకటి కోనేటిలో మనసును తొక్కేస్తుంది" అంటాడు.

నిజంగా తనకీ భయమేమిటీ?

'పిరికితనం నశించాలి' కాగితంతీసి. మూడుసార్లు రాశాడు. చింపేశాడు.


"ధైర్యం జిందాబాద్" రాశాడు మూడుసార్లు, నాలుగుసార్లు, ఐదుసార్లు.

కాగితం జేబులో పెట్టుకున్నాడు. మీటింగ్‌కెళ్తానంటూ బయటకొచ్చాడు.

కొంతదూరం రాగానే లైట్లు ఆరి పోయాయి. భయం....ఈ చీకట్లో వెను తిరిగాడు.

"వెళ్ళలేదా?"

"వెళ్ళలేదు. లైట్లు ఆరిపోయాయి.



చాలా చీకటిగా వుంది."

పక్కమీద మేను వాల్చాడు.

నిద్ర రాదు. .ప్యాంటు జేబులోనుండి 'ధైర్యం జిందాబాద్' కాగితం తీసి చింపేశాడు.

నిద్ర రాదు.

పక్కన భార్య.

"దెబ్బలు బాగా తగిలాయా? నిద్ర రావటంలేదా?" దగ్గరగా లాక్కుంది ... నీరసంగా వచ్చాడు. ఏవో ఆలోచనల భయం.

భార్యలో ఏదో పొందాలనే ఆకాంక్ష.

భర్త ఆలోచనలు ఎక్కడో భయం చుట్టూరా—

అగ్నిని రాజేస్తూనే ఉంది భార్య—

పాలు పొంగటంలేదు. ఆమెలో అసంతృప్తి.

పాలయితేగా పొంగటానికి అవి నీళ్ళు!

6

తెల్లవారింది.

తర్వాత—

తొమ్మిదిగంటల ప్రాంతంలో కార్మికుల సమ్మెకు నాయకత్వం వహించిన భాస్కర్ వచ్చి మాట్లాడాడు రాముతో. నిన్నంతా ఎందుకు కలవలేదని, మీటింగ్‌కు రాలేదని ప్రశ్నించాడు. అకస్మాత్తుగా ఆరోగ్యం చెడిపోయింది అన్నాడు కాని భాస్కర్ చెప్పిన మాట రాము హృదయానికి సూటిగా తగిలింది. కాల్పులలో చనిపోయిన ఇద్దరిలో ఒకడు తన స్నేహితుడు. తన మూలంగా మీటింగుకు వచ్చిన మనిషి. తన మూలంగా పోరాట గుణాలు నేర్చుకొన్న వ్యక్తి.

అతను వెళ్ళిన తర్వాత రాముకు భయమేసింది.

నిన్న తాను అక్కడుంటే చచ్చేవాడేమో?

ఎంత మంచిది ఆమె? నిన్న—

ఎంత అందంగా వుంది?

రాముకు చనిపోయిన మిత్రుడు కళ్ళలో మెదలసాగాడు. సిగిరెట్టుమీద సిగిరెట్టు పీల్చాడు. మనసు బాగులేదు. సమ్మె ఇట్లాగే కొనసాగిస్తారట. మనసుకు భయంగా వుంది. ఏదో రాజీ అయితే బాగుండును—

మనసు బాగులేక, ఒక రకమైన భయం ఆవహించగా ఒక క్వార్టర్ విస్కీ త్రాగాడు హోటల్‌కెళ్ళి.

ఎందుకో మనసులో శాంతి లేదు. చచ్చిపోయిన మిత్రుడు ...సమ్మె....పట్టు విడువని యజమానులు....వాళ్ళ గుండాలు

తమసోమా జ్యోతిర్గమయా...

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 3,500 వున్నత పాఠశాలలు వున్నాయి. పాఠశాల విద్యాబోధనకు 1977-78 బడ్జెట్‌లో రు. 43.67 కోట్ల భారీ మొత్తాన్ని కేటాయించారు. రాష్ట్రంలోని మూడు నివాసిత పాఠశాలలు గత సంవత్సరం తమ విద్యార్థులందరూ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులు కావడంతో మనకు గర్వ కారణమైనాయి.

గత సంవత్సరం (1976-77) లో మొదటి తరగతి నుండి ఆరవ తరగతి వరకు రు. 0.90 లక్షల బాలబాలికలు రాష్ట్రంలోని పాఠశాలల్లో కొత్తగా చేరారు.

రాష్ట్రంలోని నిరక్షరాస్యుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర పథకాన్ని ప్రారంభించింది.

మన యువతరం చీకటి నుండి వెలుగులోకి, అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు పయనిస్తున్నది.

డైరెక్టరు,

సమాచార, పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హైదరాబాదు.

18/77-78

"ఇంకా లేవలేదు" అంది పిన్ని నవ్వుతూ.

"వాడికేం చదువా ఉద్యోగమా? పనా పాటా? తెలిపిన కాలక్షేపం అదొకటే!" అనుకున్నాను. నిరసనలో అసూయకూడా వుంది. తరవాత పదిరోజులున్నా వాళ్ళింటికి వెళ్ళలేదు.

* * *

మెడిసిన్ పూర్తయింది. ఏడాది తర్వాత వెడుతున్నాను.

నాన్నగారు ఉత్తరాలలో క్షేమం తప్ప సంగతులు రాయరు.

ఉష ఎట్లాగుంది? ఈ పాటికి ఒక కూతురో కొడుకో పుట్టి వుంటారు.

తల్లి ఐన ఉష ఎట్లా వుందో! ఇంకా కొత్త అందాలు వస్తాయా? మాతృత్వం స్త్రీకి నిండుతనం ఇస్తుంది అంటారు. కొత్త కుతూహలం ఉషంటే.

"పిన్నిగారింట్లో అంతా కులాసా!" అనడిగాను అమ్మని భోజనం చేస్తున్నప్పుడు.

"ఆ. అంతా బాగానే వున్నారు. పాపం ఉషకే వరసగా రెండుసార్లు ఎబార్షనయింది. రుక్మిణమ్మ మనవడో అని కలవరించి నిరాశపడిపోతోంది" అంది అమ్మ.

ఉషని చూడటానికి వెళ్ళాలనిపించటం లేదు. మళ్ళీ వెళ్ళాలనీ ఉంది. అట్లాగ ఆలోచిస్తుంటే దీపాలవేళయింది. అప్పుడు వెళ్ళాను.

పిన్ని గుడికి బయలుదేరుతోంది. హరికథ వుందిట.

"శేఖర్ అట్లాగ సెంటర్‌కి వెళ్ళాడు. ఉష వుంది. వెళ్ళు" అని రిక్షా ఎక్కి వెళ్ళింది పిన్ని.

ఉష కింద కనిపించలేదు. పైన వాళ్ళ గదిలో వుంటుందని మెట్లు ఎక్కుతుంటే గుండె వేగంగా కొట్టుకుంది. అమ్మ చెప్పిన మాటల్ని బట్టి .. ఉష ఎట్లా వుందో అనుకున్నాను. ఓదార్చాలా? ఆరోగ్యం ఎట్లాగుందో? డాక్టరుగా ఏమైనా సలహా ఇవ్వగలనా అని ఆలోచిస్తూ గదిలో అడుగు పెట్టాను.

"రా, రవీ" అంది ఉష సంతోషంగా.

అక్కడ ఉన్న సోఫాలో కూర్చున్నాను. ఉష మంచంమీద కూచునివుంది.

"శేఖర్ ఏడీ?" అనడిగాను ఉషని చూస్తూ.

అందమైన వాలుజడలో మల్లెలమాల. కళ్ళనిండా కాటుక, తెల్లని ఇస్త్రీ చీర.

"ఆయనా! ఎక్కడికి వెడతారు? ఇక్కడికే వస్తారు." అంది.

ఏమంటోందో నాకు సమంగా అర్థం కాలేదు. కళ్ళలోకి చూశాను.

కాటుక నన్ను వెక్కిరించింది. కళ్ళలో ఏముందో కనబడకుండా పూసిన మసి.

"అంతా కులాసా . నువ్వు ...." అంటున్నాను.

"నేనూ...చాలా కులాసాగావున్నాను. హహహాహా" ఉష నవ్వుతోంది.

ఆ నవ్వు అసహజంగా వుందనిపించింది. అటే చూస్తున్నాను.

"నీ చదువైంది. ఇంక పెళ్ళి చేసుకుంటావేమో! హి ..హిహి" మళ్ళీ నవ్వు.

"చదువైంది. ఉద్యోగం రావాలి" అన్నాను .

" నీకేమిటి, డాక్టర్‌వి. డాక్టర్‌కి అన్ని

చిక్కని చీకటిలో చక్కని చంద్రుడు

అన్ని యితర రంగాలలో వలెనే ఆంధ్రప్రదేశ్ విద్యుదుత్పాదనలో, గ్రామీణ విద్యుద్దీకరణ పథకాల అమలులో అద్వితీయమైన అభివృద్ధి సాధించింది.

ఆంధ్రప్రదేశ్‌లో యీనాడు 27.221 గ్రామాలు వెలుగులు విరజిమ్ము తున్నాయి. కొత్తగూడెం విద్యుచ్ఛక్తి కేంద్రం 110 మెగావాట్లు మొదటి యూనిటు యిటీవల పని ప్రారంభించడంతో మన రాష్ట్రం విద్యుదుత్పాదన శక్తి యిప్పుడు 1226 మెగావాట్లకు పెరిగింది.

నాగార్జున, శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి పథకాల అమలుకు సోవియట్ రష్యా నుండి ఆర్థిక సహాయం లభిస్తోంది.

డైరెక్టరు,

సమాచార, పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ

హైదరాబాదు.

19/77-78

జబ్బులూ తెలుస్తాయా?"

"తెలుస్తాయి. ఎట్లాంటి జబ్బా " అంటున్నాను.

"ఇంత సంతోషంగావున్నామా . నా కెందుకో అస్తమానం ఏడుపు వస్తుంది "

"ఏమిటి ఉషా! ఏమైంది!" భుజం పట్టుకుని కుదిపాను. తలెత్తింది. .

"నాకా! ఏమీ కాలేదు. తమాషాగా లేదూ హి హి . హి ..." నవ్వుతోంది మళ్ళీ.

"ఉషా!" గద్దించాను.

వెంటనే విరుచుకుపడినట్లు పక్కమీద పడింది ఉష. ఫిట్ అని తెలుస్తోంది.

అక్కడే కూజాలోవున్న నీళ్ళు చల్లాను. రెండు నిముషాలకి తేరుకుంది.

మెట్లుదిగి వెళ్ళి వంటావిడని పిలిచి చెప్పాను.

"ఈ మధ్య అంతే నాయనా. అన్నీ వున్నా అనుభవించే అదృష్టం లేదు" అంటూ హార్లిక్సు కలిపియిచ్చింది. ఉషకి తాగించాను. తాగాక స్వస్థకుని పడుకుంది. నీరసంగా పడుకున్న ఉషని పరికించి చూశాను ఉష దగ్గరగా ఏడాదినుంచి అనారోగ్యంగా వుంది ఐనా ఆ అందం కొంచెం కూడా తగ్గలేదు ఇదేం జబ్బు!

"నాకేమన్నా మందిస్తావా?" అంది ఉష కొంచెం సేపటికి కళ్ళు తెరిచి చూస్తూ. అదోక కొంపె నవ్వు. ఛాలెంజ్ చేస్తున్నట్లుంది.

"ఇస్తాను. సరిగ్గాచెప్పు."

"నువ్వేం చెప్తావ్. నేను చెప్తాను విను" అంది.

"నిన్ను కొడతానా [illegible]" అడిగాను

"కొట్టడమంటే చేత్తో, లాఠీతో కొట్టడమా! ఉహూ. నువ్వంటే ప్రేమ. నా ప్రాణం నువ్వు అంటాడు. నేను యింక అతడేం చెప్తే అదిచేస్తాను. ఇంకాకొట్టడ మెందుకూ? నీ మంచికే చెప్తున్నాను. నీ భార్యను మరీ ఎక్కువగా ప్రేమించకు రవీ" అంది.

సంస్కారం లేనివాళ్ళు 'ప్రేమ' అని దేన్ని అంటారో అర్థమయింది. జాలి వేసింది. ఐనా ఉషకి ధైర్యం చెప్పాలని పించింది.

"పిల్లలు లేరని దిగులుట మీ అందరికీ. పెళ్ళి అయి ఎన్నాళ్ళయిందనీ! యింకా రెండేళ్ళు కాలేదు . " అంటున్నాను. ఉష లేచికూర్చుంది

"నిజం తెలేటానికి ఎన్నాళ్ళో అవసరంలేదు. ఇంక నాకు పిల్లలు పుట్టరు రవీ. క్రోటన్సు మొక్కలు ఏపుగా పెరుగుతాయితప్ప పూలు పుయ్యవు. కాయలు కాయవు. మా ప్రేమకి అవన్నీ అడ్డు రాకూడదు రవీ. ఇంక ఆయన వస్తారు. నేను ఇట్లాగ పడుకుంటే "నా మీద ప్రేమలేదా?" అంటారు.

ఇంక వెళ్ళిరా రవీ పూలు నలిగి పోయాయి. మళ్ళీ దండ గుచ్చుకోవాలి. వేశ్యలు ఉండకూడదని ఎవరన్నారో మూర్ఖులు! పిల్లలతో ఇల్లాళ్ళు హాయిగా బతకాలంటే వేశ్యలుండాలి. తెలిసిందా? వెళ్ళిరా. నాకు మందు లేదు రవీ . ఏ మందూ అవసరం లేదు . ." అంది.

ఇంటికి వెళ్ళటానికి లేచాను.

ఉష సిస్టహాయంగా ఆ మాటలు అందని తెలుసు నాకు.

వివాహ వ్యవస్థ గురించి ఆలోచించటం మొదలుపెట్టాను. □□

ఏం చెయ్యమంటారు?

చెళ్లూరి సీతారాజేశ్వరరావు

ఆగస్టు 9.

ఆదివారం యివాళ. ప్రొద్దుటినుంచీ ముసురు. పెద్దగా వర్షం లేకపోయినా తుప్పర పడుతోంది. అంతా తడిపి వుండటంతో చిరాకుగావుంది. నా గదిలో కాలక్షేపం చేద్దామా అంటే దాన్ని పెద్దబావ ఆక్రమించాడు. ఇల్లంతా పిల్లలతో గోలగా వుంది అమ్మకి తెల్లవారు ఝామునుంచీ వంటింటిలో వూపిరి తిరగని పని. పిల్లల్ని కసురుకోవడంతో ఆమె ఎంత అలసటగా వుందో అర్థమైంది. ఏమిటో ఈ వేడుకలు అర్థం లేకుండా? ఆరోసారి కూడ బావకి బారసాల మీద మోజే. నాన్న రిటైరయ్యారని తెలిసికూడ బావ గ్రహించలేదు. వేళాకోళంగా నేనంటే 'మీ నాన్నగారు రిటైరయినా నువ్వు సంపాదిస్తున్నావు కదా. ఇక అల్లుళ్ళ మర్యాద నీదే' అన్నాడు. మూర్ఖ మనిషి. ఇంట్లో తోచక తొమ్మిదిన్నరకి వేదాచలం రూంకెళ్ళాను. బ్రహ్మచారి గది పేకాట జనంతో విందుగావుంది. పన్నెండున్నర దాకా నేను చెయ్యి కలిపాను. ఈలోగా యింటి దగ్గర్నుంచి కబురు వచ్చింది.

దారిలో యింగ్లీషు హెడ్ పార్వతీశం కనిపించి "దాన్నేం చేశావు?" అనడిగారు.

"ఏం చెయ్యాలో మీరే చెప్పండి." అన్నాను ఎదురుగా. ఆయన ప్రశ్నతో నాలుగు రోజులనాటి సంగతి గుర్తువచ్చి మనస్సు చివుక్కుమంది. క్లాసు జరుగుతూండగా శ్రీహరి సెక్స్ అట్లాసు తన మిత్రులకి చూపించి గోలచేస్తున్నాడు. వార్నింగ్ యిచ్చాను. వృథా అయింది. శ్రీహరి వెటకారంగా మాట్లాడాడు. క్లాసుకి రావద్దని చెప్పేసాను. అది ప్రిన్సిపాల్ దగ్గరకెళ్ళింది. శ్రీహరి మినిస్టర్‌గారి గారాలపట్టి కనుక తప్పు తనదేనన్నట్లు మాట్లాడాడు.

"గోడమీదబొమ్మలాతప్పుకోవాలోయ్ ఏదో క్లాసు అయిందనిపించి బయటికి రావడమే మనపని. అల్లరి మూకతో మనకెందుకోయ్?"

పార్వతీశంగారివల్ల వ్యవహారం బిగిసిపోయిందని తెలిసింది. నేను అపాలజీ యివ్వకపోతే సమ్మెచేస్తారుట. ఇంటికి వచ్చినా మనస్సు గందరగోళంగావుంది. ఉద్యోగంలో చేరిన నాలుగు నెలలకే అందరి నోట్లోకి వచ్చేశాను.

ఆగస్టు 10.

లేచేసరికి తొమ్మిదయింది. ఇవాళ కాలేజీ తెరుస్తారు. హడావిడిగా తయారయ్యాను. భోజనం చెయ్యాలనిపించ

లేదు. కాఫీ త్రాగి సైకిల్ ఎక్కాను.

డిపార్టుమెంటులోకి రాగానే అందరికళ్లు నా మీదేవున్నాయి. పేపరు తిరగవేస్తూ కూర్చున్నాను. అందరూ తప్పు నాదేనన్నట్లు, ఒప్పుకుని తీరా లన్నట్లు మాట్లాడుతున్నారు. కాలం ఎంతగా మారి పోయింది? తప్పుచేసిన విద్యార్థిని గురువు దండించకూడదు.



ఇంతలో ప్రిన్సిపాల్‌గారి దగ్గర్నుంచి కబురువచ్చింది. ఆయన ప్రయివేటు గదిలో మేథమేటిక్స్ హెడ్ సత్యనారాయణ ఫిజిక్స్ లెక్చరర్ దామోదరంవున్నారు. వాళ్లు ఆయనగారి కుడిభుజాలు. ఆ యిరువురు ప్రక్కన లేనిదే ఏ విషయమూ పరిష్కరించలేడాయన.

"టేక్ యువర్‌సీట్ మిస్టర్ దినకర్ .... శ్రీహరి చాలా పట్టుదలగా వున్నాడు. సమ్మెదాకా పోనివ్వడమెందుకు చెప్పు? అపాలజీ రాసేయ్ గొడవ తప్పుతుంది. వాళ్ళది బాధ్యత తెలియని వయస్సు. మనమే దిగి రావా లోయ్!" దామోదరం అన్నాడు.

"అపాలజీ అంటే శిక్ష. దేనికి? నా నేరం ఏమిటో చెప్పండి సార్? ఇది జరిగాక యిక నా పరువుంటుందా? క్లాసులో పిల్లలకి పాఠాలు చెప్ప గలనా? ఉపాధ్యాయుడి పరువుకంటె విద్యార్థి పట్టుదలే ముఖ్యమా సార్?"

"ఈ వాదాలతో యిన్నాళ్లు గడిచి పోయాయి. కుర్రాళ్ళని యిక ఆపలేం. వాళ్లు సమ్మెచేస్తే చీఫ్ మినిస్టర్ దాకా పోతుంది. మన సంస్థ రోడ్డెక్కుతుంది. ప్రిన్సిపాల్‌గారికి చెడ్డపేరు వస్తుంది" సత్యనారాయణ హితవు చెప్పారు.

"చూడబ్బాయ్....నువ్వింకా కుర్రాడివి. యూనివర్సిటీ గేటు మొన్ననే దాటావు. లోకం పోకడ నీకు తెలియదు. శ్రీహరి నాన్న మన కాలేజీ కమిటీ ప్రెసిడెంటు. ఆయనకి పవరుంది. దానికి మనం భయపడాలి. తప్పడడుగు వేశావా అనక విచారించవలసి వుంటుంది." అన్నారు ప్రిన్సిపాల్.

"నేను అపాలజీ చెప్పి తీరాలన్న మాట."

ముగ్గురూ తల ఆడించారు.

"అలా ఆత్మవంచన చేసుకోలేను. మీకు పదవులు, అధికారాలు అంటే భయం. తప్పుచేసిన శ్రీహరిని మీరు సమర్థించగలరు. ఎందుకంటె అతడికి డబ్బుంది. పవరున్న నాన్నవున్నాడు. విద్యార్థి యూనియన్ బలముంది. నేను ఏకాకిని. నా వర్గం మనుషులే నన్ను సమర్థించడానికి రారు ..థాంక్స్ సార్ . థాంక్స్ టు ఆల్"

రాజీనామా యిచ్చివేశాను. వాళ్లు నిర్ఘాంతపోయారు.

ఆగస్టు 11.

నేను వుద్యోగం మానివేసినట్లు నాన్నకి తెలిపింది. నాన్న నాకు నచ్చ చెప్పాలని చూశారు నేనేం మాట్లాడ లేదు. చీకటి పడేదాకా యింటినించి కదల్లేదు "ఉద్యోగం మానేశావుట ..." అంటూ పరామర్శలు వస్తాయని.

రాత్రి పడయ్యేదాకా చెరువుగట్టుమీద ఏకాంతంగా కూర్చున్నాను. మళ్ళీ నిరుద్యోగినయిపోయాను. మళ్ళీ వాంటెడ్ కాలమ్స్ వెతగాలి. ఈ రోజుల్లో వుద్యోగం దొరకడమంటే మాటలా?

ఆగస్ట్ 13.

పెద్దక్క పిల్లలు వెళ్ళిపోయారు. ఇల్లు నిశ్శబ్దమయిపోయింది. రాజీనామా యిచ్చానని నాన్న ముభావంగా వుంటున్నారు. ఇంటి దగ్గర కూర్చోడానికి చాలా బోర్‌గా వుంది. బయటికి వెళ్ళడానికి భయం.

ఆగస్టు 20.

నాన్న ఈ మధ్య పగలంతా యింటి దగ్గర కనిపించడంలేదు ఉద్యోగం మానివేసి నప్పటినుంచీ ఆయనకీ నాకూ మధ్య సరిహద్దురేఖఏర్పడింది. అమ్మనిఅడిగాను.

"సంపాదించేవాడివి యింటిదగ్గర కూర్చున్నావు. ఆయనకూడ కూర్చుంటే కుటుంబమెలా సాగుతుంది నాయనా? ఇదంతా మాఖర్మ." అమ్మగొంతు బాధ, కోపంతో నిండివుంది.

ఇంటా బయట శత్రువునయిపోయాను. నన్ను అర్థంచేసుకున్న వాళ్ళెవరూ లేరు దరిద్రుడి ఆత్మాభిమానం పొగరుగా కనిపిస్తుంది. పారిపోయే కుక్కమీద పసిపిల్లాడుకూడ రాయి విసురుతాడు.

ఆగస్టు 24.

రెండు అడ్వర్‌టైజ్‌మెంట్లు చూసి అప్లయ్‌చేశాను యూనివర్సిటీ గోల్డు మెడలిస్టుని. నా తెలివితేటలకి గుర్తింపు లభించి తీరుతుంది.

సెప్టెంబర్ 3.


హోటల్లో శ్రీహరి మిత్ర బృందంతో కనిపించాడు. "ఏమిటి విశేషాలు మాస్టారూ?" వ్యంగ్యంగా అడిగాడు

"నాకు తోడుగా మరో దౌర్భాగ్యుడ్ని పంపిస్తారని చూస్తున్నాను."

శ్రీహరి మిత్రులు అదేదో ఘనకార్యమన్నట్లు పక పక నవ్వారు. శ్రీహరి ముఖం గర్వంగా వెలిగిపోయింది."నిప్పు ముట్టుకుంటే ఏమవుతుంది?"

"మీలాంటి బంగారు తండ్రులకి నిప్పు ముట్టుకున్నా కాలదు. కాలేది మాలాంటి సామాన్యులకే. మీ వైభవాన్ని సాహసాన్ని మీసాటి మనుషులపైచూపించండి. చాలంజీగావుంటుంది. చీమల్ని చంపడానికి ఏనుగులు దండయాత్ర చెయ్యక్కర్లేదు "

శ్రీహరి బృందం నోర్మూసుకుంది.



రేపయినా వాళ్ళు పశ్చాత్తాప పడకపోరు.

సెప్టెంబరు 10.

ఇంటిదగ్గిర ఎన్నాళ్ళు కూర్చోను? ఒక ప్రయివేటు కంపెనీలో వుద్యోగ ముందని ప్రొద్దుటే వెళ్ళాను. తొమ్మిదింటికి ప్రొప్రయిటర్ వచ్చాడు. నేను వచ్చినపని చెప్పాను.

నా సర్టిఫికేట్లు చూసి నోరు వెళ్ళబెట్టి "ఇంతచిన్న ఉద్యోగానికి రావడంఏమన్నా బాగుందీ? మిమ్మల్ని అలాంటిచిన్న పనులకి వినియోగించలేను" అన్నాడు.

ఉద్యోగం అత్యవసరమని చెప్పాను. నమ్మకంగా పనిచేస్తానని చెప్పాను.

"ఇంత యిదిగా అడుగుతున్నారు కనుక మా అబ్బాయికి ప్రయివేటు చెప్పండి. బియ్యే రెండేళ్ళనుంచి డింకీ కొడుతున్నాడు. ఓ వంద రూపాయి లిస్తాను."

అంగీకరించాను. ఏదో చిన్న ఆధార ముండాలి. నా ఖర్చులకి కూడ నాన్న నేమి అడగను?

అక్టోబర్ 14.

సాయంత్రం యింటికి వచ్చేసరికి వాసంతి, మామయ్య యింటిదగ్గరున్నారు. వాళ్ళెందుకు వచ్చారో అర్థమయిపోయింది.

భోజనాలదగ్గర మామయ్య పెళ్ళి విషయం కదిపాడు. నాన్నకీ అమ్మకీ వాసంతి కోడలవడం ఇష్టమే. మామయ్య కాంట్రాక్టులుచేసి బాగా సంపాదించాడు. ఘనంగా కట్నం యివ్వగలడు. ఇతర వేడుకలు జరపగలడు.

"ఉద్యోగ మొచ్చేదాకా పెళ్ళికి నా కిష్టంలేదు తర్వాత చూద్దాం" అన్నాను.

మామయ్య తొందరలో జరిగిపోవాలంటాడు. నేనంగీకరించలేదు.

మామయ్య కోపంగా బుసలు కొట్టాడు.

భోజనమయ్యాక వాసంతి నాగదిలోకి వచ్చింది. యువతిలాగే వుండాలని అభిలాషపడే యువతిలాంటి సెటప్‌లో ముగ్ధంగావుంది. మామయ్య కాస్సేపు కులాసా సంభాషణం జరిగింది.

"నీకీ పెళ్ళి యిష్టంలేదా బావా?" వాసంతి ప్రశ్న.

"బంగారు పిచికవి నిన్ను కాదనగలనా?" ఆమెని దగ్గరగా తీసుకుని బుగ్గమీద చిటికవేశాను.

వాసంతి దూరంగా జరిగింది. "మరి పెళ్ళికి వాయిదా ఎందుకు? ఉద్యోగం రాకుండా వుంటుందా? మావాళ్ళకి తొందరగా వుంది."

"నామీద నాకు నమ్మకం కలగనీ వాసంతీ ...ఇరుకు గదినుంచి విశాలమైన హాల్లోకి రానీ! అప్పటిదాకా నీకూ నాకూ సుఖంలేదు."

వాసంతిని మామయ్య పంపి వుంటాడు. లేకపోతే ఆడపిల్ల తన పెళ్ళి గురించి అంత స్పష్టంగా మాట్లాడలేదు.

అక్టోబర్ 15.

ప్రొద్దుటే మామయ్య వాసంతీ వెళ్ళిపోయారు కోపంగా. అప్పట్నుంచీ అమ్మ నన్ను సాధిస్తూనేవుంది. నేను త్త అప్రయోజకుడ్నని ఆమె భావం.

అక్టోబర్ 30.

రవివర్మ పెళ్ళికి విశాఖ వచ్చాను. పెళ్ళిలో ప్రొఫెసర్ ఛత్రపతి కనిపించారు "ఏం చేస్తున్నావోయ్?" అనడిగారు.

పరిస్థితి చెప్పాను.

"కమిటీ కాలేజీలు రాజకీయాలమీద ఆధారపడివుంటాయి. రేపు ప్రొద్దుట నాకు కనిపించు" అన్నారు వెళ్ళిపోతూ.

ఛత్రపతిగారి అభిమానానికి పులకరించిపోయాను. ఆయనవల్ల తిరిగి మంచి రోజులు వస్తాయేమో!

రవివర్మ పెళ్ళిలో పాత స్నేహితులు చాలామంది కనిపించారు. చదువులో నాకంటె వెనకబడి వుండేవారు జీవితంలో నాకంటె ముందు వున్నారు. దట్స్ ఫేట్!

అక్టోబరు 31.

ఛత్రపతిగారింటికి ప్రొద్దుటే వెళ్ళాను. ఆయన ఎయిర్‌పోర్టు కెళ్ళారని చెప్పాడు నౌకరు. వరండాలో పేపరుచూస్తూకూర్చున్నాను.

"మీరా .... యిక్కడున్నారేమిటి?.... యింట్లోకి రాకుండా."

తలెత్తిచూశాను. ప్రొఫెసరుగారి అమ్మాయి. మెరుపుతీగలాంటి అందం ఆమెది. ఒకటికి రెండుసార్లు చూడాలనిపిస్తుంది.

"అలా కొత్తగా చూస్తారేమిటి?రండి" తనచేత్తో నన్ను లేవదీసింది. ఆమెస్పర్శకి పులకరించి పోయినా, వాస్తవం నన్ను హెచ్చరించింది.

కాని నేనేం చెప్పినా ఆమె వినిపించుకోలేదు. డైనింగ్ హాల్లోకి తీసికెళ్ళింది. రెండేళ్ళ కుర్రాడు డెస్కుమీద యిడ్లీ చిదిపిపోస్తున్నాడు.

"మధు ...నాన్నగారు వచ్చారా" కుర్రాడ్ని నాకందించింది.

ఈ అమ్మాయికేం పిచ్చిపట్టలేదుకదా!

ఆమె వేడివేడి యిడ్లీ నెయ్యినాముందు పెట్టింది. "తీసుకోండి....నామీద మీకింకా

తక్కువ. ఎప్పుడూ లేదనకూడదు. వందకు మించియ్య కూడదు. మున్సబ్బు పెసిరింట్లంటావ్....వాళ్ళు మనకు తిరి గియ్యకపోతే అళ్ళకే ఊళ్ళో పరువు పోద్ది. పైగా పెతినోటు మీదా అళ్ళ సాక్ష్యం ఏయించుతుంటే యీలు తప్పితే అళ్ళ కోర్టులో నీ తరుపున రావాలి అద్దదీ కిటుకు .మరో విషయం ఏంటంటే ... బేవరస కేసులేమైనా తగిలితే కోర్టు వెళ్ళ కుండా పెసిరింటుతో చెబితేచాలు. పెసి రెంటే మనకు రుణపడ్డాడు కనుక అవత లోడి డబ్బు గట్టిగా ఒసూలు చేపిస్తాడు. మరొకోసారి పెసిరింటు తనడబ్బు ఎగ నాం పెట్టొచ్చు . ."

"మరి పెసిరెంటు ఎగ్గొడితే మార్గం లేదా" క్లాసుతో తెలివిగల పిల్లాడిలా అడిగాను.

"అందులోనేవుంది సమాధానం.ఆలో చించుకుని రేపురా. అన్నట్టు ఆ పంతులు కనబడితే డబ్బుకు కటకటలాడి పోతన్నాను. అమ్మాయి రేపు పురుడు కొచ్చింది. నోటు సర్దమన్నానని చెప్పు."

"అట్లాగే" అని లేచాను.

"అన్నట్టు అల్లుడూ, ఆపరేషన్ అయి పోయినట్టేగా.''

"అదేంటి మాఁవా అట్లడిగావ్. ఎప్పుడో ఆయిపోయిందిగా చిన్నదానికి అయిదోఏడు కూడాను ..."

"అన్నట్టు మాపిల్ల పురుడు కొచ్చింది గందా. ఉయ్యాలొకటి చేయించాలయ్యా- ఊళ్ళో వడ్రంగెవడూ కనపట్టంలా వచ్చి ..."

"ఎందుకు మాఁవా మా యింటిలో ఉందిగా వాడుకోండి. ఇంకా మాకు ఏ పిల్లలు ఊగబొయ్యారు...."

"అంతేసనుకో చూద్దాంలే పురుడు రానీ. . "

పట్టనట్టన్నాడు బ్రహ్మం!

* *

మర్రోజు ఉయ్యాల కుర్రాడి కిచ్చి పంపి కాస్త ఆలస్యంగా వెళ్ళాను. బ్రహ్మంచాలా ఆనందంగా వున్నాడు. ఉయ్యాల గురించేమో ననుకున్నాను.

"ఏంటానందం మనవడు పుడతాడనా" మామూలు లౌక్యం ఒలకబోస్తూ.

"ఏడిపినట్టుంది. ఎవడు పుట్టినా మనకు కర్చే గదబ్బాయి- మనకేమైనా దమ్మిడీ వడ్డీ వచ్చేనా ఆ నాటకాల ఎంకడి నోటు తాలూకు నోటిచ్చా. గుంజికొడుకు లకెత్తుకుంటూ వచ్చి పెళ్లాంతో సహా కాళ్ళమీదపడి నెల గడువడిగాడు పరువు కాపాడమన్నాడు. అందాకా పెళ్లాం గొలుసు తాకట్టు పెట్టాడు. నాటకాలేంటి?"

"అందుకా ఆనందం? అయినా నే నంత నిక్కర్చిగా వసూలు చెయ్యగల నంటావా మాఁవా?"

"నా తర్ఫీదులో ఎవడన్నా చెడిపోవ టమే! చూస్తావుండు నీచేత లక్షలు తిప్పించకపోతే?"

"ఏం లక్షలో నాకేదో భయంగా వుంది."

"భయంలేదు గియంలేదు కాని . . డబ్బుందన్నావుగా మొదటి పద్దు నాకే యివ్వు."

"నీకా."

"ఏఁ యియ్యతగ్గ పద్దును కానా?"

"అదికాదు మామా, నీకు డబ్బు మిటని?"

"మున్సబు తమ్ముడు పొలం కొంటు న్నాట్ట. అర్జంటుగా డబ్బు కావాలన్నాడు నా దగ్గర్లేదు. అయిదువేలు సర్దు రెండు రూపాయలు వడ్డీ యిస్తాను."

"మరి నీకేమిటి లాభం?"

"ఆమాట నివ్వడగ్గూడదు నేను చెప్ప కూడదు."

చిరునవ్వు నవ్వాను.

"నోటు రాసుంచనా మరి?........"

బ్రహ్మం!

"నీకూ నాకూ మధ్య నోటెందు కులే."

"అలాంటి బుద్ధి తక్కువ మాట మరెప్పుడూ అనకు."

అదరిపోయి అతనివంక చూశాను.

"ఇవ్వాల్టికీ పాఠం చాలుపో...."

చప్పున తలొంచుకొని లేచొచ్చాను.

* *

మర్నాడు అయిదు వేలూ తీసుకెళ్ళిచ్చి నోటు పుచ్చుకున్నాను. బ్రహ్మం చిద్వి లాసంగా ముఖంపెట్టి.

"నా పాఠాలేం యెక్కినట్లు లేవు. నిన్న డబ్బడిగితే యియ్యాల తెచ్చి యిస్తావా? కొడుకు అయ్యాను మనియార్డు పంపమన్నట్టేనా?"

కొంత్త ఆలస్యంగా యివ్వాలేమో నని పించింది.

"ఓరి అల్లుడూ, డబ్బడిగినోడి కాలు అరంగుళం అరక్కుండా ఎప్పుడూ ముట్ట

చెప్పాను. నువ్వు డబ్బిస్తే యీడుతరాలు గుర్తుండాలి అడగంగానే చేతిలో పెడితే వాడికది అరుపుకాదు, అల్లుడి కట్నం అనిపిస్తుంది. తీసుకునే ముష్టికొడుకు చెయ్యి నీచేతి కిందుండాలి. నీయింటి అరుగులికి ఆడి ముడ్డి అతుక్కుపోవాలి. వాకిట్లో ఆడి చెప్పులు ముక్కలు కనపడాలి. అడిగినంతా యియ్యకూడదు. వడ్డీ తేల్చగూడదు. ఆడి పేణం తోకలో వున్నప్పుడు కూర్చోబెట్టు పోయిందేం లేదు కనుక ఓ గ్లాసు మంచి తీర్థం యియ్యి. ఇవ్వదల్చు కున్నదానికి ఓ వంద ఎక్కువేసి రాయించు వడ్డీ .."

అని ఆగి ...ఓనవ్వు పారేసి,

'వడ్డీ నూటికి రూపాయనే రాయించాల ప్రక్క మడత కాగితంలో నిజం వడ్డీ సంగతి రాసుంచాలి. సాక్షి సంతకాలకు పెద్దోళ్ళను వాడే పిల్చుకురావాలి. నీ కడుపులో చల్లకదిలే పనిలేదు. అక్షరం ముక్క రానోడయితే రాయించి యివ్వటానికి నమ్మకస్తుణ్ని నువ్వే కబురంపి పిల్చుకో, రాసినందుకో రూపాయి ఆడి చేతే యిప్పించు. నోటు రాసేటప్పుడు తూర్పు దిక్కుకు తిరిగి కూర్చోవాలి. వర్జ్యం, వారం. చూసుకుంటుండు నీకా రోజు యియ్యటం యిష్టం లేకపోతే డబ్బందలేదని చెప్పి పంపించు అన్నట్టు డబ్బు సాధ్యమైనంతవరకు ఒకళ్ళ దగ్గర తెచ్చి యిచ్చానని చెబుతుండాల. ఆళ్ళు నమ్మరనుకో, పద్ధతి పద్ధతే....

డబ్బు చేతిలో పెట్టేముందు నోటు యివరాలు తరిచి తరిచి చూసుకో, రాసేవాడు పుచ్చుకునే వాడితో కుమ్మక్కై కుట్రలు కొడుతుంటారు యింటన్నావా.."

"వింటున్నాను మాఁవా."

"తిరాస్థి ఎవడి పేరుందో ఆడు సంతకం చెయ్యాల. నూటికి తొంభై కేసుల్లో ఆస్తులు పెళ్లాల పేరుంటాయి. ఈళ్ళు గాలి గుమ్మటాలయ్యుంటారు. అన్నట్టు .... డబ్బిచ్చి లేచేముందు ఏం చేస్తావ్!"

అర్థం కాలేదు. భగవంతుడు కనబడి వరం కోరుకోమంటే వరం మర్చిపోయిన వాడి ముఖం పెట్టాను.

"పిచ్చోడా, నోటు స్టాంపుకీ, రాసిన కాగితానికీ ఎవరి డబ్బులు పడినయ్యో చూసుకో కాగితం రెండు పైసలవుతుంది. ఆడిదగ్గర వసూలు చెయ్యి నీతో కాపరంచేసే కళ ఆడికప్పుడే అంటుతుంది.

..అన్నట్టు నీ నోటు కాగితం, స్టాంపూ ఆ పోస్టు మేస్టరు దగ్గర పట్టుకొచ్చాను. జేబులో ఓ పావలా ఉంటే ఆయనకిచ్చిపో ఆ నక ఏమైనా అనుకుంటాడు."

"మరి నువ్వు చెప్పిన రూలు ఇక్కడ వర్తించ దేంటి?" బ్రహ్మం పక పక నవ్వి.

"భేషు సదువు పూర్తయినట్టే గురుదచ్చిణ కింద లే.. పో ..."

"అలాగే మాఁవా అన్నట్టు గేదె ఎండిపోతావుంది, రేపటినుండి పాలవాడిక మరోచోట చూసుకోండి."

బ్రహ్మం ముఖం ఎలావుందో చూడకుండా లేచొచ్చాను. □□□

"పడవ ఎక్కుదామా?" అన్నాను.

"మీతోటా .. ఒకసారి అయిందిగా సంబరం."

నేను లాలించి నెమ్మదిగా తెలుసుకున్నాను. పెళ్ళయిన కొత్తలో దివాకర్, దీప కోనసీమ వెళ్ళారు. సాయంత్రం గోదావరీ తీరానికి షికారు కెళ్ళారు. అక్కడే చిన్న పడవ వుంది. పడవవాడి కోసం చాలసేపు చూసినా వాడు రాలేదు. చివరికి యిద్దరూ పడవమీద జల విహార యాత్రకి వెళ్ళారు. కెరటాలకి పడవ తల క్రిందులయింది. దీప షాక్‌తో బిగిసి పోయింది. దివాకర్ నెమ్మదిగా ఒడ్డుకి చేర్చాడు. చీకటిపడింది.

వెన్నెల వచ్చింది తడి బట్టలతో బంధువుల యింటికి వెళ్ళలేక అక్కడే బట్టలు ఎండబెట్టుకున్నారు. ఏకాంతంలో... గోదావరి కెరటాల సంగీతం వింటూ ... వెన్నెల్లో ...చలికి ఆగలేక ... యిద్దరూ ఒకటయ్యారు.

ఇటువంటి రహస్య అనుభూతులు భార్యాభర్తల మధ్య బాగుంటాయి....నాకు మాత్రం దీపమీద అంతులేని కోపం వచ్చింది. 'ఉపయోగించిన వస్తువు' అన్న భావం గుర్తుకొస్తోంది.

నవంబర్ 10.

మధుకి జ్వరం. మందులు యిచ్చినా ఏం తగ్గలేదు. సాయంత్రం మిసెస్ కైలాసం యింటికి పార్టీ కెళ్ళాను. దీప రాదని పిలవలేదు. నేను వచ్చేసరికి దీప కాళికలా కూర్చుంది "బాబుకి ఎలా వుందని" అడిగాను.

"వాడికెలా వుంటే ఏంలెండి? మీ సరదాలు తీర్చుకు వచ్చారుకదా ...ఇంట్లో పసిపిల్లాడు అలా వుంటే యిష్టమొచ్చినట్లు తిరిగి వస్తారా?" దీప గయ్యిమంది.

మధు ఉదయం కంటె బాగున్నాడు. జ్వరం తగ్గిందికూడ.

"నౌకరుచేతమందులుపంపితేమీబాధ్యత తీరిపోయిందా? . . ఛీ .మీ రింత కర్కోటకటం మనిషనుకోలేదు .. వాడేం దారేపోయే దానయ్యకాదు.మీ కొడుకు తెల్సా?"

వాడు నా కొడుకా??? అంతరాత్మ అంగీకరించడంలేదు. దీప భార్యయినపుడు వాడేమవుతాడు???

నవంబర్ 12.

మధు పత్యం తిన్నాడు. వాడ్ని ఎత్తుకు తిరిగితేకాని దీప కోపం పోలేదు. మధు 'డాడీ' అంటూంటే అదోలా వుంది.

నవంబర్ 29.

నాన్నదగ్గర్నుంచి వుత్తరం వచ్చింది. మావయ్య పెళ్ళికి తొందర చేస్తున్నాడట. లేకపోతే నా చదువు కయ్యే బాకీ తీర్చమంటున్నాడుట. హాస్తవం రాస్తే వాళ్ళు భరించలేరు.

డిశంబర్ 2.

ఇంటికి వెళ్ళిరావాలి. లేకపోతే పరిస్థితి తారుమారవుతుంది. ఆఫీసులో పని తెమలడం లేదు ..

డిశంబర్ 5.

సాయంత్రం యింటికి వచ్చేసరికి ముసలయ్య మధుని ఆడిస్తున్నాడు. "అమ్మగారు క్లబ్‌కెళ్లారండి ..భరతనాట్యం చేస్తారట... " అన్నాడు ముసలయ్య.

నేను క్లబ్‌కెళ్ళేసరికి చీకటి పడింది. ఆహూతులతో సభ నిండివుంది. దీప నాట్యాన్ని అందరూ వూపిరి బిగపట్టి చూస్తున్నారు. నా మనస్సు కళమీద లేదు.

స్వార్థంమీద వుంది. నాకు చెందిన వస్తువు అలా నలుగురి ముందూ ప్రదర్శనివ్వడం యిష్టంలేక పోయింది.

"ఇక నువ్వు నాట్యం చెయ్యకూడదు" ఇంటికి రాగానే అన్నాను.

"మీవన్నీ కళాకళలు. మీ పోరు మీదే నేర్చుకున్నాను ..."

మళ్ళీ దివాకర్ ప్రసంగం వచ్చేసింది. ఆమె నా భార్యగా కనిపించడం లేదు. పరాయి సొత్తనిపిస్తోంది.

"నాకోసం నేర్చుకున్నావ్ నాకోసం మానెయ్."

దీప ఏడుస్తూ పడుకుంది.

డిశంబర్ 10.

వంట్లో బాగోలేక మధ్యాన్నం లంచ్‌కి వచ్చేశాను. నాన్ననిచూసి బిగిసిపోయాను. అదృష్టవశాత్తు వుదయం దీప శ్రీకాకుళం పెళ్ళికి వెళ్ళింది. ముసలయ్యవల్ల అంతా తెలుసుకుని మండిపడ్డారు. "వంశాన్ని మంట గలిపావురా అప్రాచ్యపుకుంకా .. వెధవముండ నా కోడలట్రా ...ఛీ. ..నీ యింట గంగ ముట్టినా పాపమే "నేనేం చెప్పినా ప్రయోజనం లేకపోయింది. ఆయనది పాత రక్తం. కొత్త మార్పుని సహించలేదు. "డబ్బుకోసం కక్కుర్తి పడ్డ వెధవ్వి .... నీకూ మాకు సంబంధం

లేదు...." అని వెళ్ళిపోయారు.
డిశంబర్ 18.

దీపని అర్థం చేసుకోవడం కష్టమే అవుతోంది. ఆమెకు గతమంటే చాల యిష్టం. ఏదో సందర్భంలో గతాన్ని చెబుతూనే వుంటుంది. దివాకర్ ప్రసక్తి వస్తే భరించలేకపోతున్నాను.

జనవరి 7.

దీప పుట్టినరోజు. తొందరగా యింటికి వెళదామని ప్రయత్నించాను. కుదరలేదు. దీప రెండుసార్లు ఫోన్ చేసింది ఆఫీసుకి.

నేను తెచ్చిన ప్యాకెట్లన్నీ దీప విసిరి పడేసింది. "మీకు నాకంటె ఆఫీసే ముఖ్యం" అంటూ.

నా తప్పులన్నీ బుద్ధిగా అంగీకరించాను, "ఏ శిక్ష విధించినా సిద్ధమే."

దీప లోపలకెళ్ళి టిఫిన్ తీసుకు వచ్చింది. "మీ కిష్టమని కజ్జికాయలు చేశాను."

నేను కాదనలేక ఒకటి తిన్నాను. కజ్జికాయలు నాకు సహించవు. దీప ఆశ్చర్యంగా చూస్తూ "ఎప్పుడుచేసినా డబ్బా లాగించేసేవారు? ఏంవచ్చింది?" అన్నది.

మళ్ళీ దివాకర్ ప్రశక్తి వచ్చేసింది. నా వ్యక్తిత్వాన్ని చంపుకుంటూ అనుక్షణం దివాకర్‌ని అనుసరిస్తూ వుండాలి. దీపకి నేను భర్తనికాను....దివాకర్.... దివాకర్....

దీప బలవంతంగా నోట్లో పెట్టింది. పుట్టినరోజున ఆమెని నొప్పించలేక "ఆరోగ్యం బాగాలేదు దీపా" అన్నాను లోపలికెళుతూ.

ఫిబ్రవరి 1.

వాసంతి శుభలేఖ అందింది....పొరపాటు చేశాననిపించింది. వాసంతిని చేసుకుంటే జీవితం క్రమపద్ధతిలో ముందుకు సాగేది. ఈనాడు నేను ఎదిగిపోయినా, మానసికంగా దారుణంగా బాధపడుతున్నాను. సాంసారికంగా ఏకాకిని.

మామయ్య కివ్వవల్సిన ఎనిమిదివేలు పంపేశాను.

ఫిబ్రవరి 23.

దీప స్నేహబృందంతో ఫిల్మ్ పిక్‌నిక్ కెళ్ళింది. ఆరోగ్యం బాగాలేక యింటి దగ్గరే వుండిపోయాను. సాయంత్రందాకా పుస్తకాలతో కాలం గడిచిపోయింది. బుక్‌రాక్ వెతుకుతూంటే నీలంరంగు ఫైలు కనబడింది. యాభైకిపైగా వున్నాయి కాగితాలు.

ప్రేమలేఖలు ...దీప....దివాకర్.

ఇద్దరికీ కాలేజీలోనే పరిచయమయింది. దివాకర్ ఏకాకి. అతడి తెలివితేటలుచూపి ఛత్రపతి సాయంచేశారు. ఇంటికి వస్తూండేవాడు.

దీపరాసిన వుత్తరంమీద నా దృష్టి నిలిచిపోయింది.

"దివా....నువ్వు విశాఖ ఎప్పుడు వస్తావ్? అర్జంటుగా నువ్వు నాన్నగారిని కల్సుకోవాలి. మనం గెస్టు హౌస్‌లో గడపిన రాత్రులు నాకు తీర్పుని చెబుతున్నాయి. డాక్టర్‌ని కల్సుకుంటే 'ప్రెగ్నంట్' అని చెప్పింది. తొందరగా మన పెళ్ళి జరిగిపోవాలి...."

నాలో సెగలు పొగలు రేగినయ్. పెళ్ళికి ముందే చాలకథ నడిచిందన్నమాట ....పురోగమనంకోసం ఎన్నుకున్న దారి



1977 ప్రారంభంలో తన భరతనాట్య అరంగేట్రం ఇచ్చిన కుమారి రేణుక. 'నాట్యకళా సెల్వన్' శ్రీ పి.జి. చెల్లప్ప శిష్యురాలయిన కుమారి రేణుక భరతనాట్య అరంగేట్రంకు జస్టిస్ రామ ప్రసాదరావు అధ్యక్షత వహించి, ఆమె నృత్యాన్ని అభినందించి ఆశీస్సులందచేశారు.

టౌనునుంచి ఆ ఏజన్సీ ప్రాంతంలో కూరల వ్యాపారంచేసే మాణిక్యం అంటే అప్పలనర్సకు ఇష్టం.

మాణిక్యం బంగాళాదుంప, అరిటికాయ, చేమలాటి కూరలూ, పళ్ళూ మైకా గని దగ్గర పనిచేసే వారి ఇళ్ళ దగ్గర అమ్ముతూంటుంది. చిన్న చిన్న మొత్తాలు వడ్డీకి ఇస్తుంది. ఆమె ఇక్కడ ఉన్నరోజుల్లో రాఘవుల హోటల్లో భోజనం, కాఫీ, టిఫినూ తీసుకుంటుంటుంది.

అప్పలనర్సని చెల్లెలా అని సంబోధిస్తూ చనువుగా మంచం వాల్చుకుని వాళ్ళింట్లో పడుకుంటుంది మాణిక్యం. వాళ్ళ పిల్లల్ని ఎత్తుకు ముద్దులాడుతుంది. వాళ్ళా ఊరువచ్చిన కొత్తల్లో ముందుగా పరిచయమైనదీ, వ్యాపారంలో మెలకువలు చెప్పినదీ మాణిక్యమే.

ఎంత చనువైనా అభిమానం వున్నా ఉచితంగా కాఫీ, భోజనాలివ్వరు, రాఘవులూ, అప్పలనర్సా. మాణిక్యం అలా అడగనూ అడగదు. ఏ చేగోడీయో, అక్కా!! నోట్లో వేసుకో' అని అప్పలనర్స ఇస్తే వెళ్ళిపోయే రోజున పండో

లెటర్స్

ఎమ్.వి.యస్. సత్యనారాయణమూర్తి

వరహాలరాజు బుర్ర గోక్కున్నాడు విచారంగా. రెండు వెంట్రుకలు రాలాయి. విశ్శబ్దంగా వాటిని శల్యపరీక్షచేసి టకీమని అడిగాడు, "ఇవి నీవా? నావా? లేక మనిద్దరివా?"

నాకు ఒళ్ళుమండింది. "అంట్లవెధవా! నీబుర్ర నీవు గోక్కుంటే నా వెంట్రుకలు ఎందుకు రాలుతాయి? నీవి రాలుతాయి గాని."

"నిజమేననుకో. అయినా నీకూ డేంద్రఫ్ వుందికదా. నీవీ ఈ మధ్యన రాలుతున్నాయి కదా అని."

వాడు చెప్పిందికూడా నిజమే. ఈ మధ్యన నాజుత్తుకూడా ఊడిపోతోంది. మాట తప్పించాలని అన్నాను. "అయితే ప్రేమను ప్రేమించటం మానవా?"

వాడుమళ్ళీ బుర్రగోక్కుందామని అనుకున్నాడు గాని, మళ్ళీ వెంట్రుకలు రాలతాయేమోనని భయపడి మానేశాడు.

"ప్రేమను ప్రేమించటమేకాదు. ఆరాధిస్తున్నాను. చివరికి ప్రాణంకూడా ఇస్తాను."

"ఒక పెన్ అప్పివ్వగలవురా?"ఆశగా అడిగాను.

"ప్రాణం ఇవ్వగలనుగాని అప్పివ్వలేను. కావాలంటే నాతల ఇస్తాను తాకట్టు పెట్టుకో" తాపీగా అన్నాడు సిగరెట్ వెలిగించి.

"పోనీ ప్రేమతో డైరెక్టుగా చెప్పేయ్"

"భయం"

"పిరికి సన్యాసీ! ఒకపది అప్పివ్వలేవు ధైర్యంగా మాట్లాడలేవూ. నీ కెందుకురా ప్రేమ?"

సన్యాసిరావు ఆవులిస్తూ వచ్చాడు. "పిలిచావా గురూ!" అంటూ.

వాడిని లోపలికి పంపేసి అన్నాను, "మాట్లాడవేం?"

"ప్రేమా, దోమా అనితిట్టకు. నాది అమరప్రేమ" సినిమా డైలాగ్ చెప్పాడు వున్నట్టుండి 'అమర ప్రేమకి జై' అన్నాడు పిచ్చిపట్టినట్లు.

"ప్రేమ ఇంటిపేరు 'కె' కదరా. 'అమర' అని మార్చేసుకుందా?"

వాడికి అర్థంకాలేదు. "చూడు రామ


నాథం...."

"నాపేరు వరహాలరాజు, రామనాథం కాదు."

నాకు చిరాకు వేసింది. "నేను చెప్పింది వింటావా! వినవా?"

"చెప్పు!"

రూంలో గ్రేస్ అనాటమీ పుస్తకాన్ని తలగడగా పెట్టుకొని రాగాలు తీస్తున్న ప్రసాద్ ఛప్పునలేచి చెప్పు తీసుకుని వచ్చేడు మా ఇద్దరిమధ్యకీ.



"చెప్పెందుకు తెచ్చావురా?" అడిగాను ఎందుకు తెచ్చాడో అర్థంకాక.

"చెప్పు అవి వరహాలుగాడు అడిగాడుగా. అందుకు తెచ్చాను."

వాడి చెప్పుని అవతలకి గిరవాటేసి, వాడిని బయటకు గెంటేసి తలుపు వేసేసాను.

"నేను చెప్పేది వింటావా?"

వాడు ఏలోకంలో వున్నాడో, మళ్ళీ అన్నాడు "చెప్పు."

ప్రసాద్ కిటికీలోంచి చూస్తూ, "చెప్పిదిగో" అని అరిచాడు చెప్పు ఆడిస్తూ.

కిటికీ మూసేసి అన్నాను "ప్రేమను డైరెక్టుగా ఎప్రోచ్ అవ్వు. అదేబెస్ట్."

"అంతే నంటావా?"

"అంతే!"

రెండురోజులు గడిచాయి.

నా కన్నీళ్లొచ్చాయి


తుంగ మొలవని యకరన్నర మడి
తుంగభద్ర కాలువలో తడిసి కరువు దీర నీళ్ళొచ్చాయి.
మా ఊరికి కరంటు మోటరు పంపుసెట్టొచ్చి, కరువుదీర పంట
లొచ్చాయి.
నాలాంటి బక్కోళ్ళ 4.34 లక్షల హెక్టార్లు తడిసినాయంట.
తుంగభద్ర దిగువ కాల్వ, ఎగువకాల్వ, రెండు దశలూ, కడప-
కర్నూలు కాల్వ అభివృద్ధి పథకం, కడెం, వంశధారం ప్రాజెక్టులు—
ఇన్నీ గాక
మరో 51 మధ్యతరహా ప్రాజెక్టులు చేపట్టినారంట.
ఐదో పంచవర్ష ప్రణాళికలో భారీవీ, మధ్యతరహావీ పథకాలకు
సుమారు రూ. 370.25 కోట్లు ఖర్చుపెడతారంట.

డైరెక్టరు,

సమాచార, పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హైదరాబాదు.

21/77-78



ఆరోజు ఉదయం క్లినిక్స్ అయిన తరువాత ప్రేమ హాస్టల్‌కు వెళ్తూంటే వరహాలరాజు పిలిచాడు.

ప్రేమ తిరిగిచూసింది.

వరహాలరాజు ధైర్యంగా అన్నాడు, "మీతో ఒక్కవిషయం మాట్లాడాలి."

ప్రేమ ఆశ్చర్యంతో తడిపి, చిన్నగా నవ్వి అంది. "చెప్పండి త్వరగా హాస్టల్‌కు వెళ్ళి చదువుకోవాలి."

"మిమ్మల్ని ప్రేమిస్తున్నాను ప్రేమా" అనేసి భయంతో కాసేపు వణికి, దిక్కులు చూడసాగాడు వరహాలరాజు.

ప్రేమ నవ్వింది. ప్రేమ నవ్వుకు ముందున వెళ్తున్న అమ్మాయిలు వెనక్కి తిరిగి చూశారు. నవ్వినవ్వి కాసేపు అలిసిపోయింది.

"చాలాపాత డైలాగ్ సార్ మీరు చెప్పింది, మీ మొహంలాగే చాలా మాసిపోయింది. చూడండి వరహాలుగారూ?"

వరహాలరాజు ఆశగా చూశాడు ఆమె వేపు.

"చూడమంటే నావేపు చూడమనిగాదు మీకు ఎనాటమీలో గోల్డుమెడల్ వచ్చిందా"

"..........."

"పోనీ ఫిజియాలజీలో........కనీసం ఫార్మకాలేజీలోనైనా మెడల్ వచ్చిందా?"

"గోల్డుమెడల్స్ లేవుగాని మీకు కావాలంటే అప్పుచేసయినా సరే రోల్డుగోల్డువి కావలసినన్ని మెడల్సు కొంటాను."

ప్రేమ బిగ్గరగా నవ్వింది. ప్రక్కనున్న భవనగర్ వార్డులోని పేషెంట్లు ఉలిక్కిపడ్డారు.

"అవికావు రాజుగారూ, నాకు నిజమైన మెడల్సుకావాలి. నాభర్త మిలట్రీ ఆఫీసర్లా భుజంచుట్టూ మెడల్సు తగిలించుకోవాలి. మీకా సామర్థ్యం వుందా?" అని ప్రేమ ముందుకు వెళ్ళిపోయింది.

* * *

అంది.

"ఔను. సంటోణ్ణి సంకనెట్టుకో. పిల్ల ఇంటికాడుంటది. ఎవర్నా చూస్తారు." అంది మాణిక్యం.

"పేసింజరు ఎళ్ళాక ఎళ్దాం" అంది అప్పలనర్స.

"అలాగే" అంది మాణిక్యం.

* * *

ఇప్పచెట్టుక్రింద సాయంత్రం నాలుగు గంటలు దాటాక సంత జనం పలచబడ్డాక పేకేజీపెట్టి పక్కన వెనుదిరిగి కూర్చున్న రాఘవులు, ఇంచుమించుగా అతనికి తగు లుతూ కూర్చున్న యువతి. చూపించింది మాణిక్యం అప్పలనర్సకు.

కట్ బనియనూ బుజంమీద గళ్ళ తువ్వాలూ, బిలిసిన క్రాపూ. అతను రాఘ వులే. పక్కనున్న పేకేజీపెట్టి తమదే.

తర్వాత ఆయువతివైపు ప్రసరించాయి వాడిగా అప్పలనర్స చూపులు.

పొడుగాటి నల్లని జడ. జడలో ఏవో తెల్లని పువ్వులు. నేలపై ఆన్చిన చేతులు పచ్చగా ఉన్నాయి. నల్లని జాకెట్టు, గులాబిరంగు పువ్వుల చీరా. వెనుకనుంచే అందంగా ఆకర్షణీయంగాకనుపించే ఆమె రూపం. అప్పలనర్సను ఆహ్లాదపరచలేదు. గుండెల్లో మండినట్లయింది. చివాలున వెనుదిరిగి,పగబట్టిననాగులా బుసకొడుతూ ఇంటిముఖం పట్టింది.

"ఓర్చుకో సెల్లలా. ఇది ఎందర్ని చూపిందో! మీ మావకాడ శాశ్వితంగా ఉండిపోతాదని అనుకోక." అని హితవు చెప్పి వెళిపోయింది మాణిక్యం.

ఆ హితవు. తలకెక్కలేదు అప్పల నర్సకి. తానెంత కష్టపడుతూంది. ఈ సంసారం ఎదగాలని తామెంతో ధనవం తులు కావాలని, రాత్రనక పగలనక వళ్ళుహూనం చేసుకుంటూన్నది! ఇతను కులకడానికా, ఆవేశం దుఃఖం ఆపుకో లేక అవస్థపడసాగింది అప్పలనర్స.

రాత్రి భోజనాలయి నిద్రకుపక్రమించే వరకూ ఎలానో నిగ్రహించుకుంది అప్పల నర్స. రాఘవులు ఆమెమీద చెయ్యివెయ్య బోయేసరికి తాచులా లేచింది. "నన్నంటక దానికాడకే ఎల్లు. దానితోటే ఊరేగు." అని రాఘవులు ఎంత నచ్చజెప్పచూసినా అప్పలనర్స మాటే వినిపించుకోలేదు. రెచ్చిపోయి నోటి కొచ్చినట్లల్లా తిట్టి "నిజంచెప్పు" అని నిలేసి అడిగింది.

విసిగి సహనంచచ్చిన రాఘవులు "నా ఇష్టం నా ఇష్టమొచ్చినట్లు ఉంటాను" అన్నాడు.


"సస్తానయితే." అంది అప్పలనర్స.

"సస్తే సావు. నన్ను సంపక." అని గోడవైపుతిరిగి పడుకున్నాడు రాఘవులు.

వేసవి ప్రారంభించటంవలన ఉక్కగా ఉండటంవలన. పంచక్రింద అరుగులమీద మంచాలు వాల్చుకు పడుకుంటున్నారు రాఘవులూ అప్పలనర్సా పిల్లలూ.

కళ్ళుమూసుకు పడుకున్న రాఘవులికి కాస్సేపటికే నిద్ర పట్టేసింది. అర్ధరాత్రి దాటాక బాధతో ఎవరో అరిచిన అరుపు విన్పించి కనులు విప్పాడు.

అంతే దిగ్గునలేచాడు. మంటలమధ్య అప్పలనర్స-ఖంగారుగా అరిచాడు. ఎవరి నన్నా సహాయం కావాలని అర్థిస్తూ మంచంమీద ఉన్న పిల్లల్ని వాకిట్లోకి విసి



వరహాలురాజు విచారంగా ఎలక్ట్రిక్ పోల్‌లా నిలబడ్డాడు.

ప్రేమ గర్వానికి నాకు ఒళ్ళుమండింది. ప్రేమకి గర్వభంగం చెయ్యాలనిపించింది. ఒక పథకం ఆలోచించి, చెయ్యవలసింది వాడికి చెప్పాను.

ఆరోజు ఉదయం సూర్యుడు ఎనిమిక్ పేషెంటులా డల్‌గా వున్నాడు.

వరహాలరాజు ప్రిన్స్‌పాల్ రూంలోకి అడుగుపెట్టి నిలబడివున్నాడు ద్వారపాల కుడిలాగ. ప్రిన్స్‌పాల్ తలెత్తకుండా వ్రాసేసు కుంటున్నాడు.

"చూడండి సార్...."

ప్రిన్సిపాల్ చూశాడు.

"మీరు నా మర్యాద, గౌరవాన్ని కాపాడాలి."

ప్రిన్స్‌పాల్ గలగలా నవ్వి. నీకు మర్యాద గౌరవం వుండి ఏడిచాయా అన్నట్లుగా చూపి "వాటికేమయిందీ" అన్నాడు.

"ప్రేమ అనే ఫైనలియర్ స్టూడెంట్ నేను ఆమెను నిరాకరించానని, మా పేర్లతో వెడ్డింగ్ కార్డ్సు ప్రింట్‌చేయించి అందరికీ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది షార్."

ప్రిన్స్‌పాల్ ప్రక్కన బాంబు పడినట్లు అదిరి పడ్డాడు.

"వ్వాట్!"

"అవునుసార్ మీమీద ఒట్టు."

"వెడ్డింగ్ కార్డేదీ?"

"నాకివ్వలేదు సార్. ఇస్తే మీకిస్తాను"

"సరే నువ్వెళ్ళు. చూస్తాలే" అని ఫైలు ముందుకు లాక్కున్నాడు.

వారం రోజుల తరువాత రాజు వెడ్డింగ్ కార్డు తీసుకువెళ్ళి ప్రిన్స్‌పాల్ ముందుంచాడు.

ప్రిన్స్‌పాల్ పాతసంగతులు మరిచిపోయి "హా....హా....పెళ్ళా? సంతోషం"

అన్నాడు నవ్వి.

వరహాలరాజుకి మండిపోయింది. జరిగింది టూకీగా చెప్పాడు. "ఈ వెడ్డింగ్ కార్డ్ ప్రేమ బాగ్‌లోవుంటే,దొంగతనంగా బేగ్ కొట్టేసి సంపాదించాను సార్."

ప్రిన్స్‌పాల్ ప్యూన్ని పిలిచి ప్రేమను పిలుచుకు రమ్మన్నాడు.

కాసేపటికి ప్రేమ వచ్చింది.

"ఏమమ్మా! ఇది నీ బేగేనా?" అని అన్నాడు హేండ్‌బేగ్ చేత్తోపట్టుకుని.

"అవునుసార్ నాదే. క్లాసులో నా ప్రక్కన పెట్టుకుంటే ఎవడో దొంగవెధవ పట్టుకెళ్ళిపోయాడు" అంది రాజువేపు కోపంగాచూస్తూ.

"నువ్వు ఇలాంటి దానివనుకోలేదు. నువ్వు రాజుకి క్షమాపణ చెప్పుకోవాలి."

ప్రేమకి అర్థం కాలేదు. "ఎందుకు సార్, నేనేం తప్పుచేసానని."

ప్రిన్సిపాల్ ప్రేమమీద వెడ్డింగ్‌కార్డ్ గిరవాటేసాడు. ప్రేమ అది చదివి, వరహాలరావువేపు అనుమానంగా చూసింది. వరహాలరాజు మెలికలు తిరిగిపోతున్నాడు.

రాజు తన వెనకపడి మేరేజి ప్రోపోజల్స్ చేయడం, తను నిరాకరించడం అవీ చెప్పింది ప్రిన్సిపాల్‌కి. ప్రిన్సిపాల్ మొదట్లో నమ్మలేదు కాని రాజు ప్రవర్తన చూపి నమ్మేడు. రాజుమీద మండిపడుతూ "మొదటి తప్పుగా నిన్ను వదిలేస్తున్నాను. ఇలాంటి పన్లు మళ్ళీ చేస్తే ..." రాజు సుడిగాలిలా బయటకు వెళ్ళిపోయాడు.

నా పథకం ఇలా బెడిసికొట్టుతుందనులేదు. నెలరోజులు గడిచిపోయాయి. ఈ నెలరోజులు వరహాలుగాడు అయిపులేడు. చచ్చిపోయాడేమోనని అనుమానం వేసి ప్రసాద్‌ని అడిగాను వాడి విషయం. వాడు ఒకరోజంతా వూరంతా తిరిగి రొప్పుకుంటూ వచ్చాడు.

"ఒరేయ్ సత్యం ... మన రాజు..."

"చచ్చిపోయాడా?" అన్నాను విచారంగా. "ఈ హిందూదేశంలో ప్రేమికుల జీవితాలు ఇంతేరా" అని బరువుగా నిట్టూర్చాను.

"ఛఛ వాడు చచ్చిపోలేదురా. బ్రతికే వున్నాడు. ఎక్కడో తెలుసా? మన కాలేజీ లైబ్రరీలో."

ఆశ్చర్యపోయాను. "మన లైబ్రరీలో పనిచెయ్యడానికి కొత్తగా ఏ అమ్మాయేనా చేరిందా?"

"కాదురా. మన వరహాలు మారిపోయాడురా. పూర్తిగా చెడిపోయాడు. రోజుకి పదహారు గంటలూ కూర్చుని చదివేస్తున్నాడొరేయ్!సమాధిలోకి వెళ్ళిపోయాడు."

వరహాలరాజుకి లవ్వైటీస్ అనే ఈ ప్రేమ రోగం వచ్చి ఇలా బాగుపడిపోతాడని కలలోకూడా అనుకోలేదు. పది సంవత్సరాల క్రిందట, అంటే నేను థర్డియర్‌లో రెగ్యులర్‌గా వున్నప్పుడు షేనూ అనుకున్నాను లైబ్రరీకి వెళ్దామని. కాని ఎప్పుడూ వెళ్ళలేదు. ఈమధ్య మధ్యాహ్నం పూట రూంలో గొడవగా వుంటే లైబ్రరీకి వెళ్ళి నిద్రపోతుంటాను. అంతేగాని చదవడానికని ఎప్పుడూ వెళ్ళలేదు.

ఫైనల్ ఇయర్ పరీక్షలు ఇంకో నెల రోజులున్నాయి. నన్ను, ప్రసాద్‌ని అన్ని పరీక్షలకీ 'డిబెయిన్' చేసారు.

ఆ రోజు ఉదయం ప్రసాద్ రేస్ గుర్రంలాగ పరిగెత్తుకుంటూ వచ్చాడు.

"ఈ విషయం విన్నావా?....వరహాల

విశ్శబ్దమైపోయింది ఒక్కసారి.

రాఘవులు కూతుర్ని చెయ్యిపట్టుకు నడిపించుకుంటూ, చంకన అతని కొడుకుతో. రాఘవుల మంచం దగ్గరకొచ్చింది మాణిక్యం.

ఆమె హృదయం ద్రవించిపోయింది. మాణిక్యానికీ ఎవరూ లేరు. ఎవర్తో దూర బంధువులు తప్ప. భర్త చిన్నతనంలోనే పోయాడు. ఆమె వ్యాపారిగా, ఋణదాతగా, అందరికీ ఆత్మీయురాలే.

"ఎంతపని చేశావు రాఘవులూ." అని గుండె చరుచుకు ఏడుస్తూన్న మాణిక్యాన్ని చూసిన రాఘవులు కళ్ళల్లోంచి నీళ్ళు దార కట్టాయి. అతనేమో చెప్పాలనుకుంటున్నాడు, గొంతు పెగలటం లేదు. పెదవులు విడటంలేదు. నాలుక కదలటంలేదు.

చేతి సౌజ్ఞతో తన పిల్లల్ని పెంచమని మాణిక్యానికి చెప్పాలనుకున్నాడు. కాని చేతులు కదలటం లేదు.

"నీ పిల్లలకోసం బెంగపడక బాబూ! ఎంత పాపం చేసుకున్నారు బిడ్డల్లారా! ఈ నోరులేని పిల్లలు నీకేటి సేశారు దేవుడా! ఎంతపని చేశావు దేవుడా!" అని కళ్ళు తుడుచుకొని, "ఈ బిడ్డల్ని నాను పెంచుతాను రాఘవులూ, ఇయ్యాళనుంచీ ఈ పిల్లలు నా పిల్లలు-నీ పిల్లలు కాదు." అని ఏడుస్తూన్న మాణిక్యాన్ని "అమ్మా! నీ పేరు?" అడిగాడు ఇనస్పెక్టరు.

"మాణిక్యం" చెప్పింది.

వార్డుబాయ్. రాఘవుల ముఖంమీదికి దుప్పటి లాగాడు. రాఘవుల శవానికి దహన సంస్కారం చేయించి పిల్లల్ని తీసుకొని ఇంటికి వెళ్ళిపోయింది

* * *

చాలా రోజుల తర్వాత సంతలో రాఘవుల చెల్లెలు వరాలమ్మని "నీతిలేని ముండ. జాతిలేని ముండ. ఆ రాఘవుల్ని తగులుకుని పచ్చటి సంసారంలో నిప్పులు పోసింది. ఆళ్ళ ఉసురూ, ఆళ్ళ బిడ్డల ఉసురూ పోసుకుంది" అని, ఆవేశంగా తిట్టడం ప్రారంభించిన మాణిక్యం.

"రాఘవులు నాతోడబుట్టినోడు, తప్పు సేశానని నన్ను సేరదియ్యలేక పోయాడు. అడికీ నాకూ రంకుకట్టి నోళ్ళు అనబగిస్తారు" అని ఏడుస్తూన్న వరాలమ్మను చూపి స్థాణువులా చేష్టలుదక్కి నిల్చుండిపోయింది.

రాఘవులు ఎప్పుడో తనతో ఒక చెల్లెలుంది. కాని మా తలిదండ్రుల కడుపున చెడబుట్టింది. అనటం గుర్తువచ్చి ఆమె ముఖం పశ్చాత్తాపంలాటి బాధతో కళ తప్పింది.

ఘోరమైన నేరంచేసిన దానిలా ముడుచుకుపోయింది మాణిక్యం. భారంగా తల వంచింది.

తర్వాత ఆ పిల్లల్ని దగ్గరకు తీసుకున్న మాణిక్యం ఏడ్చింది.

ఆమె ఎందుకు ఏడుస్తోందో తెలియని పిల్లలు బిక్కమొహాలేశారు.

గలగలా మాట్లాడుతూ, నవ్వుతూ, చమత్కారంగా మాట్లాడుతూ, కూరల వ్యాపారం వడ్డీవ్యాపారం చేసే మాణిక్యం మితంగా మాట్లాడుతూ, గంభీరంగా ఉదాసీనంగా మారిపోయింది.

ఆమె ఎందుకలా మారిందో ఎవరికీ తెలియదు. □□□



మనిషికి ఏం కావాలి?

— కొమ్మూరి వేణుగోపాలరావు

బడ్డాడు.

"ఇదుగో, నీవంటతగలేసేసరికితెల్లారే ట్టుంది — కొంచెం కాఫీ పెట్టు-పొద్దున విడిచిన లుంగీ కూడా నీళ్ళల్లో వెయ్యి-ఏం వింటున్నావా?"

లక్ష్మి కాఫీ యిచ్చివెళ్ళింది. కాఫీ తాగి గ్లాసు అక్కడపెట్టి టైం చూశాడు ఆంజనేయులు.

"ఏమేవ్, నీ వరాలు తగలెయ్యి— ఇవాళ అవుతుందా లేదా? నాకు పనుందని చెప్పిన రోజునే నీకుమరీ రోగమొస్తుంది"

లోపల్నుంచి జవాబు రాకపోయేసరికి మరింత మండిపడి లేచి లోపలికెళ్ళాడు. స్టవ్‌మీద అన్నం వుడుకుపడుతోంది. లక్ష్మి దొడ్లో కంచాలు కడుగుతోంది. కుర్రాడు పొయ్యి దగ్గర బూడిదలో ఆడుకుంటు న్నాడు.

"ఏమేవ్, ఈ గాడిదకొడుకు బూడిద తింటున్నాడే—ఎక్కడ చచ్చావు నువ్వు? ఇంకా ఎంతసేపు?—ఆనందరావుకి ఎని మిదికల్లా వొస్తానని చెప్పా—నీ కసలు బుద్ధుందా?"

"అయిపోయిందండీ .... ఇవాళ పని మనిషి రాలేదు... గిన్నెలవీ కడిగే సరికి ఆలశ్యమయింది...." అంటూ లక్ష్మి కడి గిన కంచాలు లోపలికి తీసుకువచ్చింది.

"పొద్దుటినుంచి ఏం చేశావు? అసలు నీరోగమిట్లాకాదు-ఫస్టునుంచీ పనిమనిషిని మానిపించేస్తా—"

ఆంజనేయులు కేకలకి కుర్రవాడు బావురుమన్నాడు.

"నోరు ముయ్యరా వెధవా—పో, పోయి వాణ్ని పడుకోబెట్టిరా—త్వరగా వడ్డించు."

అన్నం తింటున్నాడు.

ఎదురుగా నిలబడి వుంది లక్ష్మి.

"ఏమండి .... ఆనందరావుగారి దగ్గర ఏం పని?"

"అది నీ కనవసరం—నీ పని నువ్వు చూసుకో—ఇంట్లో పని కరెక్టుగా చెయ్యి-పిల్లాడికి కావలసిందేమిటో చూసుకో— ఇల్లు శుభ్రంగా వుంచు—నా బట్టలూ అవీ రెడీగా వుంచు,—ఇవీ నీ పనులు. ఏం అర్థమయిందా? నా విషయాల్లో వేలుపెట్టకు —ఏం? ఆడదానికి చెప్పే విషయాలుంటై చెప్పకూడనివి వుంటై—తెలిసిందా? నే నెంత చెపుతానో అంతే తెలుసుకోవాలి నువ్వు. అర్థమయిందా?" అన్నాడు ఆంజ నేయులు పీటమీదనుంచి లేస్తూ.

అర్థమయింది అనలేదు లక్ష్మి.

రాత్రి మూడింటికి వచ్చిన భర్తను నిరాకరించలేని లక్ష్మి, నిద్రలో భర్తకోరిక తీర్చేటపుడు, కలత నిద్రలోకి మారి, మగతగా, ఆ గుడ్డి వెలుతురులో, ఆ దగ్గర తనంలో, ప్రతి జంతువుకీ అనుభవమయిన ఆపేక్షతో,

"ఏమండీ, ఎందుకండీ ఆ పేకాటలూ, రేసులూనూ, నా మాట వినండి." అని ఏదో అనబోయింది.

"నోరు ముయ్యి. — ఇది ఆఖరి వార్నింగు. ఈసారి నా విషయాలు ఎత్తావా —మూతి పళ్ళు రాలగొడతాను—ఆడ ముండవి ఇంట్లో పడివుండి ఇంటిపనులు చూసుకో. ఏం అర్థమయిందా?"

అతని తిట్లు అతనికేమీ అడ్డురాలేదు...

శాస్త్రకారుడు చెప్పిన భార్యా లక్షణాల్లో 'రెండవది' తప్ప మిగిలినవి భర్తలందరూ ఇష్టపడతారు. □

కథ కానిదీ కథ!

ప్లాట్‌ఫాం మీదికి అడుగుపెట్టిన అర్ధ నిమిషానికే ట్రైన్ వచ్చింది. జనం లోపలి కెక్కిన ప్రతి ఒక్కరికీ లక్షరూపాయలు యిస్తారన్నంతహడావిడిగా ఎక్కసాగారు.

అయిదు నిమిషాలకు యింకో ట్రైన్ వస్తుందిగా అని ఆగి కాఫీ త్రాగటానికి కాంటీన్ వైపు నడిచాను.

సరిగ్గా అందుకోసం తల తిప్పి చూసి నప్పుడే అతణ్ణి చూశాను.

అతను .... నలిగిన పాంటు, నలిగిన షర్టు, ముఖంలో ఆకలి. ..నిరుద్యోగి అను కోవడానికి సందేహం లేదు. మొత్తంమీద నన్ను అమితంగా ఆకర్షించింది అతని చూపులు. అవి దొంగచూపులకు మల్లే వున్నాయి. ఎవరూ చూడ్డం లేదుకదా నన్నట్లు చూపినవైపే చూస్తూ ఎనిమిది దిక్కుల్నీ లెక్కపెడుతున్నాడు. నలుగురు ఒకచోట వుంటే వాళ్ళ వెనక్కి వెళ్ళి కాసేపు నిలబడుతున్నాడు.

నాకు యింటిదగ్గర పెద్ద పనేమీ లేదు. తాపీగా సిగరెట్టు వెలిగించి నిలబడ్డాను. ఆ వ్యక్తి అటూ యిటూ యింకోమారుచూసి కాంటీన్ గోడ పక్కనే తిన్నెమీద ఎవరో తాగేసిపెట్టిన కాఫీగ్లాసు. చేతిలోకి ఎత్తు కున్నాడు. నా గుండె ఝల్లుమంది. గ్లాసులో మిగిల్చిన ఒకటి రెండు గుక్కల్ని తాగేసి మూతి తుడుచుకుని మళ్ళీ వచ్చి అతను మనుషులమధ్య నిలబడ్డాడు. తను చేసిన పని ఎవరూ గమనించలేదుకదా అన్నట్టు చుట్టూ ఓమారు చూసి నిలబడి కాఫీ తాగుతున్న వాళ్ళు ఒక్కొక్కరు ఎంత కాఫీ మిగులుస్తారా అని ఆశగా చూడసాగాడు.

నేను భారంగా ముందుకు కదిలి కాఫీ తీసుకుని నెమ్మదిగా త్రాగుతూ ఆ వ్యక్తిని నేను గమనిస్తున్నానని అనుకోడానికి అవ కాశం లేకుండా అతనివైపు చూడసాగాను.

నేను కాఫీ సగం తాగేలోపలే యింకె వ్వరో గ్లాసులో సగానికి సగం వదిలిపెట్టి వెళ్ళిపోయారు. ఆ వ్యక్తి ఆ గ్లాసువంక ఆశగా చూసి దాన్నందుకుని తాగడానికి అవకాశంకోసం చూస్తున్నాడు. అసంకల్పి తంగా నేనూ కాఫీ సగం వదిలిపెట్టి గ్లాసును యింతకు ముందతను ఉంచిన చోటే ఉంచి గబగబా దూరంగా నడిచి మనుషుల వెనక నిలబడి ఆ వ్యక్తిని చూడసాగాను.

అతను దొంగలా ఎంగిలి గ్లాసుల వద్దకు నడిచి రెండు గ్లాసుల్లోని కాఫీని ఒకే గ్లాసులోకి ఒంపుకుని ఆ తర్వాత.. అతి సాధారణంగా నేనూ మీరూ కాంటీన్‌లో ఇరవై పైసల బిళ్ళ పడేసి కాఫీ తీసుకుని ప్లాట్‌ఫాంమీద నిలబడి కాఫీ తాగమంటే ఎలా తాగుతామో....ఆ వ్యక్తి అలా స్టైయిల్‌గా అందరిపక్కనా తనూ నిలబడి కాఫీ త్రాగసాగాడు.

నా గుండెలో ఏదో నరం మెలితిరిగి నట్టయింది.

—వేమూరి సత్యనారాయణ



వుంటామో మనకు తెలిసి ఫొటో అనేసరికి, తెలియని కుతూహలం కలుగుతుంది.

మెడచుట్టూ మెత్తని పాము. కళవళపడని కనలికలలో నేనూ నిజంగా నాకు నేను ముద్దొచ్చాను.

"ఈజ్ యిట్ నాట్ లవ్‌లీ?"

"రియల్లీ లవ్‌లీ" అనేశాను అనుకోకుండా.

మొత్తం నాలుగు కాపీలున్నాయి.

"ఇన్ని దేనికి?"

"మీకు ఒకటి నాకు మూడు."

"పాపం చాలా కష్టపడ్డారు. రండి. కాఫీ యిప్పిస్తాను."

ఇద్దరం లేచాం. మెత్తటి గడ్డిలో క్యాంటిన్‌వైపు ఒకరి ప్రక్కగా ఒకరు నడుస్తూండగా తన చేతిని నావైపు అందిస్తున్నట్లుగా జాచాడు. కాదనలేకపోయాను. చేయి జాచి అతని చేతిని పట్టుకున్నాను.

ఇద్దరం ఎన్నాళ్ళబట్టో స్నేహంగా వున్న ప్రాణమిత్రులులాగా చెట్టాపట్టాలేసుకుని నడుస్తున్నట్టు....యీ దృశ్యం నాకే ఎంతో మనోజ్ఞంగా అనిపించింది.

కేంటిన్ యిద్దరం ఎదురెదురుగా కూర్చున్నాం.

ఏం మాట్లాడాలి? జీవితంలో ఎన్ని వందల సందర్భాలలోనో యాతనపెట్టే సమస్య. ఎవర్నెవర్నో కలుసుకుంటున్నప్పుడు, అనుకోకుండా ఏవేవో పరిచయాలు

అనిపించింది. అదీ మొదట కొన్ని రోజులే! ఆ తరువాత బోడి మెస్సు భోజనం కూడా మొహం మొత్తింది!

నా రూం మేట్లలో వొకడైన వీరభద్రా నికి వున్నట్టుండి వొకరోజు విపరీతమైన కడుపునొప్పి ఒచ్చింది. చాలా బాధపడి పోయాడతను. హాస్పిటల్‌కి తీసుకెళ్ళాల్సొచ్చింది. పాపం వీరభద్రం-చాలా టాబ్లెట్లూ కాప్స్యూల్సూ వాడాల్సొచ్చింది.

తేలిందేమిటంటే — అతను తిన్న అన్నంలో సున్నం మోతాదు ఎక్కువయిందని!

అతన్తోబాటే బోడిమెస్సులో చేరిన నేను హడిలిపోయాను. మా తింపువా తారెత్తిపోయాడు.

తింపువా అంటే — నా ఇంకో రూమ్మేటు. అవును, పేరు వింతగానే అనిపిస్తుంది-'తింపువా'! అతను బర్మా దేశస్థుడూకాడు, జాపనీయుడూకాడు. చీనా, ఇటలీ, ఈజిప్టులకి చెందినవాడు అసలేకాడు.

తింపువా భారతీయుడే! మన తెలుగు వాడే!

తింపువా అసలు పేరేమిటో మేమందరం మరిచిపోయాం. బహుశా అప్పటికే అతనూ మరిచిపోయుంటాడు.

చాలామంది మనుషులు బ్రతకడం కోసం భోంచేస్తారు. కొందరు మాత్రం తినడంకోసమే బ్రతుకుతున్నట్టు కనిపిస్తారు. ఈ రెండో కోవకి చెందిన వాళ్ళలో అగ్రగణ్యుడు-తింపువా.

తింపువా-అనగా-తిండికోసమే పుట్టిన వాడు!

వీరభద్రం కడుపునొప్పి చూసి గోడు గోడు మన్నాడు తింపువా. "అయ్ బాబోయ్! ఆ బోడిమెస్సు మన కొంప తీసేట్టుంది. వాడు పెట్టేదే అసలు రెండు చెంచాల చప్పిడికూడు....అందులోనూ సున్నం గ్రట్రా కలుపుతున్నాడూ అంటే! ....భగవాన్:-మనకేది దారి?—నీసంగతి నాకు తెలీదుగురూ!-నాకేది దారి?....మళ్ళీ హోటల్ పాలవాల్సిందేనా?-బోడిమెస్సు వాడు రూపాయిన్నర తీసుకుని రెండు చెంచాలన్నం పెడితే—ఆ హోటలువాడు రెండుంపావలా తీసుకుని ఒకటిన్నర చెంచా అన్నం మాత్రం పెడతాడు! భగవాన్! ఏఁవిటి బాబూ నాకీ అగ్ని పరీక్ష!-నాకిక నిష్కృతే లేదా?...." అని వాపోయాడు.

అయితే ఆ తర్వాత నాలుగోరోజు రాత్రి ఎనిమిదిన్నరకి రెండు బుగ్గల్లోనూ రెండు మీఠా కిళ్ళీలు దట్టించి "మనసా యెటులో-" అంటూ కూనిరాగం తీస్తూ గదిలోకి ప్రవేశించి నన్నాశ్చర్య సాగరంలో ముంచేశాడు తింపువా.

"—ఏఁవిటోయ్! ఏఁవిటి-మరీ అంత ఖుషీగా వున్నావ్? ..ఏఁవిటి సంగతీ?...." అన్నాన్నేను, ప్యాకెట్టులోంచి ఓ సిగిరెట్టుతీసి వెలిగించుకుంటూ.

నా క్యూరియాసిటీ చూసి చిదానందంగా నవ్వి, తనూ సిగిరెట్టు ముట్టించి, రెండు బుగ్గల రెండు కిళ్ళీలూ కసాపిసా నమిలి, సిగిరెట్టుపొగ గుప్పున ఒదిలి—"తీరి పోయింది—" అన్నాడు తింపువా.

"ఏఁవిటి తీరిపోయింది?...."

"ప్రోబ్లెమోయ్ ప్రోబ్లెం! మనల్ని బాధించి వేధించిన భోజన సమస్య ఇవ్వాల్టితో తీరిపోయింది—" అంటూ

"మెడం. నాలుగయిదు సార్లు పిలిచాను మిమ్మల్ని. ఎంతకూ పలక్కపోతే సరికి తట్టి లేపాల్సి వచ్చింది. ఏ లోకాల్లో వున్నారు?"

"అంత పరధ్యానంలో వున్నానా?" వెంటనే నవ్వేసి "ఆడపిల్లని కదా? ఊహ లోకాల్లో వున్నాను."

"ఈ కాలపు ఆడపిల్ల ఏ లోకాల్లో విహరిస్తూ వుంటుందో చెప్పనా?"

"చెప్పండి."

"ఖరీదైన కార్లూ, విశాలమైన భవంతులూ, ఆరడుగుల భారీగా వుండే రాకుమారులవంటి యువకులూ ."

"కరెక్ట్. బాగానే చెప్పారు గాని కారిక్కడ ఎందు కాపినట్లు?"

"మా యిల్లుంది చూశారా ఒకసారి మీ పాదధూళితోపావనం చేయిద్దామని...."

"అలాగే. నాకేం అభ్యంతరం లేదు" అని కారు దిగాను.

ఇద్దరం లోపలకు పోతోంటే నిజంగా అదేదో సినిమా సెట్టింగ్‌లాగానే వుంది. పెద్ద పెద్ద గదులూ, నేలమీద ఖరీదైన కార్పెట్, ఎక్కడికక్కడ కొలిచినట్లు అమిరిపోయిన అధునాతనమయిన ఫర్నిచర్, ప్రతి గదిలోనూ సౌకర్యాలూ, అందమైన డైనింగ్ రూం, ఫ్రిజ్...నాకు మనుషులే కనబడలేదు.

కాసేపటికి మాత్రం ఓ పనివాడూ, యాభయి ఏళ్ళు దాటిన ఓ వితంతువూ కనిపించారు.

"ఆవిడ నా పినతల్లి. ఈ సామ్రాజ్యంలో వుండేది నాకు తోడుగా యీమే, యీ కేశవులూ . అంతే ..."

"అదేమిటి? యింకెవరూ లేరా?"

"చెప్పానుగా లేరని. మా నాన్నగారు పెద్ద బిజినెస్ మేగ్నెట్. ఆయన హార్ట్ ఎటాక్‌తో యీ మధ్యనే పోయారు. తల్లిని చిన్నతనానే పోగొట్టుకున్నాను. ఇంజనీరింగ్ చదువుకున్నాను. ప్రస్తుతం బిజినెస్ నేనే చూసుకుంటున్నాను. యిది నా కథ."

"రెండువందల రూపాయలు సంపాదించుకునే గుమాస్తా వెనక యింత కథ వుందన్నమాట."

"తర్డు ఫారం అమ్మాయి వెనక బి.ఏ. అంత చదువు దాగివుండగా లేనిది."

"నా గురించి మీ కెవరు చెప్పారు?"

"కొన్ని విషయాలు చెప్పకుండానే తెలుస్తూ వుంటాయి సునీతీ!"

"గుడ్. యు ఆర్ స్మార్ట్."

కాసేపటికి యిద్దరం ఆ మేడలోంచి బయటకు వచ్చాం.

"అన్నట్టు.... మీకు ప్రాణంకన్న అధికమైనవారు ఒకరున్నారన్నారే. ఎక్కడా కనబడరేం?"

నిజమే! అక్కడివన్నీ గొప్పగొప్ప గరిటలు!

అక్కడ వడ్డనకూడా చకచకా జరిగి పోతుంది.

ఆడకింగ్‌కాంగ్‌లా వుండే ఒకావిడ (ఈవిణ్ణే 'అన్నపూర్ణ'గా వర్ణించాడు తింపువా!) మొదటగా రంగంలోకి ప్రవేశించి ఏనుగు చెవంత గరిటతో ఆకుల్లో వరసగా అన్నం దిమ్మరిస్తూపోతుంది. ఆ తరువాత ఇద్దరు వస్తాదుల్లాంటి ఆసామీలు ఒక పెద్ద గంగాళాన్ని మోసుకుంటూ వొస్తారు. అందులో సాంబారుంటుంది. ఒకటిన్నర శేరంత గరిటితో మూడో ఆయన ఆ గంగాళంలోంచి సాంబారు తోడి విస్తరాకుల్లో పోస్తూ వెళ్తాడు. అంతలో వో కుర్రాడు వో బుట్టతో ప్రవేశించి అటో అప్పడం ఇటో అప్పడం పారేస్తూ వెళ్ళిపోతాడు... ఇంతలో ఆడ కింగ్‌కాంగ్ పునః ప్రవేశించి పూరగాయా, తాళింపులూ విస్తర్లలో విదిలిస్తూ పోతుంది.

గరిట మెస్సు వడ్డన నిజంగా గొప్ప వడ్డన!

గరిట మెస్సులో శుచీశుభ్రతల గురించి మాత్రం మనం ఏమీ శంకించనవసరం లేదు! ఒకవేపు భోజనాలు జరుగుతూండగానే వీధిలో అప్పుడే దిగిన బండినుంచి వంటచెఱకు మనమధ్య నుంచే లోపలికి చేరవేయబడుతుంది. ఒకసారి ఒక కట్టె జారి భోంచేస్తూన్న వో కుర్రాడి తలని అతిప్రేమగా పరామర్శించితే పరామర్శించింది గాక; మెస్సోనరు (ఆడకింగ్‌కాంగ్) ఎంతో వాత్సల్యంతో ఆ తర్వాత ఆ దెబ్బకి కట్టుకట్టి పంపించిందిగదా! వంట చెరకే కాదు వంటకని బొగ్గుల మూటలు కూడా అప్పుడప్పుడూ భోజనాల బంతుల మధ్యనుంచే లోపలికి చేరవేయబడతాయి. ఆ నుసి కాస్తోకూస్తో విస్తర్లలో పడినా, అందుగురించి ఎక్కువమంది పట్టించుకోరు. పట్టించుకున్నవారు కూడా దాన్నో చక్కటి నంజుడు పదార్థంగా భావించి గుట్టు చప్పుడు కాకుండా అన్నంలో కలుపుకుని మింగేస్తారు. బొగ్గుల నుసేగాక అప్పుడప్పుడూ బొగ్గులు కూడా రాలిపడడం కద్దు. కొంతమందికవి నయిస్తాయి. కొంతమందికి నయించవు. నయించిన వాళ్ళు వాటిని తింటారు. సరిపడని వాళ్ళు—ఇష్టంలేని కూరని అవతలికి నెట్టేసినట్టు ఒక వారకి నెట్టేస్తారు.


ఓహ్! గరిట మెస్సు భోజనమూ, ఆ వడ్డనా, ఆ వాతావరణం—అంతా వర్ణనాతీతం!

"గరిట మెస్సును వదిలిపెట్టనుగాక వదిలిపెట్టను—" అన్నాడు తింపువా.

నాకు మాత్రం అంత తెగింపు లేకపోయింది. "ఏ మెస్సులోనైనా సరే—కమ్మగానూ కడుపు నిండుగానూ తినగలననే పేరాశ ఎటూలేదు-నా బోడిమెస్సే నాకు చాలు...." అనుకుని బోడిమెస్సులో ఆ చంచాల అన్నమే తింటూ ఒచ్చాను

రుచీపచీ లేని చప్పిడి కూడు గొంతులోకి దిగలేక దిగలేక దిగుతున్నట్టు రోజులలా వెళ్తూండగా—ఉఃకోళ్ళ ఒక కొత్త మెస్సు వెలపింది. దానిపేరు "రత్నం మెస్సు."

మెస్సొకటి కొత్తగా వెలసిందీ అంటే నా మటుకు నేను వులిక్కిపడనూలేదు లొట్టలేసుకుంటూ వెళ్ళి అందులో జేరిపోనూలేదు. పాతైనా కొత్తయినా మెస్సుల్లో



సాపాటు అంతా ఒకే మోస్తరు-అంతో యింతో కమ్మగా వుండేచోట కడుపు నిండదు. కడుపునిండా పెట్టేచోట శుచీ శుభ్రతా వుండవు.

కొత్తగా నెలకొల్పబడిన రత్నం మెస్సు గురించి పెద్దగా ప్రచారం ఏదీ జరిగినట్టు కనిపించలేదు. కాని, వోపెన్ చేసిన నెలన్నర రోజులకే — వూళ్ళో మిగతా మెస్సుల రద్దీ రానురానూ క్షీణిస్తున్నట్టు కనపడ్డది. గరిటమెస్సు సంగతి నాకు తెలీదు గాని, మా బోడిమెస్సు మాత్రం కేవలం పన్నెండుమంది భోక్తలతో కళావిహీనంగా, మరీ 'బోడి'గా తయారయింది.

కలియుగంలో పాపభీతిలా చిక్కిపోతూ ఒచ్చిన బోడిమెస్సు కష్టమర్ని చూసి నేను చాలా ఖేదించాను. పోనీ. గరిటమెస్సు పరిస్థితయినా కొంచెం మెరుగ్గా వుందేమోనని మా తింపువాని ఆ విషయం గురించి అడిగేను.

"గరిటమెస్సా?...." అన్నాడు వాడు.

"అవునోయ్.... పాపం ...ఇప్పుడెల్లా వుంది?....మునుపొహబంతి భోంచేస్తూ వుంటే మర్రెండు బంతుల జనం కాచుకుని నిలబడేవారు కదా.... ఇప్పుడు ఆ రష్షంతా అలాగే ఒస్తున్నారా?...."

గుంభనంగా నవ్వేడు తింపువా. "గరిట మెస్సు ప్రస్తావనే నా దగ్గర తీసుకు రావొద్దోయ్! ఏంటల్లా చూస్తావ్? .... నిజమే! .... ఒకప్పుడు నేనా మెస్సుకి కేన్వాస్ చేసేను....చాలామంది నందులో జేర్పించేను ... కాని ... నువ్వేమైనా అనుకో భాయ్ ...రత్నం మెస్సు ముందు గరిటమెస్సనగా ఎంత? ..."

"తింపువా!..."అన్నాను వులిక్కిపడి.

"అవునోయ్ నీతో ఎప్పటికప్పుడు చెప్పాలనుకునే చెప్పడం వాయిదా వేస్తూ వచ్చేను .... ఎంచేతంటే .... నీకు నా

మాటల్లో నమ్మకం వుండదు....ఇప్పు డైనా—నీకు ఒక ట్రయల్ వెయ్యా లనుంటే .... రత్నం మెస్సులో జేరి చూడు....యు విల్ లైకిట్...."

"మరి—నువ్వు...."

"మంచి భోజనానికి మనమెప్పుడూ ముందే వుంటాం భాయ్ ... రత్నం మెస్సులో నేను జేరి ఇరవై రోజులు పైనే కావొస్తోంది...."

అలా తింపువాతోబాటు నేనూ రత్నం మెస్సులో జేరేను.

వండ్రఫుల్!

రత్నం మెస్సు వాతావరణమూఅక్కడి భోజనమూ అక్కడి వడ్డనా—అంతా చూసిన నాకు అనిపించేదేమంటే—

రత్నం మెస్సు మెస్సుకాదు, రత్నం మెస్సుభోజనం మెస్సుభోజనం కాదు!

అవును మరి—మూడు భోజనాల గదులున్న ఆ మెస్సు ముచ్చటైన సంసా రపుటిల్లులావుంది. గుమ్మాలకి పసుపూ కుంకుమా రాసివున్నాయి. కిటికీలకి చక్కటి (చవకబారువి కానేకావు) తెరలు వ్రేళ్ళాడుతున్నాయి. గోడలకి మంచి మంచి ప్రకృతి దృశ్యాలు (బూతు బొమ్మలు కానేకావు సుమా!) తగిలింప బడివున్నాయి. అక్కడి ఫర్నిచర్—టేబుళ్ళూ కుర్చీలూ-కూడా పొందికగా సౌకర్యంగా వున్నాయి. వేడన్నం తింటూ వుక్కపోసి వుక్కిరి బిక్కిరవకుండా సీలింగ్ ఫాన్లున్నాయి.

మెస్ వోనర్ రత్నం స్వంతమనిషిలా వడ్డిస్తూ వుంటాడు. అతన్తోబాటు వంట వాడు కాటోలు — మరొహాడు వడ్డనలో అతనికి సాయపడుతూంటాడు. గడబిడ వుండదు. హడావుడీవుండదు. "తొందరగా నాలుగు మెతుకులు కతికి వేగిరం భోజనం అయిందనిపిస్తే చాలాబాబూ!...." అని అనిపించనే అనిపించదు. వంటకాలన్నీ రుచిగానూ శుచిగానూ వుంటాయి. నా ఫేవరెట్ డిష్ అయిన గుత్తొంకాయకూర రత్నం మెస్‌లో బ్రహ్మాండంగా వొండు తారు. బస్.

రత్నం మెస్‌ని వొదలకూడదని నిశ్చ యించుకున్నాన్నేను.

హఠాత్తుగా వొకరోజు టాంటాం గాడు నన్ను నడివీధిలో నిలవేసి "ఏం గురూ?... నువ్వుకూడా ఆ లేచిపోయిన మెస్సులో జేరిపోయేవటగా? .. " అని అడిగినప్పుడు నేను ఆశ్చర్యపోయి తిక మకపడి నిర్ఘాంతపోయేను.

టాంటాంగాడి అసలు పేరు మా కెప్పుడూ గుర్తుండదు. టమటమా అనీ టముకుటముకనీ పి.ఎన్.సీ. (పిటీ న్యూస్ కరెస్పాండెంట్) అనీ—ఇట్లాంటివే వాడి నామాంతరాలు. ఎప్పుడోగాని ఎక్కడో గాని హఠాత్తుగా గాని కనిపించడు టాంటాంగాడు. నాల్రోజులపాటు నలుగు రికి వరసగా వాడు కనిపించేడూ అంటే వూళ్ళో ఏదో చెప్పుకోదగ్గ విశేషమే జరి గిందన్నమాట.

"అదేంటి అలా తెల్లబోతావేఁవిటి?-" అన్నాడు టాంటాం.

'లేచిపోయిన మెస్సు'—అన్న విశే షణం గురించి ఆలోచిస్తున్నాన్నేను. ఆ ముక్కే వాడితోటీ అన్నాను.

పెళపెళా నవ్వి — "అమాయకత్వం నటించడం నీకు చాతకాదు భాయ్—లేచి పోయిన మెస్సంటే రత్నం మెస్సేనని

నీకు తెలుసని నాకు తెలీదనుకున్నావా? "

రత్నం మెస్సు—లేచిపోయిన మెస్సు!

—ఏఁవిటీ గందరగోళం?

"నిజంగా టాంటాం—నువ్వు చెబుతున్నదేవిఁటో నాకు వొక్క ముక్కా అర్థం గావడం లేదు—" అన్న తర్వాత, నాచేత కొన్ని ప్రామిస్సులుకూడా తీసుకుని నాకు నిజంగానే భోగట్టా తెలీదని నమ్మక తెలీనందుకు గరిటమెస్సులో రైసుగరిటెడు ఆశ్చర్యం ఆశ్చర్యపోయి—"నువ్వొట్టి పింపుల్ మైండెడ్ ఫెలోవి గురూ—" అంటూ విషయం అంతా వివరించి చెప్పేడు టాంటాం.

రత్నం మెస్సులో వొక ఆడమనిషుంది. పేరు నీరజ.

నీరజ రత్నం భార్య కాదు ఇంకొకరి భార్య. ఆ ఇంకొకరి వూరు హైదరాబాదో సికిందరాబాదో ఖచ్చితంగా తెలీదు. పెద్ద హోదా ఆస్తీ అంతస్తూ వుండేవిట అతనికి.

నీరజ భర్త ముసలివాడని వొక వదంతి. ఈవిడ ఆయనకి రెండో భార్యో మూడోభార్యో అయివుండాలని వూహ. వాళ్ళింట్లో రత్నం కార్ డ్రైవర్‌గా వుండేవాడట. ఎలా కుదిరిందో ఏమోగాని-రత్నానికీ నీరజకూమంచిసఖ్యత ఏర్పడింది అది ప్రణయంగా పరిణమించింది. వొకానొక శుభముహూర్తాన (రత్నానికి అది శుభముహూర్తం.నీరజభర్తకి దుర్ముహూర్తం) బోలెడన్ని నగలతో నీరజ రత్నంతో లేచొచ్చేసింది. ఈ వూళ్ళో ఇద్దరూ కలిపి ఈ మెస్సు బిజినెస్సులోకి దిగేరు.

నీరజ చాలా అతదగత్తెట.

సినిమా స్టార్లా?—ఎందుకూ—నీరజ ముందు దిష్టితియ్యటానిక్కూడా పనికిరారుట. నీరజ సౌందర్యం నిజంగా అతిలోక సౌందర్యంట అయితే, ఆవిడెప్పుడుగానీ ఇల్లొదిలి—అదే — మెస్సొదిలి—వీధిని నడవగా చూసినవాళ్ళు చాలా తక్కువ మందిట కాని, ఆ తక్కువమందికూడా ఆమె యొక్క భువనమోహన రూప వైభవంచేత సమ్మోహితులై పోయేరుట వారిలో కొందరు మరీ ప్రేమోన్మత్తులై వొక్కసారైనా ఆమె పొందు ననుభవించాలని నానా విధాలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారట బైటపడి చెప్పుకోవడం లేదుగాని—రత్నం మెస్సులో భోంచేసే ప్రతివారిలోనూ ఆ కోరిక ఏదో వొక స్థాయిలో వుండనే వుందట

—అదీ టాంటాం గాడు చెప్పిన వృత్తాంతం

"పొగిడేస్తున్నాననుకోకు గాని-నువ్వు చాలా బుద్ధిమంతుడివి గురూ! ఇన్నాళ్ళయి రత్నం మెస్సులో భోంచేస్తూ అది లేచిపోయిన మెస్సనే నీకు తెలీదంటే—నాకు 'వండర్‌మేధండర్'గా వుంది మాట జెప్తాను—వినుకో—యేం లేదు—యీ పెయిర్ సెక్సుంది జూశావూ వాళ్ళ పోకిళ్ళన్నీ అదో పిచ్చిధోరణి అతి మంచి అబ్బాయిలంటే వాళ్ళకో వీక్నెసు-ఏదో కళలో వుండి నీరజ నీమీదకూడా వో కటాక్షవీక్షణం ప్రసాదించవొచ్చు—దగ్గరివాడివిగాబట్టి చెప్తున్నా—నువ్వు నీ ఎవ్రెడీలో వుండాలి "

టాంటాం చెప్పిన భోగట్టా నన్ను చాలా కలవరపరచిన మాట వాస్తవమే. రత్నంగురించీ నీరజగురించీ-పాపం—నీరజ భర్తగురించీ—ఎన్నెన్నో వూహలొచ్చాయి.

అంతకాలమూ నమ్మకంగా తనతో కాపురంచేస్తూ వచ్చిన స్త్రీ-హఠాత్తుగా ఓ తెల్లవారుఝామున చూసుకుంటే—ఇంట్లోంచి మాయమైపోయినట్టు తెలిస్తే-పాపం-పరువుగా బ్రతికే మగవాడి మనః స్థితి ఎంత హృదయవిదారకంగా వుంటుంది!

దేన్నయినా సహించి భరించవచ్చు నేమోగాని-భార్యవల్ల జరిగే ఇట్లాంటి తల వంపుల్ని భరించడానికి ఎంత గుండె నిబ్బరం కావాలి?

నీరజ భర్తగురించి ఆలోచించేకొద్దీ నా మనసు వికలమైపోయింది. మాన వత్వం మీదే విశ్వాసం సడలిపో జొచ్చింది. అయితే—

ఇదంతా అనవసరమైన ఆలోచనల వల్ల వచ్చే మనసు జబ్బేగాని, రత్నం వ్యక్తిగత జీవితంగురించీ అతని భార్య అతని భార్య కాకపోవడం గురించీ—నేనెందుకు బుర్రబద్దలు చేసుకోవాలి?

రత్నం మెస్సులో భోజనం బాగుం టుంది. నాకు నచ్చుతుంది. అంతే! మిగతా విషయాలు నాకు అనవసరం—

రత్నం మెస్సుకి నేను మామూలు గానే వెళ్తున్నాను. అయితే—టాంటాం నుంచి భోగట్టా విన్న తర్వాత—మెస్ వాతావరణాన్నీ అక్కడికి భోజనానికి వచ్చే ఇతరుల ప్రవర్తననీ ఇంతకు ముందుకంటే జాగ్రత్తగా పరిశీలించడం మొదలెట్టేను.

నిజమే! భోజనాలు చేసే అందరి దృష్టి భోజనాలమీదేలేదు. అప్పుడప్పుడూ లోపలి గదివేపు కొన్ని వాలు చూపులు. కొందరి మధ్య ఏవో గుసగుసలు. సన్నటి నవ్వులు, కనుగీటులు.

లోపలి గదిలోంచి అప్పుడప్పుడూ సన్నటి అస్పష్టమైన స్త్రీ స్వరం. చేతి గాజుల గలగల. చీరమడతల చిరు సవ్వడి. రత్నాన్ని లోపలికి పిలవడానికి సంకేతం-పొడిదగ్గు

"మీరీ మధ్య సరీగ్గా భోంచెయ్యడం లేదుసార్!-ఒంట్లో బాగుండడం లేదా?-" అన్నాడొక రోజు రత్నం.

నా పరాకుని అతను రుగ్మతగా భావించేడు.

"అబ్బే — అదేంలేదు—" అని ప్రయత్నంమీద నవ్వేను.

"రాత్రికి మాత్రం-పెందరాళే-మొదటి బంతికే వచ్చెయ్యండి సార్ మీ కిష్ట మైన కూర-గుత్తోంకాయ "

గుత్తోంకాయ కూర నా కిష్టమని ఎప్పుడు కనిపెట్టేడో రత్నం!

టాంటాం గాడన్నట్టు—నాలో ఏదో మంచితనం పైవాళ్ళకి కనిపిస్తుంది కాబోలు-నాకు తెలీకపోయినా.

రాను రాను రత్నానికి నేను కొంచెం దగ్గిరవాణ్ని అయ్యేను. మెస్ వ్యవహా రాల గురించి అతన్తో అప్పుడప్పుడూ పిచ్చాపాటీ మాట్లాడుతూ వుండేవాణ్ని.

రత్నానికి పెద్ద ఆలోచనలున్నాయి. మెస్ ఇలాగే మరో సంవత్సరం పాటైనా సజావుగా జరిగితే-ఒక మంచి హోటల్ ప్రారంభించి-దాన్ని బాగా అభివృద్ధిచేసి-అలాగే స్థిరపడిపోవాలని అతని సంకల్పం.

"నీకేం రత్నం-నువ్వు మెస్సు తెరి చేక మేమంతా అంతో ఇంతో శుచిగా శుభ్రతగా తినగలుగుతున్నాం-నీ మెస్సు

స్టాండర్డుని నువ్విలాగే నిలబెట్టుకుంటే-సంవత్సరం(వేం ఖర్మ? — ఆర్నెల్లకల్లా నువ్వో ఫస్టుక్లాస్ హోటల్ మంచిసెంటర్లో ఓపెన్ చెయ్యొచ్చు—" అన్నాన్నేను.

"ఏదోసార్-అంతా మీలాంటి వాళ్ళ చేతి చలవ—" అన్నాడు రత్నం.

రత్నంతో నేను ఎంతో కొంత సన్నిహితంగా మాట్లాడుతున్నాను. టాంటాం మాటల్ని మరిచిపోదామన్నా మరిచిపోలేకుండా వున్నాను. నీరజ ఎలా వుంటుందో చూడాలన్నకోరిక నానాటికీ బలవత్తర మవసాగింది ఆ కోరికని నా బుద్ధిమంతనం ఎంతగా జోకొట్టినా—వూఁ—మళ్ళీ తలెత్తుతోంది.

అయితే—ఒకసారి ఆ అవకాశం రానే ఒచ్చింది.

ప్రిపరేషన్ హాలిడేస్ రావడంవల్ల స్టూడెంట్సు చాలామంది వూళ్ళకి వెళ్ళిపోయేరు. మెస్సుకి కొద్దిమందే ఒస్తున్నారు. ఆ కొద్దిమంది కోసమూ—మెస్ నడుపుతానేగాని ముయ్యనన్నాడు రత్నం.

ఒకరోజు మధ్యాహ్నం లైబ్రరీనుంచి మెస్సు కొచ్చేసరికి బాగా వేళ దాటింది మెస్సంతా ఖాళీ. భోజనం అయిపోయిందేమో అనుకున్నాను డైనింగ్ రూంలో తటపటాయిస్తూ నిల్చున్నాను.

"ఆయన బజారు వెళ్ళేరు—చేతులు కడుక్కురండి " అని లోపలినుంచి స్త్రీ స్వరం వినిపించింది!

ఆవేళ భోజనానికి నాకు నీరజ ఎంతో లేత అరిటాకు పరిచింది. కాని, ఎంత లేత అరిటాకైనా ఉండలేనంత కోమలంగా ఉంది నీరజ.

ఆమె శరీరమంతా లావణ్యం. శబ్దార్థాల వెనుక ప్రతిధ్వనిస్తుందట-గొప్ప కవిత్వం. నీరజ సౌందర్యమూ అట్లాంటిదే-వయసుకూ తనువుకూ అతీతమైనది!

నీరజను పరిశీలనగా చూస్తూ అలా భోంచెయ్యడం నాకు లజ్జ అనిపించింది. "మీ కిష్టమైన పుదినపచ్చడి—ముట్టుకోనే లేదేం? " అంది నీరజ నా ఇష్టాలేవో రత్నం నీరజా కలిపి చర్చించుకున్నారా అనిపించింది.

నీరజ కళ్ళలో ఎంతో దయుంది. ఆ చూపులో ఏదో వేదన-దూరమైపోతున్న ఓడలో వున్న ఎవరో ఆప్తులకి వీడ్కోలు ఇస్తున్నట్టు

భోజనం ముగిసేసరికి రత్నం రానే వచ్చేడు. రెండు బస్తాల బియ్యమూ బొగ్గులమూట ఒకటీ లోపల దింపించేడు. "బియ్యం మూటకీ బొగ్గుల మూటకీ ధరలో ఏమీ తేడా లేకపోతోందిసార్ రానురానూ ఒద్దురాబాబూ ఈ మెస్సు బిజినెస్సు—అనిపిస్తుందొక్కోసారి " అంటూ బలహీనంగా నవ్వేడు.

ఆ తరువాత రత్నంతో అమాటా ఈమాటా మాట్లాడి రూము కొచ్చేసేను.

నీరజని ప్రత్యక్షంగా చూసేక, ఆమెతో మాట్లాడేక-నాలో ఏదో గొప్ప ఆందోళన గాలిదుమారంలా రేగింది. అంత అద్భుత సౌందర్యరాశి, సౌజన్యవతి — ఇల్లూ డబ్బూ హోదా అన్నీ ఒదిలేసి రత్నం లాంటి ఒక సామాన్యుడితో ఎందుకు లేచిరావాలి? రత్నంలో ఏంచూసి? రత్నంతోబాటు గడిపే ఈ ప్రయోగాత్మక జీవితంలో ఏ గ్లామర్, ఏ థ్రిల్ వుంటుందనుకుని?—ఎందుకంత తెగింపు? ఆ

మరుపు మెరిసింది

అర్షద్

వర్షం.

ఇంతింత మేకుల్ని మబ్బులు కక్కుతున్నట్టుగా చీకటి వర్షం.

మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా దంచి కొడ్తోంది వర్షం.

అంచేత —

ఆ వూరికి ఊపిరాడకుంటోంది.ఉక్కిరిబిక్కిరై పోతోంది.

ఆ వూళ్ళో వున్నవన్నీ గుడిసెలే. ఆ రెండువందల గుడిసెల వూరికి మధ్యలో నున్నపెద్ద పాకమటుకు సంఘపు ఆఫీసు.

వీరన్న కూలి సంఘానికి నాయకుడు. నాయకుడంటే ట్రేడ్ యూనియన్ లీడర్నని చెప్పి కార్మిక శక్తిని పణంగా పెట్టి, యాజమాన్యంతో దోస్తీ చేసి, మేడలూ, బేంకులూ, పొట్ట పెంచే గ్రూపుకి చెందినవాడు కాదు వీరన్న. సాధారణంగా కూలి సంఘనాయకులు కూలీలు వుండరు. వాళ్ళను ఉద్ధరించేస్తామని ముందుకొచ్చే (నోకాల్డు) మేధావులు వుంటారు. వీరన్న మేధావికాదు. చదువులో దుంపలబడిని దాటలేదు. అతనికి మార్క్సిజమ్, గాంధీయిజం గురించేకాదు. ఏ ఇజాలగురించి తెలీదు మిగతా కూలీల వలే అతనూ కూలివాడే (పేదవాళ్ళ బాగు గురించి పేదవాళ్ళే ఆలోచించుకోవాలిగాని, వాళ్ళగురించి గొప్పవాళ్ళు ఆలోచిస్తారంటే నమ్మాలా? మేకల బాగు గురించి పులి ఆలోచిస్తుందంటే నమ్మగలమా?)

ఇపుడా సంఘం పాకలో వీరన్నతో బాటు అలగాజనమంతా వున్నారు.

వాళ్ళంతా నర్సిగాడికోసం ఎదురు చూస్తున్నారు

కారుతున్న పాకలోంచి వర్షంలోకి నర్సిగాడికోసం ఎదురు చూస్తున్నారు.

నర్సిగాడికోసం ఎందుకు చూస్తున్నారు?

నిన్న ఒక గుడిసె కూలిపోయింది. కూలిపోయి మూడేళ్ళపిల్ల, ముసిలమ్మ చచ్చేరు. దాంతో మిగతా గుడిసెల్లో వున్నవాళ్ళందరిలో భయాందోళనలు బయ

సాహసం?—కట్టుకున్న భర్త బ్రతుకు అవమానాల పాలుచేసి అతణ్ణి సంఘం దృష్టిలో ఒక అసమర్థుడిగా వాజమ్మగా భార్యని అదుపులో పెట్టుకోలేని నిర్వీర్యు డిగా నిరూపించి—

ఎందుకంత పనిచేసింది నీరజ?

నన్ను పీడించి బాధించి వేధించి ఉన్మత్తుడ్ని చేస్తూ వొచ్చిన ఆ ప్రశ్నకి హఠాత్తుగా వొకరోజు సమాధానం లభించింది. కాని, ఆ సమాధానంకూడా నాకు ఉపశాంతిని ప్రసాదించడానికి బదులు మరింత అశాంతిలో పడేసింది—

ఆరోజు—

* * *

అవును బాగా గుర్తుంది కాలేజీలో క్లాసులు ఎడాపెడా జరుగుతున్నాయి అర్జెంటుగా వొచ్చిపోవలసిందంటూ ఇంటి నుంచి ఉత్తరం భోజనానికి రాబోవడం లేదని చెప్పడంకోసం రత్నం మెస్‌కు ఆరోజు వెళ్లాను.

మూడున్నరై ఉంటుంది

మెస్ అంతా నిర్మానుష్యంగా వుంది తలుపు చేరవేసివుంది. "రత్నం—"అని పిలుద్దామనుకుని, దానికి మారుగా తలుపు తట్టబోయి—ఎత్తినచేయి ఆపేసేను—

లోపలినుంచి స్త్రీ స్వరం—సన్నగా—ఏడుపులో మాటలు—మాటల్లో ఏడుపు- నీరజ గొంతే అది "మీకేం మొగవాళ్లు ఏదొచ్చినా నాకేగా పీఢంట వెళ్లాలంటే కలకొట్టేసినట్టుంటుంది అబ్బ . .ఎంత అసహ్యంగా చూస్తారు ఏం—ఈ బతుకు బ్రతక్కపోతేనేం "

"నీరూ మరేం ఇదివకు యింకో ఆరునెల్లు పోనీ ఐదునెల్లు — వోపిక పట్టు విజయవాడెళ్ళిపోదాం—లేదా—గుంటూరో—తిరపతో—బందరో వెళ్ళిపోదాం హాయిగా దర్జాగా హోటల్ పెట్టుకుందాం మన సంగతి అక్కడెవరికీ తెలియదు అంతవరకూ "

"అంతవరకూ మాత్రం ఇంతే వ్యాపారం డబ్బు డబ్బు వ్యాపారం ఇంతే మీ వ్యాపారం కోసం మెస్సుకి నలుగురూ రావడంకోసం నేను లేచిపోయొచ్చి మీతో వున్నానని చెప్పుకో వాలి అగ్నిసాక్షిగా పెళ్లాడిన మనం . ఇలా పదిమందిలో వూఁహూ లేచిపోయొచ్చినట్టు వూఁ" వెక్కిళ్ళు పెట్టి ఏడుస్తోంది నీరజ.

నిలువునా ఒక్కసారి కంపించిపోయి రాతిబొమ్మనై పోయేన్నేను

రత్నం ఎప్పుడొచ్చేడో—"సార్!—మీరా? " అతని కళ్ళలో విస్మయం, అనుమానం, భయం

ఆ తరువాత రత్నం నన్ను యేమని ప్రాధేయపడ్డాడో, అతని రహస్యాన్ని కాపాడ్డానికి నేనెందుకు మాటిచ్చానో అదంతా ఇప్పుడనవసరం

కాని, నాకెప్పటికీ తీరని అనుమానం వొకటుంది—

సంఘంలో క్రిందివాడు పైమెట్టెక్కి పైవాడు కావాలంటే—చివరకి అతి పవిత్రమైన ఆలుమగల అనుబంధంకూడా అపహాస్యాల పాలు కావలసిందేనా—అని?!

సరదాగా తడిసిన పెద్దింటి పిల్లలా— చక్కగా, హాయిగా తడుస్తూ ఆ పెద్ద భవంతి.

ఆ పెద్ద భవంతి పేరు 'ప్రేమ మందిర్'

ప్రేమమందిర్ కట్టినతని పేరు వరహాల్రాజు

వరహాల్రాజు చాలా పేరున్న మనిషి అతనికి హైద్రాబాద్‌లోనే కాక ఢిల్లీలో కూడా పేరుంది అతని పేరున బోల్డు ఇళ్లు, స్థలాలు, పొలాలు, కంపెనీల్లో వాటాలు, బేంకుల్లో అకౌంట్లు వున్నాయి అంతేగాక అతనికి ఆ పట్నంలో పేరు మోసిన పెద్ద కాంట్రాక్టరుగా కూడా పేరుంది అతని కూతురు అమెరికాలో అల్లుడు దగ్గరుంది కొడుకు లండన్‌లో చదివి, జర్మనీలో ట్రయినింగై ఇండియాలో ఓ కొత్త ఫేక్టరీపెట్టే ఐడియాలో వున్నాడు

వరహాల్రాజు ఎంత పేరున్న మనిషో, అన్ని టేస్టులున్న మనిషి. లోకంలో సరదాల్ని, సుఖాల్ని ఇచ్చేది ఏదున్నప్పటికి అది అతని అనుభవంలోకి రావాల్సిందే. అతనికి గుర్రప్పందాలంటే ఎంత ఇష్టమో గుర్రాలాంటి గుంటలంటే అంత కన్నా గొప్ప ఇష్టం

ఒక నిగనిగలాడే పంచకళ్యాణిలాంటి గుర్రాన్ని వదల్లేక, వదిలివుండలేక తన దగ్గరే అట్టిపెట్టుకున్నాడు దానిలో వయసు పొంగులు చూడగానే అతనిలో ప్రేమ పొంగుతుంది పొంగి పొరలి వరదలై పారుతుంది అంచేత దాన్ని ప్రేమగా 'ప్రేమ' అని పిల్చుకుంటాడు. ప్రేమలేని బతుకు బతుకుకాదని, తెల్సుకున్నవాడై ప్రేమ కోరికమీద పట్నానికి దూరంగా 'ప్రేమమందిర్' అందంగా కట్టేడు. అందాల ప్రేమను అందులో పెట్టేడు

ఆ ప్రేమ మందిర్ సువిశాలమైనది. అతి సుందరమైనది. చక్కని తోట మధ్యలో వున్నది. ఆ భవంతి పెద్దది కూడా ఎంత పెద్దదంటే మూడువందల కుటుంబాలు పట్టేస్తాయి అందులో. కాని చాలా ఇరుకు ఫీలవుతోంది ప్రేమ అంచేత ప్రేమమందిర్ ఇంకా ఎక్స్‌టెండ్ చేస్తాననే హామీ వరహాల్రాజు వద్దనుంచి పొందిందప్పుడే ఆ ప్రేమమందిర్‌కి వరహాల్రాజు వచ్చేది రాత్రులు మాత్రమే. కాని చల్లటి వర్షం, చలిగాలి వేసేటప్పుడు మాత్రం అతని అడ్రసు ఎపుడూ కేరాఫ్ ప్రేమమందిరే.

చల్లటి వర్షం.

చిరు చలిగాలి

చల్లని గదిలో ప్రేమ ఒడిలో చల్లగా, హాయిగా వరహాల్రాజు. ప్రేమ కౌగిల్లో వెచ్చ వెచ్చగా వరహాల్రాజు.

"ఈ కౌగిలి, ఈ వర్షం ఇలా వుండిపోవాలి డార్లింగ్ వుండిపోవాలి" అన్నాడు మత్తుగా వరహాల్రాజు

"అవును ఉండిపోవలె" అంది ముద్దు పెడుతూ ప్రేమ

వర్షం

హాయి, హాయిగా వర్షం వెచ్చ వెచ్చగా వర్షం

* * *

పేదోడి నెత్తిపై కష్టాల తట్టలా వర్షం.

పెనువర్షం పిడుగుల వర్షం.

సంఘం పాకలో అలగాజనమంతా

ఒక్కొక్క క్షణం గడుస్తోంది.

అద్భుతంగా అలంకరించుకున్నానో లేదో తెలీదు. మొత్తంమీద అలంకరించుకున్నాను.

అయిదయింది

బయట కారాగిన చప్పుడయింది. తలుపు తాళంపెట్టి గబగబ గేటు దాటి వెళ్ళాను. కాళ్ళలో వొణుకుగా వుంది.

ఫ్రంట్ డోర్ తెరిచివుంది. లోపలికి ఎక్కి కూర్చుని నిర్ఘాంతపోయాను.

స్టీరింగ్ముందు కూర్చుని వుంది—విశ్వం

నన్ను చూసి నవ్వాడు. నామీదగా వొంగి డోర్ వేసి, తర్వాత చిన్న స్లిప్ చేతికి అందిచ్చాడు.

"సునీతీ! ఇక్కడ ఏర్పాట్ల హడావుడిలో రాలేకపోయాను. నిన్ను తీసుకు రావటానికి విశ్వం వస్తున్నాడు."

జరిగిన కథ

తాను ప్రేమించిన శ్రీకాంత్ ద్వారా విశ్వం పరిచయమయ్యాడు సునీతికి. నారీద్వేషి అయిన విశ్వాన్ని సునీతి అసహ్యించుకొంది. సునీతిని రక్షించి ఆదుకొన్న రాజారావుగారు తన ఆస్థిలో విశ్వానికి వాటా ఇచ్చారు. రాజారావుగారు మరణించడంతో ఆవేదనలో విశ్వం ఓదార్పు కోరింది సునీతి. రెండు నెలలుగా ఆ ఊరిలో లేని శ్రీకాంత్ రావడంతో సునీతి సంఘర్షణకు లోనైంది. తనకు తెలియకుండానే విశ్వాన్ని కోరుకొన్న భావన, శ్రీకాంత్ని వదులుకోలేని స్థితిలో సతమతమైపోసాగింది. శ్రీకాంత్ పెళ్ళి ఏర్పాట్లు చేసేశాడు.

మౌనంగా కూర్చుండిపోయాను.

"శ్రీకాంత్ దేముడిలాంటి మనిషి కాని నేను మనిషిలాంటి మనిషిని నిన్ను తీసుకురావడానికి అతను నన్ను పంపించాడు. కాని నిన్ను తీసుకువెళ్ళిపోవటానికి నే వచ్చాను"

చెవుల్లో పెద్ద హోరు. ఒక్క దూకుతో కారు విమానవేగంతో ముందుకు వెళ్ళిపోయింది.

నా కేడుపు వచ్చింది. ఇష్టదైవం సాన్నిధ్యనుంచి మరో బలంగల దేముడు లాక్కెళ్ళి పోతున్నట్లనిపించింది. ఇలాంటి బ్రతుకు బ్రతకటం దండగ. కారులోంచి దూకేద్దామని డోర్ హ్యాండిల్మీద చెయ్యి వెయ్యబోయాను.

అతని బలిష్టమైన చెయ్యి నన్ను తన వైపుకు లాగేసుకుంది.

"పిచ్చి వేషాలెయ్యకు. ఇవాళ్నుంచీ నువ్వు నాదానివి."

"అబద్ధం. అబద్ధం" అని అరిచాను.

"ఈ రోజుల్లో నిజాలన్నీ అలాగే కనబడతాయి."

"నువ్వంటే నా కసహ్యం."

"అది యిదివరకెప్పుడో వాడిన పదం సునీతీ! ప్లీజ్ షటప్."

కారు శరవేగంతో వెళ్ళిపోతోంది అతని చేతినుంచి నన్ను విడిపించుకుని నిస్సహాయంగా కూర్చున్నాను.

"సునీతీ! నీకో విచిత్రం చెప్పనా?"

నేనేం జవాబు చెప్పలేదు.

"మనం యిప్పుడు ఎక్కడకు పోతున్నామో నాకూ తెలీదు "

అప్పటికీ నేనేం మాట్లాడలేదు

"కారు నిండా పెట్రోలుంది. జేబునిండా డబ్బుంది ఈ పనిచేసి యింకా హైదరాబాద్‌లో వుండాలన్న కోరిక నాకు లేదు. నా బిజినెస్ అంతా ఒకరికి వప్ప జెప్పేసి సాధ్యమైనంత డబ్బు తీసేసుకున్నాను. దీంతో నీతో ఎక్కడయినా కొత్త జీవితం ప్రారంభించాలని వుంది. ఏమంటావు?"

దానికూడా ఏమీ జవాబు చెప్పలేదు.

కాసేపట్లో సరిహద్దులు దాటి. ఊరికి దూరంగా వెళ్ళిపోతోంది కారు

ఉన్నట్లుండి ఒకచోట హఠాత్తుగా ఆపేశాడు.

"సునీతీ! నేను మరీ మొండివాడ్ని కాదేమో ననిపిస్తోంది. వెనక్కి వెళ్ళాలను కుంటే యిప్పటికీ అవకాశం లేకపోలేదు." తనలో తను అనుకుంటున్నట్లుగా అన్నాడు.

ఇప్పుడా? ఇప్పుడా?

ముఖం త్రిప్పి అతనివంక చూశాను నా కళ్ళలోకి ఆత్రుతగా చూస్తున్నాడు

ఒక్క రెండు నిమిషాలు .

నేను నవ్వాను.

చెయ్యి జాచి స్టీరింగ్ నుంచి విడివడ్డ అతని చేతిని పట్టుకున్నాను.

"పద" అన్నాను.

అంతే కారు కదిలింది.

21

తిరిగి అందరకూ పదేపదే కనబడుతూ ఏవేవో సంఘర్షణలకు లోనవటం యిష్టంలేదు. అలా అని ఎవ్వరికీ కనిపించని చోటునుకూడా యీ ప్రపంచంలో వెదుక్కోవటం కష్టం.

విశ్వం, నేను మొదట అనేక ఊళ్ళు తిరిగాము. విజయవాడ వచ్చి అక్కడ్నుంచి మద్రాస్‌వెళ్ళి పది పదిహేను రోజులున్నాము. తిరుపతిలో మరో నాలుగు రోజులు.

గమ్యం ఏమిటి?

..షకి ఎప్పుడు తృప్తి వుంటుంది? ఇది అనంతమైన ప్రశ్నలాగానే మిగిలి పో~ంది.

తర్వాత నైవేలీ, తిరుచునాపల్లి, మధుర, టూటికోరిన్, తంజావూరు, కన్యా కుమారి ప్రాంతాలన్నీ తిరిగాం.

మధుర నా కెంతో నచ్చింది అక్కడ దేవాలయాలు, ఆ నిర్మాణంలోని సొబగులు, విశాలత్వం నన్నెంతో పులకితురాల్ని చేశాయి. మధుర మీనాక్షి దేవాలయం నన్నెంతో ఆకర్షించింది

"ఇక్కడ ఓ టూరిస్ట్ హోటలు ప్రారంభిస్తే ఎలా వుంటుంది?" అనడిగాడు విశ్వం.

నేను తల ఊపాను

విశ్వం ఆ ప్రయత్నాల్లో మునిగిపోయాడు.

* * *

రోజులు చకచకా గడిచిపోతున్నాయి. విశ్వానికి బిజినెస్ బాగా తెలుసు అనటంలో సందేహం లేదు అనతి కాలంలోనే అతడు మొదలుపెట్టిన హోటలు వున్నత స్థాయికి చేరుకుని, మధురలోని బిజీ హోటల్స్‌లో ఒకటయింది

విశ్వం మునపటి మనిషి కాదు. తెల్లవారు ఝామునే లేస్తాడు. స్నానం పూజ ముగించుకుని హోటలుకెళ్ళిపోతాడు మధ్యాహ్నం భోజనానికి యింటికివస్తే వస్తాడు. లేకపోతే అక్కడే తినేస్తాడు సాయంత్రం ఆరయితే మాత్రం అక్కడ వుండడు. బాధ్యత ఎవరికైనా అప్పజెప్పి యింటికి వచ్చేస్తాడు ఇద్దరం కలసి ఎక్కడికైనా బయటకి వెడతాం ఒక్కోసారి దేవాలయానికి, ఒక్కోసారి యూనివర్సిటీ వైపు, మరోసారి కారులో ఊరి బయటకు

ఆ ప్రాంతాల్లో రెండు కొండలున్నాయి ఒకటి ఏనుగు ఆకారంలో వుంటుంది. మరొకటి సర్పాకారంలో వుంటుంది. వాటినిచూస్తూ వాటి వెంట కారు నడిపిస్తూ పోవటం నాకెంతో ఆహ్లాదాన్నిచ్చేది.

అలా ఎన్నో సాయంత్రాలు .

విశ్వానికి ఊళ్ళో పలుకుబడి పెరుగుతోంది. చాలా కొద్దిరోజుల్లో పుర ప్రముఖుల్లో ఒకడయాడు. చాలా సంస్థలలో అధ్యక్షుడిగానో, ఉపాధ్యక్షుడిగానో వుండేవాడు. సాంఘిక కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొంటూ వుండేవాడు. ఎప్పుడూ చాలా)జీగా వుండేవాడు.

మొదటి రోజుల్లో అతనికి ప్రేమ తప్ప. నేను తప్ప వేరే ప్రపంచం వున్నట్లు 'నిపించేది కాదు. నన్ను ఓ దేవతలా చూసుకున్నాడు. బంగారు బొమ్మలా పదిలంగా ాపాడుకున్నాడు.

ఆ తర్వాత నన్నెప్పుడూ దూరభావంతో చూడలేదు అతను పన్నెత్తి

పన్నొక్క మాట అన్నట్లుగా గుర్తులేదు. నాకు కష్టం కలిగించే దూషి
కోటినుంచి ఎప్పుడూ వెలువడలేదు.

అయినా

రాను రానూ అతన్లో ఏదో మార్పు వస్తున్నట్లు నాకు గోచరించసాగింది. ఆ మార్పు యిలాంటిది అని చెప్పలేను. అతను పెరుగుతున్నాడు. ప్రపంచపు మనిషి అవుతున్నాడు. నిజమే కాని ఆ కళ్ళలో కాంతి కనిపిస్తున్నదే తప్ప తృప్తి తొణికిస లాడటం లేదు. ఇదివరకెప్పుడయినా వంటరితనాన్నభిలషిస్తున్నట్లు కనిపించేవాడు. ఇప్పుడు వంటరితనమంటే భయపడుతున్నట్లు తెలిసిపోతోంది. కావాలని ఏదో ఓ వ్యాపకం కల్పించుకుంటూ వుండేవాడు

ఒక రాత్రి

అతను గోడవైపు తిరిగి పడుకుని వున్నాడు. వెనకనుంచి బుజంమీద చెయ్యి వేశాను.

"విశ్వం!"

"ఊ."

"ఇటు తిరుగు."

నావైపు తిరిగి కళ్ళలోకి చూస్తున్నాడు. బెడ్ లైట్ వెల్తుర్లో అతని కళ్ళలోని ఆర్ద్రత తెలుస్తోంది.

"అలా వున్నావేం?"

"ఎలా వున్నాను?"

"కొన్నాళ్ళకి హృషీకేష్ పోయేవాడిలా " అని నవ్వేశాను.

అతనూ నవ్వటానికి ప్రయత్నించాడు గాని విఫలుడయ్యాడు. "అక్కడ చాలా బాగుంటుందా?"

"ఏం? యిక్కడ బాగుండలేదా?"

"అదికాదు. బాగుండటానికి అంతెక్కడిది? ఇంకా

"ఇంకా అంతులు చూద్దామనుకుంటున్నావా?"

అతనేం మాట్లాడలేదు.

"ఈ చూసిన అంతులు చాలదా?"

మళ్ళీ బలవంతంగా నవ్వాడు. "చాలు"

"కాదు. అబద్ధం చెబుతున్నావు. నీకు వెనకటి జీవితమూ సుఖంగా లేదు ఈ జీవితమూ అంతంత మాత్రంగానే వుంది. విశ్వం! నువ్వు యీ ప్రకృతినుంచి పొంద వలసిన దానికంటే ఎక్కువగా పొందావు. అందరికన్నా ఎక్కువగానే అనుభవించావు. అయినా నీకెందుకు తృప్తిగా లేదు?"

"అలా అని నేననటంలేదు."

"అనుకుంటున్నావు."

"ఛీ లేదు."

విశ్వానికి దగ్గరగా జరిగి అతను జాత్తులోనికి వేళ్ళుపోనిచ్చి గట్టిగా పట్టుకుని తల ఊపాను.

"విశ్వం! నీకేం కావాలి?"

"నువ్వు "

"కొయ్యి "

"నువ్వు నమ్మవు!"

నేను గట్టిగా నవ్వాను. "నమ్మినా నమ్మకపోయినా యిది జరిగిపోయింది విశ్వం. ఈ ప్రవహించే నదికి సరిహద్దులు లేవు. గమ్యం లేదు. దాని యిష్టం వచ్చి నట్లు అది సాగుతోంది "

"సునీతీ! యిప్పుడు విచారిస్తున్నావా?"

"చెబుతే నమ్ముతావా?"

"నమ్ముతాను."

"నిజంగా ఎందుకనో విచారించటం లేదు. విచారం అన్నది మరిచి పోయాను "

'పోనీలే' అని నిట్టూర్చాడు.

ఆ తర్వాత యింకేం సంభాషణ జరగలేదు.

22

ఓ సాయంత్రం 'సునీతీ!' అని అరుస్తూ అతను హోటల్‌నుండి వచ్చాడు.

'ఏమిటి విశేషం' అనుకుంటూ బయటకు వచ్చాను.

విశ్వం ప్రక్కన వినయ్‌బాబు విలబడి వున్నాడు కాని మునపటి మనిషిలా లేడు. బాగా చిక్కాడు. ముఖంలో అప్పటి కళలేదు. అన్నిటికన్నా వింత ఏమిటంటే గడ్డం బాగా పెరిగివుంది.

షాక్‌నుండి తట్టుకుని "అదేమిటి? సన్యాసం పుచ్చుకున్నారా" అనడిగాను నవ్వుతూ.

"పుచ్చుకోక తప్పలేదు."

"అదేం?" అన్నాను ఆశ్చర్యంగా.

"మొదట కూర్చోనియ్. తర్వాత కబుర్లు చెప్పుకుందురు గాని" అని వినయ్ బాబు కూర్చున్నాక "నేనిప్పుడే వస్తాను. మీ రిద్దరూ మాట్లాడుకుంటూ వుండండి" అని విశ్వం లోపలకు వెళ్ళాడు

"మీ రిద్దరూ ఎలా కలిశారు?"

"నేనతని హోటల్‌లో దిగాను. వచ్చి మూడు రోజులయింది ఇవేళ వెళ్ళి

పోదామని బిల్లు చెల్లిస్తూండగా ప్రొప్రయిటర్ స్థానంలో మీ విశ్వం కనిపించాడు."

"డబ్బు తీసుకున్నాడా? ఆయన డబ్బు దగ్గర గట్టివాడేనే" అంటూ ఎదురుగా ఓ కుర్చీలో నేను కూడా కూర్చున్నాను.

అతను నవ్వాడు

"ఇప్పుడు చెప్పండి ఉష గురించి"

"ఏం చెప్పమంటారు?"

"ఏదో జరిగిందని తెలుస్తూనేవుంది. ఏంజరిగిందో చెప్పండి."

అతనో నిట్టూర్పు విడిచాడు

"కొందరు జీవితంలో అన్నీవుండి కూడా సుఖపడలేరు ఆమెకు అందం వుంది ఐశ్వర్యం యిచ్చాను. అన్ని సుఖాలూ, సౌకర్యాలూ అమర్చాను అయినా రోజురోజుకూ అసంతృప్తి పెరిగిపోసాగింది. ఒకనిమిషం వంటరితనం ఓ యుగంగా భావించేస్థితికి వచ్చింది. ఎప్పుడూ మనసు బాగా లేదంటుంది తనకేదో అన్యాయం జరిగిపోయిందని వాపోతుంది. ఇలా ఆలోచిస్తూ తన ప్రపంచాన్ని రోజురోజుకూ, రోజురోజుకూ యిరుకు చేసేసుకున్నది. చివరకు ఆ ప్రపంచంలో అందర్నీ పోగొట్టుకుని ఆమె, నేను మిగిలాము

"ఆమెకు నామీద రోజురోజుకీ అనుమానం, అధికారం ఎక్కువైపోయి నాయి. బయటకు వెడితే యింట్లో కూర్చుని నేనేం చేస్తున్నానో అని తెగ ఆలోచిం చేది. ఇంటికి రాగానే ఆరాలుతీసేది. ఇహ ఏ ఊరన్నా వెళ్ళవస్తే నా పాట్లు పగవాడికి కూడా వద్దు. ఇంటికి వచ్చాక భయంకరమైన నసతో పురుగు తొలిచినట్లు తొలిచేసేది. ఎప్పుడూ నస, వేధింపు యివే ఆమె కార్యక్రమాలు లేకపోతే అసంతృప్తి. భూమ్మీద బాధలన్నీ తానే మోస్తున్నట్లు అనుకోవటం

"రోజులు గడిచినకొద్దీ ఆమెలో యీ లక్షణాలు ఎక్కువైపోయినాయి క్రమంగా ఫిట్స్‌రావటం, పిచ్చిమాటలు, ప్రేలాపన మొదలయినాయి చివరకు నిజంగానే పిచ్చిదైపోయింది.

"ఇప్పుడు హైదరాబాద్ పిచ్చాసుపత్రిలో వుంది." అని ముగించాడు.

పెద్ద పెద్ద విషయాలు ఎన్నో సందర్భాలలో చాలా తేలిగా జరిగిపోతాయి. జీవితాలను తారుమారుచేసే మలుపులు తృటిలో సంభవిస్తూ వుంటాయి

ఎంతగొప్ప విషాదం!

నిట్టూర్పు అణుచుకున్నాను.

"జ్యోతి ఎలావుంది?" అనడిగాను.

"ఆమె పరిస్థితికూడా ఏమీ బాగాలేదు."

"అదేం?"

"భర్తని గురించిన నిజాలన్నీ తెలిశాక ఆమె అప్‌సెట్ అయిపోయింది. అదలావుంచి ఆరోగ్యం బాగా క్షీణించి రాజురోజుకూ నీరసించిపోతోంది "

"ఇప్పుడెక్కడవుంది?"

"పుట్టింట్లోనేవుంది"

"మురారి?"

"బయటెక్కడో వుంటున్నాడు. భార్యను చూడ్డానికి రోజూ వెళ్ళి వస్తూంటాడు. నా కెందుకనో ఆమె ఎక్కువ రోజులు బ్రతకదనిపిస్తోంది."

కళ్ళలో నీళ్ళు తిరిగాయి. మాట మారుద్దామని... "మీరు యిక్కడికెలా వచ్చారు?" అనడిగాను

నవ్వాడు. "ఇహ జీవితంలో ఏం మిగిలింది? కొన్నాళ్ళపాటు ఊళ్ళు తిరగటమే పనిగా పెట్టుకున్నాను. ఇటుకేసి వచ్చాను."

లోపల్నుండి విశ్వం వచ్చాడు.

"మీరు మాట్లాడుతూ వుండండి. కాఫీ తీసుకొస్తాను" అని లోపలికెళ్ళాను.

విశ్వానికీ, వినయబాబుకి ఎక్కువ పరిచయంలేదని తెలుసు. అందుకని ఆ యిద్దర్నీ యిబ్బంది పెట్టట మెందుకని కాఫీచేసే ప్రయత్నం గబగబ చెయ్యసాగాను. జీవితాలు ఎలా తారుమారయిపోతున్నాయి! నాగురించి సరే—అసలాలోచించటం మానేశాను.

కాఫీ త్రాగాక వస్తాననిచెప్పి వినయబాబు వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి

"నాకు హైదరాబాద్ వెళ్ళాలనివుంది" అన్నాను విశ్వంతో.

అతను ఒక్కనిముషం మౌనంగా వున్నాడు. "వెళ్ళు" అన్నాడు తర్వాత.

అతను దేనికని అడక్కపోయినా నేనే "నా స్నేహితురాళ్ళని చూడాలని వుంది" అన్నాను

"అలాగే!"

23

హైదరాబాద్‌లో రైలుదిగి ఊళ్ళోకి అడుగు పెడుతోంటే వళ్ళంతా జలదరించినట్లయింది. నా హైదరాబాద్ జీవితమంతా కళ్ళముందు గిరిగిర తిరిగినట్లయింది.

నేను మనసారా అభినందించిన మనుషులు

మా యిల్లు

నా సైకిలు

అవన్నీ ఏమయిపోయినాయో, ఎవరి స్వాధీనంలో వున్నాయో! జీవితంలో అన్నిటినీ పోగొట్టుకున్నట్లే వాటినీ పోగొట్టుకున్నాను.

మా యింటికేసి పోదల్చుకోలేదు. తాజ్‌లో రూం తీసుకుని, ఉదయం పది గంటలు దాటాక మెంటల్ హాస్పటల్‌కి వెళ్ళాను.

అక్కడున్న డాక్టర్లని సంప్రదిస్తే ఉష దగ్గరకు తీసుకెళ్ళారు.

నేను ఊహించినట్లు జుట్టుచెదిరి, బట్టలు చింపుకుని, పిచ్చిచేష్టలు చేస్తూలేదు.

చాలా మామూలుగా, నింపాదిగా, ఎటో చూస్తున్నట్లుగా వున్నది. నేనెన్నిసార్లు "ఉషా! ఉషా!" అని పిలచినా ఒకటి రెండుసార్లు నావంక చూపిందేతప్ప జవాబు ఏంరాలేదు.

మనిషి శుష్కించింది. ముఖంలో మునపటి కళలేదు.

"ఉషా! ఎందుకిలా మారావు?" అని ఆక్రోశించాను.

ఏమీ జవాబులేదు.

"ఉషా! నీకేం తక్కువయిందే? ఎందుకే యిలా జీవితాన్ని బలిచేసుకున్నావు?"

అక్కడున్న నర్సు చెప్పింది, ఆమె నోటినుంచి ఎప్పుడన్నా ఒకే ఒక మాట వస్తుంది. "నన్నతను మోసంచేశాడు."

"ఎంత పిచ్చిదానివే ఉషా?"

దాదాపు గంటసేపున్నాను. ఆమెతో మాట్లాడించలేకపోయాను. నిరాశగా లేచి బయటకొచ్చేశాను.

ఆ సాయంత్రం జ్యోతిని చూడటానికి వెళ్ళాను.

బయట వాళ్ళమ్మగారు కనబడింది. నన్ను గుర్తుపట్టి ముఖం యింత చేసుకుని "నువ్వా సునీతీ! మీ జ్యోతి ఏ స్థితిలో వున్నదో చూడమ్మా" అని కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

లోపల .

జ్యోతి మంచంమీద బల్లిలా అంటుకుపోయి వుంది. మనిషి అంత చిక్కిపోవటానికి ఆస్కారంవుందని ఆమెని చూస్తేగాని ఎవరూ నమ్మరు బొమికలమీద చర్మం అంటించినట్లుగా వుండి, కాళ్ళూ చేతులూ పుడకలకంటే హీనంగా వున్నాయి. ముఖంలోంచి చెంపలనేవి అదృశ్యమయినాయి. పళ్ళు బయటకొచ్చి వికారంగా వున్నాయి. కళ్ళు గుంటల్లా ఎక్కడోవుండి, వాటిల్లో తెల్లనిపొర వ్యాపిస్తోంది. మొత్తంమీద మంచంమీద ఓ అస్థిపంజరం పొర్లాడుతున్నట్లు గోచరించింది.

"జ్యోతీ!" అని పిలిచాను.

అస్థిపంజరం తాలూకు ముఖం యిటుకేసి తిరిగింది. అసలా వస్తువులో తల త్రిప్పటానికి బలం వున్నదా అని ఆశ్చర్యమేసింది.

"సునీతీ!"అన్నట్లుపెదవులు కదిలాయి.స్వరం మాత్రం బయటకు వెలువడలేదు.

"మొన్నటినుంచీ గొంతుకూడా పోయింది" అంది వెనకనుంచి వాళ్ళమ్మ

"కూర్చో కూర్చో" అన్నట్లు చేత్తో చూపించింది.

కుర్చీ దగ్గరకు లాక్కుని కూర్చున్నాను.

పొట్టమీది చీరెను ప్రక్కకు తొలగించి "ఇక్కడ—ఇక్కడ" అన్నట్లు చూపించి "నొప్పి నొప్పి" అని చెబుతున్నట్లు పెదవులు కదిలాయి

"అసలేమిటీ నాకీబాధ?" కడుపు వంక పదే పదే చూపించి నన్ను గుచ్చి గుచ్చి అడుగుతున్నట్లు చేస్తోంది. (సశేషం)

బాధతో కమల నిలువునా కుమిలిపోతూంటే భళ్ళున తెల్లారింది.

రామారావు తలుపు తట్టాడు.

భర్త పిలుపు వినేసరికి అంత కోపాన్ని మరిచిపోయి, నవ్వుతూ తలుపు తీసింది కమల. ప్రయాణం బడలికవల్ల కాబోలు, మొహం అంతా పీక్కుపోయి రామారావు నీరసంగా ఉన్నాడు. బ్రీఫ్ కేస్ గోడవారనిపెట్టి ఉస్సురంటూ పడక కుర్చీలో నడుం వాల్చాడు. ప్రయాణం చేసి శ్రమపడి వచ్చాడు ఇప్పుడితణ్ణి విసిగించడం ఎందుకని వెప్పి. మొహం కడుక్కున్నట్లు తెలుసుకుని కాఫీ పెట్ట డానికి వెళ్ళింది కమల

కాఫీ కప్పు అందిస్తూ "బొత్తిగా ఇల్లు మరిచిపోయావు. వెళ్ళి పదిరోజులు కావ స్తోంది తెల్సా? నీకోసం ఇక్కడొక భార్యా ఇద్దరు పిల్లలూ ఎదురుచూస్తూ ఉంటారనీ వాళ్ళకో ఉత్తరం రాయాలనీ తోచలేదూ?" అంది కమల. రామారావు సమాధానం ఏం చెప్పకుండా, ఆమెకేసి ఒక్కమారు శూన్యంగా చూసి, వెంటనే ఏదో ఆలోచనలో పడబోయి, తేరుకుని, కాఫీ త్రాగడం ప్రారంభించాడు అతని మౌనం కమలకి నిర్లక్ష్యంగా తోచింది. ఏమిటింత నిర్లక్ష్యంగా ఊరుకుంటాడు. తను పడిన వేదనని ఇంత ఆవేదనతో చెప్తే? కమలకి ఉక్రోషం వచ్చింది-ఆశ్చ ర్యమూ వేసింది.

ఏమిటి? ఈ మనిషి ఆ మనిషేనా! పెళ్ళయిన కొత్తలో ఎలా ఉండేవాడు! తర్వాత ఈ అయిదారేళ్లలో మాత్రం? తనకేమైనా కోపంవస్తే వెంటనే కంగారు పడిపోతూ వెనకాలే తిరుగుతూ గడ్డం పట్టుకుని బ్రతిమలాడేవాడు కదూ?

"ఇంకెప్పుడూ అలా చెయ్యను సరా? నా బంగారుకదూ? నవ్వు ఊ నవ్వు నా ఊర్వశీ ప్రేయసీ అంటూ పలకరించే ఆ ప్రాధేయపు మాట లేమయ్యాయి?

కమల ఆశ్చర్యంగా రామారావుకేసి చూసింది.

కాఫీ తాగడం పూర్తిచేసి రామారావు కాళీ గ్లాసు చేత్తో పట్టుకుని పరధ్యానంగా ఎటో చూస్తూ కూర్చున్నాడు. కమల కళ్ల చటుక్కున రామారావు తొడుక్కున్న కొత్త సూటుమీద పడ్డాయి.

"ఈ సూటేమిటి? కొత్తదిలా ఉందే! హైదరాబాద్‌లో కుట్టించావా? అంత డబ్బు ఎక్కడిది?" అన్ని ప్రశ్నలూ ఒక్క గుక్కలో అడిగేసింది

రామారావు వులిక్కిపడి వెంటనే సర్దుకుంటూ "ఏమిటి? సూటా? అవును కొత్తదే! డబ్బు డబ్బేమో" అంటూ తడబడసాగాడు.

అప్పుడే నిద్ర లేచిందేమో, కళ్లు నులుపుకుంటూ వచ్చి "నాన్నా వచ్చావా!" అంటూ వచ్చి, ఒళ్ళో కూచోబోయింది బేబీ. "చూడమ్మా నేను ప్రయాణం చేసి వచ్చానుకదూ? బట్టలు బాగోలేవు. అలా నుంచుని మాట్లాడు"అంటూ వారిం చాడు. చిన్నబుచ్చుకుని బేబీ దూరంగా ఉండిపోయింది బేబీ అలా బిక్కమొహం వేసుకుని నిలబడ్డం చూడలేకపోయింది కమల. 'రామారావ్!' అంటూ అరిచింది.

రామారావు ఉలిక్కిపడి ఆమెకేసి చూశాడు. కమల కళ్ళల్లో నీళ్ళు నిలి చాయి. కమల అతనిని ఏకవచనంలో

జ్యోతి కథల పోటీ

వివరాలకు 10 పేజీ చూడండి

కథా రచయితలకు రచయిత్రులకూ ఆకర్షణీయమైన ప్రత్యేక పథకం

జ్యోతిలో ప్రచురితమయిన 'కథ'లలో ప్రతినెలా రెండు ఉత్తమ కథల నెన్నికచేసి, జ్యోతి, మామూలుగా యిస్తున్న పారితోషికం కాక అదనంగా ఆ రెండు కథలకూ ఒక్కో కథకూ రు. 75/- చొప్పున ప్రత్యేక పారితోషికం అందిస్తోంది జ్యోతి.

అంతేకాదు—అలా ప్రత్యేక బహుమతి పొందిన కథలలో మూడింటికి—సంవత్సరాంతాన—జ్యోతి సంవత్సర బహుమతుల క్రింద (మొత్తం 12 నెలలలో ప్రత్యేక పారితోషికం పొందిన 24 కథలలో)

ఉత్తమ కథకు రూ. 500/-, ద్వితీయ ఉత్తమ కథకు రూ. 250/-, తృతీయ ఉత్తమ కథకు రూ. 116/- ప్రత్యేక బహుమతులు అందజేస్తుంది జ్యోతి.

ఈ పథకం ఏప్రియల్ 1977 సంచికనుంచీ ప్రారంభించబడింది

డిసెంబరు '77 సంచికలో ప్రత్యేక పారితోషికం పొందిన కథలు

మెరుపు—రచన: వీరభద్రరావ్ పమ్మి

పక్షులు—రచన: పామర్తి రాజేంద్రప్రసాద్

నిజంగా చీకటి తెచ్చిన
ఆ రాత్రి...

1977 నవంబరు 19 రాత్రి కృష్ణా జిల్లా దివిసీమలో నిజంగానే చీకట్లు కమ్మాయి. తిరిగి తెల్లవారి వెలుగువచ్చినా కొన్నివేల మంది ఆ వెలుగును చూడలేనివారుగా హతులై మిగిలారు. మబ్బులు కమ్మిన ఆకాశాన్ని చూసి 'అయ్యో వర్షంవచ్చేలా ఉందే పంటలేమైపోతాయో'నని భయపడి ఉంటారు రైతులు. కాని అది వర్షమే కాదు. మహోధృతమైన గాలితో తుఫానై, ఉప్పెనయై తమ ప్రాణాలే బలితీసుకొనే రక్కసిగా మారుతుందనుకొని ఉండరు. ఆ తుఫాను మొదటగా ఈ దివిసీమకు సుదూరంగా మద్రాసు నగరానికి దూరంగా వస్తుందన్నారు. ఇంతలోనే తుఫాను మద్రాసు నగరాన్ని తాకే అవకాశం ఉందన్నారు వెనువెంటనే మద్రాసు నొదిలేసి, కోరలుసాచి హోరుపెడుతూ సాగిన ఆ తుఫాను బందరువైపు పయనించి ఊహకందని పరిమాణంలో ఒక రాక్షసి అలనులేసి దివిసీమను జలసమాధి చేసేసింది.

ఏమనుకొని ఉంటారు ఉప్పునీటిలో ఊపిరాడక క్షోభించి మరణించిన వేలాది జనం! కలియుగాంతమనుకొని ఉంటారా? కలిపురుషుడు గుర్రమెక్కి వచ్చాడను కొని ఉంటారా. తెలియదు వారనుభవించిన నరకయాతన దూరంగా, క్షేమంగా ఉండి ఊహించి రాయ సాధ్యమూగాదు.

హోరుపెడుతూ, నురగను కక్కుతూ వచ్చిన సముద్రపునీరు, వేల సంఖ్యలో మనుషులనూ, లక్షల సంఖ్యలో పశువులనూ భక్షించి త్రేవ్‌మంటూ వెనుతిరిగి పోయాక 'నాకేమీ తెలియదు నిన్నటి డ్యూటీ అయాక ఇదిగో ఇప్పుడే వస్తున్నానంటూ' వస్తున్నట్లు వచ్చిన వెలుగులో మరణించని మనుషులకు ఏం కన్పడింది. అత్యంత దారుణమైన దృశ్యం . గుట్టలుగా శవాలు, కట్టలు కట్టలుగా శవాలు ఎవరికి ఎవరున్నారో, ఎవరికి ఎవరులేరో తెలియని అయోమయపుస్థితి.

'అమ్మా మునిగి పోతున్నాను రక్షించు' "ఏమండీ కాపాడండీ" "నాన్నా నాన్నా" .

"నాయనా నాయనలారా నా బిడ్డను కాపాడండి" "అయ్యో ఏదీ నా బిడ్డ"

ఎన్ని...ఎన్ని ఆక్రందనాలు సముద్రం తన గర్భంలో దాచుకొందో! ఎందరి శాపనార్థాలు తనపొట్టన పెట్టుకొందో!

జీవచ్ఛవాల కథలు!

సంగమేశ్వరానికి చెందిన ఎన్ పోతురాజు—ఉప్పెనలో రక్తసంబంధీకులను యాభై మందిని పోగొట్టుకొని శిలాప్రతిమలా కూలబడి ఉన్నాడు. పలకరింపుకు

వేమూరి సత్యనారాయణ

సమాధానం ఘొల్లుమన్న ఏడుపుతప్ప మరోటిలేనిస్థితి

"రెండుగంటలపాటు క్రిందుమీదులై నీళ్ళలో మునిగిపోకుండా ఎలాగో ఒక గానుగ చెట్టును వ్రేలాడి బ్రతికాను. నా భుజాన చేర్చుకొన్న ఇద్దరు పిల్లల్ని మాత్రం దక్కించుకోగలిగాను. నా భార్య నలుగురు పిల్లలు. అత్త నీటిలో మునిగి పోయారు. నా కళ్ళముందు ఎందరో పెద్దలు, పిన్నలు పెడబొబ్బలు పెడుతూ మునిగిపోవటం చూశాను" — మంద పాకలో టీచర్‌గా పనిచేస్తున్న బాలస్వామి అనుభవమిది.

నీటి భయం, పాము భయం!

దొరికిన చెట్టును పట్టుకొని ప్రాణాలు అరచేత పెట్టుకొని కూర్చున్న రాజమ్మ పరిస్థితి అతిదారుణం అందుకు కారణ ముంది. తన తలకు బెత్తెడు దూరంలో చెట్టుకొమ్మపైన ఓ త్రాచును చూసిందామె. ఏక్షణంలో అది మీదపడి కాటు వేస్తుందో నన్నభయం. అదృష్టవశాత్తూ ఆ పాము ఆమెనేమీ చెయ్యలేదు. ఉప్పెన తగ్గాక తనదారిన తానుపోయింది. రాజమ్మకు పోయినప్రాణం తిరిగివచ్చినట్లయింది.

లింగారెడ్డి పాలేనికి చెందిన తొమ్మిది రోజుల బాలింతరాలు దేవమరియమ్మ బిడ్డను కాపాడుకోగలిగింది తుఫాను నుంచి ఉప్పెననుంచీ ఉప్పెన తగ్గాక మొలలోతు నీటిలో నడుస్తూన్న దేవమరియమ్మ చేతినుండిజారి, ప్రవాహంగా పోతున్న నీటిలో పడిపోయింది బిడ్డ. ఎంత వెదికినా కన్పించలేదు. బిడ్డను రక్షించుకోగలిగానన్న భావన - ఆ బిడ్డను వెంటనే పోగొట్టుకొన్న అనుభవం

వద్దు వద్దు పగవారికైనా వద్దు
నా గుండె పగిలిపోదేమి?

"తెలిసి తెలిసి నా బిడ్డను నీట విడిచాను వాడిని చావుకప్పగించాను. ఆ క్షణాన ప్రాణభయం. అలా కాకుండా మరోమార్గం లేనిదాస్థితి. నా భార్య నొక చేత, మూడేళ్ళబిడ్డ నొకచేతా పట్టుకొని ఈద ప్రయత్నిస్తున్నాను చావు తప్ప దనుకొన్న స్థితిలో పిల్లవాడున్న చేతికి చెట్టుకొమ్మ తగిలింది వాడు చేతిలో ఉంచే పట్టకుదరలేదు కొమ్మ దూరమై పోతోంది అప్పుడు నా బిడ్డను నీట విడిచి నీటి పాల్జేసి ఆ కొమ్మ దొరకబుచ్చుకొని నన్నూ, నా భార్యనూ కాపాడుకో గలిగాను నా బిడ్డను నేనే చంపుకొన్నాను" భావదేవరపల్లికి చెందిన సుదర్శనరావు అనుభవానికి మాటల రూపమిది.

ఎన్ని కన్నీటి గాధలు ఎన్ని దారుణమైన అనుభవాలు నా కుటుంబంలో ఎవరూ మిగల్లేదని ఏడుస్తున్న కొందరుంటే అలా ఏడ్చేందుకు ఒక్కరూ మిగలని కుటుంబాలూ ఉన్నాయి.

ఉప్పెన దివిసీమను ముంచెత్తి విశాలమైన స్మశానంగా మార్చివేసింది. ఇప్పట్లో కోలుకోలేని దెబ్బతీసింది. తుఫాను పెనుగాలులు గుంటూరు పట్టణంలోనూ, బాపట్ల రేపల్లె తాలూకాల్లోనూ విపరీతమైన పంటల నష్టంతోపాటు ప్రాణనష్టాన్ని కలిగించాయి.

అసలు 1977 నవంబరు 19 తేదీ అనేదిలేకుండా ఉంటే ఎంత బాగుండేదీ అని కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజ లను కొనేలా చేసిపోయిందీ ఉప్పెనగాలి.

జ్యోతి

భర్తని చూసేసరికి, అప్పటిదాకా కడుపులో దహించుకు పోతున్న వేదనా, గుండెల్ని మండించేస్తూన్న కోపమూ బాధా ఒక్కమాటు జ్వాలలా లేచింది. సుడిగాలిలా ఒక్క విసురున అతని దగ్గిరికి వెళ్ళి 'రామ్' అంటూ పిచ్చిగా అరిచింది కమల.

రామారావు తలవంచుకుని నిలబడ్డాడు.

"ఏవిటి నువ్వు చేసిన పని?" అంటూ చొక్కా కాలరు గట్టిగా పట్టుకుంది.

ఆవేశంతో ఊగిపోతూన్న కమల ముఖంలోకి సూటిగా చూడలేక పక్కలికి చూస్తూ "నేనే చెబుదాం అనుకుంటున్నాను స్థిమితంగా" అన్నాడు రామారావు.

కమల చేతిలో కాలరు జారిపోయింది. నిస్తేజంగా అతని ముఖంలోకి చూసి, బేలగా "ఏమిటి! ఈ ఉత్తరం నిజమేనా! ఇంకా నువ్వేదో చెప్తావనీ, ఈ ఉత్తరం నీకు కాదు అంటావనీ, యీపద్మిని ఎవరో నీకు తెలియదంటావనీ ఆశించాను పద్మిని నీకు తెలుసా? ఈ ఉత్తరం నీకు వచ్చిందేనా? చెప్పు రామ్ చెప్పు ఈ ఉత్తరం నీది కాదని చెప్పు" అంది కమల.

"అది కాదు కమలా ఈ పద్మిని హైదరాబాదులో ఒక కంపెనీలో టైపిస్టు. రెండేళ్ళక్రితం మద్రాసునుంచి నేనోమారు హైదరాబాదు వెళ్ళినప్పుడు పరిచయం అయింది. నీకు ఎప్పటికప్పుడే చెబుదాం అనుకుంటున్నాను."

ఆ మాటలకి, పిడుగుపడ్డట్లు నోట మాట లేకుండా ఉండిపోయింది కమల. తర్వాత అతని గుండెలమీద వాలిపోయి ఏడుస్తూ "రామ్! నీకిది న్యాయమేనా? మనం ఎలా ప్రేమించుకున్నాం? నన్నూ నా ప్రేమనీ, నేను నీకిచ్చిన ఆనందాన్నీ, ఈ పసికూనలిద్దర్నీ, ఈ మొత్తం సంసారాన్నంతనీ మరిచిపోయావా? అసలు నేను బతికున్నానని జ్ఞాపకం ఉందా నీకు?ఉంటే ఇలా చేస్తావా?" అంది.

"ఎందుకు కమలా అలా బాధపడతావు? నీకు నేను ఏమైనా లోటు రానిస్తేకదా?" అన్నాడు రామారావు సౌమ్యంగా.

"ఇంతకంటే వేరే లోటేవిటి నాకు? ఆదర్శంగా ప్రేమించి ప్రేమించుకొన్న నువ్వు, దాని వలలో పడడమే నాకు లోటు."

"కాని ఏం చెయ్యను కమలా - నేను అంగీకరించకపోతే తనే విషమో తాగి చనిపోతానంది."

కమల ఉలిక్కిపడింది. అయిదారేళ్ళ క్రితం సముద్రంలో పడిపోతానని తను అతణ్ణి బెదిరించిన ఘట్టం చటుక్కున జ్ఞాపకం వచ్చింది

"విషంతాగుతానంటే లొంగిపోతావా?"

"లొంగిపోవడం అంటే ఒక్క విషయం చూడు కమలా .నాకోసం ఒక నిండు ప్రాణం బలి అయిపోతుందంటే ఎలా ఊరుకోగలను?" . అయినా నా సంగతి నీకు తెలియదా? అది జాలి అను, బలహీనత అను నువ్వేమన్నా నేను మొండిగా మాత్రం ఉండలేను."

కమల అదిరిపడింది.

రామారావులో ఉన్న ఏ బలహీనత అయితే ఆ రోజున తనకి వరమైందో, అదే ఈరోజున తనపాలిట శాపమై తన కాపురాన్ని కూల్చేయబోతోంది.

పైట నోట్లో కుక్కుకుని కుమిలికుమిలి

ఏడుస్తూ "ఇది దానికి న్యాయంకాదు. పెళ్ళి అయిన వాడిని నిన్ను ప్రేమించి నా కాపురంలో నిప్పులు పోస్తుందా? ఉహుం! వీల్లేదు ! నువ్వు దాన్ని మరిచిపో . ఇప్పటిదాకా జరిగిందేదో జరిగింది ఇంక దాన్ని పూర్తిగా మరిచిపో" అంది కమల.

రామారావు చాలాసేపు మౌనంగా ఉండిపోయి తర్వాత దీర్ఘంగా నిట్టూర్చి "అది సాధ్యంకాదు కమలా! మావాళ్ళు వీల్లేదన్నారని నిన్ను మరిచిపోగలిగానా? పెళ్ళి ఆడడం మానేశానా? అంతే కొన్నిపనులు కొందరు మనుష్యులవల్ల కావు - ఇష్టం ఉండనీ ఉండకపోనీ నేనొకరకం బలహీనుణ్ణి - పిరికివాడిని— భయస్తుణ్ణి నీ ఇష్టం - నువ్వేలా అను కున్నా సరే" అని నీరసంగా తలవెనక్కి వాల్చి, నిస్సహాయంగా కళ్ళుమూసుకుని ఊరుకున్నాడు.

ఆ రోజున తను ఆయుధంగా ఉప యోగించిన గడుసుదనాన్నే, ఇవాళ ఎవరో ఈ పద్మిని మారణాయుధంగా ఉపయోగించి తననీ తన బ్రతుకునీ పరిహ సిస్తున్నట్లూహించింది కమల. "భర్త బలహీనుడుగా ఉండడం ఎంత వరమో, అంత శాపంకూడానా భగవంతుడా!" అనుకుంటూ నిలువునా కూలబడిపోయి స్థాణువులా ఉండిపోయింది కమల! □

రచయితలకు విజ్ఞప్తి!

పరిశీలనకొరకై జ్యోతికి రచనలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనించి సహకరించ గోరుచున్నాము.

రచనలు కాగితానికి ఒకవైపునే రాయాలి. రచనతోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు జతపరచాలి. అలా కవరు జతపరచబడని రచనలు త్రిప్పి పంపటం సాధ్యపడదు. జ్యోతి ఆఫీసుకి స్వయంగావచ్చి రచన లందజేసేవారు కూడా యీ సూచన పాటించాలి.

జ్యోతిలోని వివిధ శీర్షికలకు రచనలు పంపేటప్పుడు కవరుపై ఆ శీర్షికపేరుతో పంపడంవల్ల త్వరగా రచనలు పరిశీలించే అవకాశముంటుంది.

కథల పరిశీలన రెండు నెలల లోపుగా జరుగుతుంది సాధారణంగా. మరింత త్వరగా ఈ పరిశీలన జరిపేందుకు ప్రయత్నిస్తున్నాము. ఆ కారణంగా రెండు నెలల లోపు 'మా రచనేమైందంటూ' ఉత్తరాలురాయడం వలన ప్రయోజనముండదు.

రచనలతోపాటు ఆ రచన మీ స్వంతమేకానీ, ఇతర రచనలకు అనుసరణగానీ అనువాదం కానీ కాదనీ, మరే ఇతర పత్రికకూ ఆ రచనను పంపి వుండలేదనీ హామీ పత్రం విధిగా జతచేయాలి. ప్రచురించబడినవిగానీ, కాపీ రచనలుగాని పొరపాటుగా ప్రచురణ జరిగినా, ఆ విషయం నిరూపించబడితే ఆయా రచనలకు పారితోషికం ఏ పరిస్థితులలోనూ ఇవ్వబడదు.

నవలల పరిశీలనకు, మిగతా రచనల పరిశీలనకంటే కొంచెంఎక్కువ వ్యవధి తీసుకొంటుంది. గమనించగలరు. ప్రచురణకు స్వీకరించిన వెంటనే రచయితలకు ఆ విషయం తెలియపరుస్తాము. ప్రచురణ వీలు వెంట జరుగుతుంది. —ఎడిటర్

సినిమా

మూలస్థంభం కదిలిపోతోంది!

చిత్రపరిశ్రమకు మూలస్థంభం నిర్మాత ఆ నిర్మాత ఇప్పుడు పూర్తిగా సంక్షోభస్థితిని ఎదుర్కొంటున్నాడు నిర్మాతగా మనుగడే కష్టసాధ్యమయిన పరిస్థితులు ఎదుర్కోవలసివస్తోంది. సినిమాలు ప్రదర్శించే థియేటర్లకూ, నిర్మాతలకూ— వచ్చిన కలెక్షన్లను పర్సెంటేజి పద్ధతిన పంచుకొనే పద్ధతి స్థానే థియేటర్లకు వారానికింత అన్నలెఖన 'వీక్లీ రెంటల్' పద్ధతి ప్రవేశపెట్టడం వల్ల నిర్మాత అధికంగా నష్టపోతున్నాడు. ఈ సమస్యపై చాలా కాలంగా థియేటర్ల యజమానులకూ, నిర్మాతలకూ, మధ్యన ఉండే పంపిణీదారులకూ మధ్య సంప్రదింపులు జరుగుతున్నా అందరికీ అంగీకారమయే పరిష్కారం ఇంతవరకూ లభించలేదు. ఈ పరిస్థితులలో విపరీతంగా నష్టపోతున్న నిర్మాత ఎంతో కాలం మనుగడ సాగించగలగడం కష్టసాధ్య మవుతుంది ఆ కారణంగా—కొనసాగిస్తున్న సంప్రదింపులు ఫలించి పరిస్థితులు చక్కబడని స్థితి ఏర్పడితే జూలై 15 నుంచి తెలుగు నిర్మాతలు తమ చిత్రాల ప్రదర్శనను నిలుపుదలచేయడం తప్ప మరో మార్గాంతరం లేదు. తెలుగు ఫిలిం

'ఇంద్రధనుస్సు'లో కృష్ణ, శారద





'కన్య-కుమారి'లో జయమాలిని, నరసింహరాజు

ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో, కౌన్సిల్ తరపున నిర్మాత శ్రీ డి.వి యస్ రాజు పై విధంగా వివరించారు నిర్మాత ఎలా నష్టపోతున్నదీ ఆయన కొన్ని ఉదాహరణలతో కూడా వివరించారు నిర్మాత లేనిదే పరిశ్రమే లేదు. అటువంటి నిర్మాత చిక్కుల్లో పడిపోవటం, తద్వారా పరిశ్రమ కృంగిపోవడం — నిర్మాతలకే కాదు, పరిశ్రమతో సంబంధం వున్న నటీనటులు, సాంకేతిక నిపుణులు, ఎంతోమంది శ్రామిక జీవులు, సినిమా వ్యాపారంలో కీలకమైన పాత్ర నిర్వహించే పంపిణీదారులు, థియేటర్ యజమానులు, అందరికీ నష్టమేమరి! అత్యంత క్లిష్టస్థితిలో వున్న ఈ సమస్య త్వరగా పరిష్కారం అవాలనీ, అందుకు నిర్మాతల, పంపిణీదారుల, ప్రదర్శనదార్ల ప్రతినిధులు కృషిసలపాలనీ కోరుకొంటున్నాము.

అక్కినేనికి పత్రికా రచయితల అభినందన!

నటుడు అక్కినేని నాగేశ్వరరావును మద్రాసులో తెలుగు పత్రికా రచయితలు సన్మానించారు. ఆంధ్రా యూనివర్శిటీ నాగేశ్వరరావుకు 'కళాప్రపూర్ణ' నిచ్చి గౌరవించినందుకు ఆయనను అభినందిస్తూ చేయబడిన ఈ సన్మానానికి పద్మభూషణ్ డా॥ బి.ఎన్ రెడ్డి అధ్యక్షత వహించారు. దర్శకులు పి. పుల్లయ్య, రచయిత దేవుల



'మా ఇద్దరి కథ'లో రామారావు

పల్లి కృష్ణశాస్త్రి వేదిక నలంకరించారు. తెలుగు జర్నలిస్టులు నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమానికి మద్రాసులో వున్న దక్షిణ భారతదేశ భాషల జర్నలిస్టులను కూడా ఆహ్వానించడమే కాక, ఒక్కో భాషకు చెందిన జర్నలిస్టుల తరపున ఒక్కో జర్నలిస్టును అక్కినేనికి అభినందనలు చెప్పేందుకు అవకాశం కలుగజేయడం విశేషం. నాగేశ్వరరావుకు సన్మానాలు కొత్తకాదు. సన్మానానికి సమాధానాలూ కొత్తకాదు తనకు జరిగిన సన్మానానికి ఆయన ఉచితరీతిన కృతజ్ఞత తెలుపుతూ సమాధానం చెప్పారు.

· మారుతీ కంబైన్స్ చిత్రం

పద్మశ్రీ శివాజీ గణేశన్ ఒక కీలకమైన పాత్రలో నటిస్తున్న మారుతీ కంబైన్స్‌వారి 'జీవనతీరాలు' చిత్రంలో కృష్ణంరాజు, వాణిశ్రీ, జయసుధ, జగ్గయ్య, కాంతారావు, రావుగోపాలరావు, రాజబాబు, మోహన్‌బాబు, నిర్మల, ఝాన్సీ మొదలైనవారు నటిస్తున్నారు. మారుతీ సంస్థ దర్శకులను పరిచయం చెయ్యడంలో స్పెషలైజ్ చేస్తున్నట్లున్నది. కె. రాఘవేంద్రరావును దర్శకునిగా పరిచయంచేశాక ఇప్పుడు జి. సి. శేఖర్‌ను 'జీవనతీరాలు' చిత్రానికి దర్శ



'లవ్ మారేజ్'లో రంగనాథ్, జయచిత్ర



కుడిగా ఆంధ్ర ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు మారుతీవారు. సత్యానంద్ మాటలు, చక్రవర్తి సంగీతం, వి. యస్. ఆర్. స్వామి ఫొటోగ్రఫీ, రాజేంద్ర కుమార్ కళ, నిర్వహించిన ఈ చిత్ర నిర్మాణం పూర్తి అయింది. జూన్‌లో విడుదలకావచ్చు. నిర్మాత. ఎ. గోపాల కృష్ణ, నిర్వహణ జాస్తి సత్యశేఖర్, రమణమూర్తి

సిద్ధార్థ నాటకం!

మద్రాసులో ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాసాగర్ ఆధ్వర్యంలో-ఆదివిష్ణు రచించిన సంచలనాత్మక నాటకం సిద్ధార్థ ప్రదర్శించారు, గుంటూరు చైతన్య స్రవంతివారు. మురళీమోహన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. [సిద్ధార్థ నాటకానికి

'గంగ-యమున-సరస్వతి'లో
మురళీమోహన్, రోజారమణి



‘శ్రీవరిరాజు’లో కృష్ణంరాజు, జయసుధ

మాతృకగా చెప్పదగ్గది ఆదివిష్ణు రచించిన ‘సిద్ధార్థ’ కథ. ఆకథ, 1973 జ్యోతి దీపావళి సంచికలో నిర్వహించిన పాఠకుల బాలెట్‌లో ఉత్తమ కథగా ఎన్నుకోబడి బంగారు ఉంగరం బహుమతి పొందినది.]

గురువిందా! వెనుదిరిగి చూడు!

‘బంగారక్క’ చిత్రం గురించి జ్యోతి ఏప్రిల్ సంచికలో అందించిన వార్తా వ్యాఖ్యను తప్పుపడుతూ, నిర్మాతకు ఆ వ్యాఖ్యవల్ల చాలా నష్టం కలుగుతుందని వాపోతూ రాసిందో సోదర మాసపత్రిక.

బంగారక్క చిత్రం రంగుల్లో కాదు.... నలుపు తెలుపుల్లో నిర్మించబడ్డది. అయితే ‘బంగారక్క’ చిత్రం రంగుల్లో నిర్మించబడిందని జ్యోతిలో ప్రచురితమైన సంగతి వాస్తవమే. కాని ఆ మాసపత్రికలో ఆరోపించబడిన రీతిగా అది బాధ్యతా రహితంగా ఎంతమాత్రమూ రాయబడింది కాదు. ‘టు ఎర్ ఈజ్ హ్యూమన్’ అంటారు. పొరపాటుపడటానికి, తప్పుగా రాయడానికీ చాలా తేడా వుంటుంది. పత్రిక నడుపుతున్నవారికీ, పత్రికలో రాస్తున్నవారికీ ఈ విషయం తెలియకుండా వుండదు మరి. ఒక చిత్రాన్ని గురించి.... ఆ చిత్రం బాగులేకపోయినా అమోఘమనీ, అద్భుతమనీ రాసిన జర్నలిస్ట్, తరువాత విమర్శ వచ్చినా ‘అది నా అభిప్రాయం’ అని సమర్థించుకోవచ్చు. కాని రంగుల్లో లేని చిత్రాన్ని ‘రంగుల్లో’ అని రాసి నేరస్థుడిగా నిలబడడు ఏ జర్నలిస్టూను. అది కేవలం రిపోర్టుల్లో మార్పులేని అంశం.

(చిన్న వివరణ బంగారక్క రంగుల్లోనే వుందన్న పొరపాటు భావం ఇంత జరిగినా మీ విలేఖరిని వదలడంలేదు. దాని కారణం రవిశంకర్ పిక్చర్స్ పతాకం క్రిందనిర్మాతసునీల్ చౌదరితీసిన వర్ణచిత్రం బలిపీఠం. రవిశంకర్, సునీల్ చౌదరీ అనడంతోనే బలిపీఠం రంగుల చిత్రం అన్న ఆలోచన తటాలున రావడం జరుగుతోంది. ఆ కారణంగా జరిగిన 'స్లిప్' బంగారక్క రంగుల్లో అని రాయబడటం. ఈ వివరణ మా పాఠకులకు ప్రత్యేకంగా ఇవ్వబడింది 'చూశారా మా విమర్శకు వివరణ ఇచ్చారు' అని చంకలు గుద్దుకొంటూ రాసేపనికి పూనుకోవచ్చు విమర్శ చేసిన పత్రిక అందుకే ప్రత్యేకంగా పాఠకులకోసం అని రాయడం జరిగింది.)

పోతే, బంగారక్క సెక్స్ సమస్య ప్రధానంగా తీసిన చిత్రం అని మేము రాశాము అంతేకాదు, ఇప్పటికీ మేము అదే అంటున్నాము. పాపం ఆ వ్యాఖ్య చూసిన నిర్మాతకేం బాధ కలగలేదుకాని, ఆ పత్రికవారికి ఎక్కడలేని సానుభూతి కలిగింది నిర్మాతమీద అంతేకాదు నిర్మాతను తప్పుదోవ పట్టించడానికో, లేక ఏం రాస్తున్నదీ తెలియని మైకంలో రాసినదో తెలియదుగాని మేం రాసిన వ్యాఖ్యను మెలితిప్పి "బంగారక్క సెక్స్‌ప్రధానంగా తీయబడిన సినిమా అనడం హాస్యాస్పదం" అంటూ రాసిందా పత్రిక.

విమర్శ ఎప్పుడూ స్వీకరించడానికి, పొరపాట్లు సరిదిద్దుకోడానికి అందరిలో ముందు నిలబడతాం మేము. విమర్శచేసే ముందు మనమేం రాస్తున్నామో చూసుకొని రాయొద్దూ! గురువింద సామెత గుర్తుచేసేలానా రాయడం. 'సెక్స్ సమస్య ప్రధానంగా తీయబడ్డ చిత్రం' అంటే 'సెక్స్‌ప్రధానంగా తీయబడ్డ' పి ని మా అనుకోవడం, అనడం చేసిన వారి వ్యాఖ్యకు ఏమాత్రం విలువ నివ్వనవసరం లేకపోయినా, మా పాఠకులదృష్టికీ, అంతేకాదు చిత్రపరిశ్రమలోని బాధ్యతగల వ్యక్తుల దృష్టికీ తేవడం తప్పనిసరి మరి!

మేము బంగారక్క చిత్రం చూశాము అది సెక్స్ 'సమస్య'ను ప్రధానంగా తీసుకొని తీయబడ్డ సినిమా అని మళ్ళీ రాస్తున్నాము రేపు సినిమా విడుదలవుతుంది (20 మే 77). పాఠకులు ప్రేక్షకులుగా ఆ చిత్రం చూస్తారు

బంగారక్కపై మా వ్యాఖ్యలను విమర్శించిన పత్రికలోనే ఒక 'ప్రబుద్ధుడు' 'సెక్స్‌ఎక్స్‌ప్లాయిటేషన్'గురించిపాఠాలు చెప్పాడు 'సెక్స్ ఎక్స్‌ప్లాయిటేషన్'ను విమర్శించేవారిని పట్టుకొని 'ఎక్స్‌ప్లాయిటేషన్' పదానికి అర్థం తెలియనివారుగా అభివర్ణిస్తూ రాశాడు. తన 'అమోఘమైన' వాదనా చాతుర్యాన్ని ప్రదర్శిస్తూ 'మన్మధలీల' అన్న చిత్రం సెక్స్ ఎక్స్‌ప్లాయిటేషన్‌కు 'కరెక్ట్ నిదర్శనం' అన్నాడు. [పాపం! సంవత్సరానికి అరవై డభై సినిమాలు తీస్తున్న తెలుగు చిత్రపరిశ్రమలో ఒక్క చిత్రమూ సెక్స్ ఎక్స్‌ప్లాయిటేషన్‌కు కరెక్ట్ నిదర్శనంగా చూ పిం చ డా ని కి దొరకలేదాయనకు— మన్మధలీల అనువాద చిత్రం]

'ఎక్స్‌ప్లాటేషన్' మంచికే వాడతారని కాదు అని మరో వివరణ కూడా అందిస్తూ బియ్యం లెక్క ఒకటి చెప్పారు. ప్రబుద్ధుడుగారూ! 'ఎక్స్‌ప్లాయిటేషన్'

మంచిగానూ, చెడుగానూ కూడా జరుగుతుందని ఒప్పుకుంటున్నారు కదా! మరి 'సెక్స్ ఎక్స్‌ప్లాయిటేషన్'ను ఎవరో విమర్శించారంటే అది చెడుగా ఎక్స్‌ప్లాయిట్ చేయబడ్డదాన్ని మాత్రమే విమర్శించారన్న ఆలోచన రాలేదా మీకు? లేదా ఏమైనా గుమ్మడికాయల దొంగ సామెత ఋజువు చేస్తున్నారా?

చివరగా 'ఎక్స్‌ప్లాయిటేషన్ పదంపై లాభాలు గడిస్తుంటే మనస్తాపపడిపోవడం కన్నా ఎక్స్‌ప్లాయిటేషన్ అనేది మంచికి జరుగుతూందా చెడుకు జరుగుతూందా అన్నదానిపై విమర్శనాత్మకంగా వ్యవహరిస్తే గొప్ప అనిపించుకొంటుంది. లేకపోతే ఏడ్చుకొన్నారని ఎదుటివారికి అన్పిస్తుంది' అని కూడా సెలవిచ్చారు ప్రబుద్ధులవారు.

మా మట్టుకు మేం, నిజమే! ఏడ్చుకొంటున్నాము—ఎందుకు!

సెక్స్ పత్రికల పేరుతో కేవలం మనిషిలో సెక్స్‌పరంగా ఉద్రేకం కలగజేస్తూ, ఒక్కోసారి జుగుప్సాకరంగా కూడా అన్పిస్తూ నడపబడ్డ 'బూతు పత్రికల' వెనుకనున్న మనిషే—ఆ బూతు పత్రికలు చదవడంవల్ల యవ్వనంలో ఉన్న ఆడపిల్లలు చెడిపోతారనే సందేశం ఇస్తూ నిర్మించిన చిత్రం వెనుక ఉన్నా క్షమించిన ఆంధ్రులను తలచుకొని [ఆ ఆంధ్రులలో మేమూ ఉన్నాము మరి!] ఏడ్చుకొంటున్నాము. దారుణమైన 'సెక్స్ ఎక్స్‌ప్లాయిటేషన్' జరిపిన ఆ వ్యక్తిపై యువతరం ఎందుకు విరుచుకుపడలేదా అని ఏడ్చుకొంటున్నాము.

అంతేకాని ఎక్స్‌ప్లాయిటేషన్-అదీ 'సెక్స్ ఎక్స్‌ప్లాయిటేషన్' అన్న ఒక్క పదానికి మాత్రమే అర్థం తెలిపి, ఆచరించి జీవిస్తూన్న వ్యక్తుల దగ్గిర పాఠాలు నేర్చుకోవలసిన హీనస్థితికి దిగలేము మేము.



'భద్రకాళి'లో జయప్రద

చిత్ర సమాచార్

చిల్లరకొట్టు చిట్టెమ్మ చిత్రం దాసరి నారాయణరావు దర్శకత్వంలో ఒకటే షెడ్యూల్‌లో ఏప్రిల్ 10 నుంచీ మే 4 తో షూటింగ్ కార్యక్రమం పూర్తి చేసుకొంది. జయచిత్ర చిట్టెమ్మగా నటిస్తున్న ఈ చిత్రం లక్ష్మీజ్యోతి పతాకం క్రింద ఆర్ ఎస్ రాజు నిర్మిస్తున్నారు

కె బాపయ్య దర్శకత్వంలో పి గంగాధరరావు డి రాజశేఖరరెడ్డి శ్రీ చరణ్ చిత్ర పతాకం క్రింద నిర్మిస్తున్న చిత్రంలో చంద్రమోహన్ సత్యనారాయణ రావుగోపాలరావు జయప్రద, ప్రభ దీప మొదలగువారు నటిస్తున్నారు బాలమురుగన్ కథకు పద్మావతీ గంగాధర రావు మాటలు సమకూర్చారు

ప్రపూర్ణామూవీస్ తొలి కానుకగా అందిస్తున్న భలే అల్లుడు షూటింగ్ పూర్తి అయింది కృష్ణంరాజు శారద రావుగోపాలరావు అల్లు రామలింగయ్య మోహన్‌బాబు చంద్రమోహన్ పద్మప్రియ జయలక్ష్మి అపర్ణ రాజేశ్వరి మొదలగువారు నటిస్తున్నారు దర్శకత్వం ఎ చంద్రశేఖర్ రెడ్డి నిర్మాతలు కె విరలేశ్వరరావు కె యస్ చౌదరి

మృణాళ్ సేన్ దర్శకత్వంలో తెలుగు చిత్రం తెలుగు నిర్మాతలు మృణాళ్ సేన్ దర్శకత్వంలో 'మృగయా హిందీ చిత్రం నిర్మించిన సంగతి పాఠకులకు తెలుసు ఇప్పుడు ఈ ప్రతిభావంతుని దర్శకత్వంలో తెలుగు చిత్రం నిర్మించబడుతోంది ఎ పరంధామరెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలో చోమనదుడి కన్నడ చిత్రంలో నటించి భారత ప్రభుత్వంచే ఉత్తమ నటుడి బహుమతి పొందిన యం వి వాసుదేవరావును ఒక ముఖ్య పాత్రకు ఎన్నుకొన్నారు అతి త్వరలో తెలంగాణా ప్రాంతంలో షూటింగ్ జరుపుకోబోతున్నది యీ చిత్రం

మన్ కలర్‌లో నిర్మిస్తున్న చిత్రం ... టి రామారావు, వాణిశ్రీ జయసుధ సునందిని - సత్యనారాయణ పద్మనాభం రమణమూర్తి కాంతారావు సారథి మొదలగువారు నటిస్తున్న ఈ చిత్రానికి వి మధుసూదనరావు దర్శకత్వం వహిస్తున్నారు

డి వి యస్ ప్రొడక్షన్స్ పతాకం క్రింద ప్రముఖ నిర్మాత డి వి ఎస్ రాజు ఈస్ట్‌మన్‌కలర్లో నిర్మించిన జీవన నౌక చిత్రం విడుదలకు సిద్ధమైంది శోభన్‌బాబు జయసుధ జయప్రద రా బాబు ముక్కామల త్యాగరాజు శరత్ బాబు గిరిజ విజయభాను మొదలగువా నటించిన ఈ చిత్రానికి కె విశ్వనా దర్శకత్వం వహించారు సంగీత కె వి మహాదేవన్

నటుడు బాలయ్య సమర్పిం 'ఈనాటి బంధం ఏనాటిదో' వర్ణ చిత్ర జూన్‌లో విడుదలకాబోతోంది కృష్ణ బాలయ్య నాగభూషణం అల్లురా లింగయ్య, సత్యేంద్రకుమార్ జయప్ర జయలక్ష్మి పండరీబాయి మొదలగువ నటించిన ఈచిత్రానికి దర్శకత్వం కె ఆర్ దాసు

గంగ-యమున సరస్వతి కథ నిర్మాత మహేష్ దర్శకుడుగా బాధ్యత చేపట్టి నిర్మిస్తున్న చిత్రం నారాయణ మురళీమోహన్ గిరి జానకి, శుభ రోజారమణి సూర్యకా మొదలగువారు నటిస్తున్నారు

—యుస్వీ నారాయ

Edited & Published by V Leelavathy Raghavaiah, at 5, III Cr Street, Trustpuram Madras 600 024, & Printed by D Hanuman Rao, at Kranti Press, 12, Francis Joseph Street, Madras 600 00